సంపుటి 7, సంచిక 10

# న్యూ ఇండియా సమాచార్

నవంబర్ 16 - 30, 2026

ఉచిత పంపిణీ కోసం




12వ రాజ్యాంగ దినోత్సవం

## నాడు ఉపేక్ష.. నేడు వేడుక..

నవంబర్ 26 - ఒకప్పుడు చరిత్ర పుటల్లో మరుగున పడిపోయిన ఈ తేదీ నేడు దేశవ్యాప్తంగా ప్రతిధ్వనించే ఒక వేడుకగా మారింది. 12వ రాజ్యాంగ దినోత్సవం జరుగుతున్న ఈ సందర్భంలో 77 సంవత్సరాల భారతదేశ ప్రయాణం రాజ్యాంగ సజీవ స్ఫూర్తికి నిదర్శనంగా నిలుస్తోంది. రాజ్యాంగం పీఠికలోని "దేశ ప్రజలమైన మేము" అనే పదాలు కేవలం పదాలకే పరిమితం కావడంలేదు. 140 కోట్ల మంది భారతీయులు స్వీకరించిన సజీవ కట్టుబాటుగా మారింది. వారిలోని న్యాయం, సమానత్వం, స్వయం-సమృద్ధి ఆకాంక్షల ప్రతిబింబంగా నిలుస్తోంది.

# మన్ కీ బాత్
# లోక్-శక్తికి వందనం



***పన్నెండు సంవత్సరాల క్రితం పవిత్రమైన విజయదశమి పర్వదినాన ప్రారంభమైన "మన్ కీ బాత్" ('మనసులో మాట') కార్యక్రమం నాటి నుంచి ఎలాంటి అడ్డంకులు లేకుండా నిరాఘాటంగా సాగింది. ఈ ప్రయాణంలో దేశ ప్రజలు సహ యాత్రికులుగాను, మార్గదర్శులుగాను పాల్గొన్నారు. సామాన్య పౌరుల కఠిన శ్రమ, సాహసం, కట్టుబాటు, అంకిత భావం, సేవా స్ఫూర్తిని మననం చేసుకుంటూ వేడుక నిర్వహించుకునే ఒక అద్భుతమైన అవకాశం "మన్ కీ బాత్" కల్పించింది. విభిన్న రంగాల్లో సామాన్య ప్రజలు చేసిన కృషిని సన్నిహితంగా అర్థం చేసుకుంటూ వారందించిన సేవలకు అభివాదం చేసే వేదికగా నిలిచిన ఈ కార్యక్రమం తనకు ఒక చక్కని "తీర్థయాత్ర" వంటిదని అక్టోబర్ 25న జరిగిన "మన్ కీ బాత్"లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభివర్ణించారు.***

- **లెక్క లేనన్ని స్ఫూర్తిదాయకమైన కథలు:** విభిన్న ప్రాంతాలకు చెందిన ఎందరో వ్యక్తులు చేసిన అసాధారణ కృషి, సేవలు గత 12 సంవత్సరాలుగా దేశం నలు మూలల నుంచి వెలుగులోకి వచ్చాయి. తరచుగా వారి సేవలు సమాజం గుర్తింపునకు నోచుకోలేదు. అలాంటి లెక్కలేనన్ని, స్ఫూర్తిదాయకమైన కథలు మీ అందరి ముందుకు తేవడానికి "మన్ కీ బాత్" ఒక చక్కని వేదికగా నిలిచింది.

- **లోక్-శక్తికి వందనం:** లోక్-శక్తిగా వ్యవహరించే "ప్రజలందరి సంఘటిత శక్తి"కి నేను వందనం చేస్తున్నాను. దేశ వ్యాప్తంగా విభిన్న ప్రాంతాలకు చెందిన ప్రతీ ఒక్క కుటుంబంతో అనుసంధానమయ్యే చక్కని అవకాశం ఈ కార్యక్రమం నాకు కల్పించింది.

- **ఖేతి విరాసత్ మిషన్:** పంజాబ్‌లో ఈ కార్యక్రమం కొంత కాలంగా అమలవుతోంది. "ఖేతి విరాసత్ మిషన్" అనే ఒక సంస్థ ఆర్గానిక్ వ్యవసాయం, సాంప్రదాయిక వ్యవసాయ విధానాలకు కొత్త ఊపిరులందించే ప్రయత్నం చేపట్టింది.

- **హెవల్ నది పునరుజ్జీవం:** ప్రకృతిని గౌరవించే సుదీర్ఘ సాంప్రదాయం మనది. ఉత్తరాఖండ్‌లోని తెహ్రి గఢ్‌వాల్ ప్రాంతంలో అదే భావన కనిపిస్తోంది. కొద్ది రోజుల క్రితం హెవల్ నదిలో నీటి మట్టం తగ్గిపోవడం మొదలయింది. చుట్టుపక్కల ప్రాంతాల్లోని ప్రకృతిసిద్ధమైన నీటి వనరులు సైతం అడుగంటిపోయాయి. ఈ వాతావరణంలో హెవల్ నదిని సంరక్షించేందుకు స్థానిక యంత్రాంగం, గ్రామస్థులు చేయి చేయి కలిపారు. వాన నీటిని ఒడిసి పట్టేందుకు, భూగర్భ జల వనరుల పునరుజ్జీవానికి, భారీ సంఖ్యలో చెట్లు నాటేందుకు చర్యలు చేపట్టారు. ఫలితంగా నేడు హెవల్ నది పునరుద్ధరణ సాధ్యమయింది. సమాంతరంగా అనేక ప్రకృతిసిద్ధమైన నీటి వనరుల పునరుద్ధరణకు కూడా అవకాశం ఏర్పడింది.

- **స్థానికం కోసం నినాదం:** ఈ పండుగల కాలంలో తమ చుట్టుపక్కల వాతావరణంలో ఎంతో మార్పు వచ్చినట్టు ప్రతీ ఒక్కరూ గుర్తించి ఉంటారు. ప్రజలు ఇప్పుడు దేశీయంగా తయారైన వస్తువుల కొనుగోలుకే అధిక ప్రాధాన్యం ఇస్తున్నారు. నేడు "స్థానికం కోసం నినాదం" స్ఫూర్తి మన ఉత్పత్తులను ప్రపంచ మార్కెట్లకు చేర్చుతోంది.

- **ఖాదీ, గ్రామీణ పరిశ్రమలు:** ఈ ఏడాది గాంధీ జయంతి దినోత్సవాన ఖాదీ, గ్రామీణ పరిశ్రమల విభాగం ఉత్పత్తుల విక్రయాలు రూ. 28 కోట్లు దాటాయి. గత ఏడాది విక్రయాలతో పోల్చితే ఇది రూ. 1.5 కోట్లు అధికం. ఖాదీ ప్రాచుర్యం ప్రజల్లో నిలకడగా పెరుగుతోందనేందుకు ఇది నిదర్శనం.

- **దేశ ప్రజల విశ్వాసం:** "ఇ-సంజీవని" పథకం ద్వారా టెలీ-కన్సల్టేషన్లు ఇప్పటికి 50 కోట్లకు చేరువవుతున్నాయి. టెక్నాలజీ శక్తికి, మన వైద్యుల అంకిత సేవాభావానికి, వ్యవస్థపై దేశ ప్రజలు ఉంచిన విశ్వాసానికి ఇది తార్కాణం.

- **ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్:** నేడు దేశవ్యాప్తంగా సుమారు 1.9 లక్షల "ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్"లు కొత్త ఆరోగ్య సంరక్షణ వసతులు ప్రజలకు సేవలందిస్తున్నాయి. ఈ వసతులు గ్రామ పంచాయతీల వెల్‌నెస్ కేంద్రాలుగా సమర్థవంతంగా పరివర్తన చెందుతున్నాయి.

- **అసాధారణ ప్రయత్నాలు:** నేడు మన యువత మానవాళి భవిష్యత్తును తీర్చిదిద్దగల సామర్థ్యం ఉన్న విభాగాలపై కృషి చేస్తున్నారు. వాటిలో "బ్రెయిన్ రీసెర్చ్" ఒకటి. నేను ఇటీవల ఐఐటి మద్రాస్ లో "సుధా గోపాలకృష్ణన్ బ్రెయిన్ సెంటర్"ను ప్రారంభించాను. ఈ కేంద్రం అంతర్జాతీయ ప్రమాణంగా నిలిచే బ్రెయిన్-ఇమేజింగ్ టెక్నాలజీ వేదికను రూపొందించింది.

- **మహర్షి వాల్మీకి:** వేలాది సంవత్సరాలు గడిచిపోయినా మహర్షి వాల్మీకి రచించిన రామాయణం నేటికీ కొత్త కొత్త విషయాలు ఆవిష్కరిస్తూనే ఉంది. ఇది నిరంతర కృషి, సేవాభావం, కరుణ, సామాజిక సామరస్యం వంటి విలువలతో కూడిన అనేక జీవిత పాఠాలు అలవరుస్తోంది.

- **అయోధ్య దేవాలయాలు:** అయోధ్యలో మహర్షి వాల్మీకి, నిషాద్‌రాజ్, మాతా శబరి దేవాలయాలు నిర్మాణం అయ్యాయి. అయోధ్య విమానాశ్రయానికి మహర్షి వాల్మీకి పేరు పెట్టామని తెలియచేసేందుకు నేను సంతోషిస్తున్నాను.

*మన్ కీ బాత్ కోసం*
*ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి*

# న్యూ ఇండియా సమాచార్

సంపుటి 7, సంచిక 10 | నవంబర్ 16-30, 2026



**సంపాదకులు**

ధీరేంద్ర ఓఝా

ప్రిన్సిపల్ డైరెక్టర్ జనరల్,
పత్రికా సమాచార కార్యాలయం,
న్యూఢిల్లీ

**సీనియర్ కన్సల్టింగ్ ఎడిటర్**

సంతోష్ కుమార్

**సీనియర్ అసిస్టెంట్ కన్సల్టింగ్ ఎడిటర్**

పవన్ కుమార్

**అసిస్టెంట్ కన్సల్టింగ్ ఎడిటర్స్**

అఖిలేష్ కుమార్
చందన్ కుమార్ చౌదరి

**లాంగ్వేజ్ ఎడిటర్లు**

సుమిత్ కుమార్ (ఇంగ్లీష్)
రజనీశ్ మిశ్రా (ఇంగ్లీష్)
నదీమ్ అహ్మద్ (ఉర్దూ)

**సీనియర్ డిజైనర్**

ఫూల్ చంద్ తివారీ

**డిజైనర్స్**

సత్యమ్ సింగ్
అనిల్ కుమార్




13 భాషల్లో అందుబాటులో ఉన్న 'న్యూ ఇండియా సమాచార్' చదవటానికి ఈ కింది లింక్ క్లిక్ చేయండి

https://newindiasamachar.pib.gov.in/news.aspx

'న్యూ ఇండియా సమాచార్' పాత సంచికలను చదవటానికి ఈ కింది లింక్ క్లిక్ చేయండి:

https://newindiasamachar.pib.gov.in.archive.aspx

'న్యూ ఇండియా సమాచార్' పై ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకునేందుకు 'X' లో @NISPIBIndiaను అనుసరించండి.

## లోపలి పేజీల్లో...

12వ రాజ్యాంగ దినోత్సవం ప్రత్యేకం


ముఖపత్ర కథనం

### "దేశ ప్రజలమైన మేము" అనే పదాలు ప్రతీ ఒక్క పౌరుని వేడుకగా మారిన రోజు



నాడు దేశ ప్రజల జనాభా కేవలం 36 కోట్లు. వనరులు కూడా పరిమితం. సవాళ్లు అపరిమితం. అయినప్పటికీ అవిశ్రాంత కృషి ఫలితంగా 1949 నవంబర్ 26వ తేదీన రాజ్యాంగ సభ ఒక శాశ్వత పత్రాన్ని దేశ ప్రజలకు అందించింది. కాని చారిత్రకమైన ఈ రోజు చరిత్ర పుటల్లో మరుగున పడిపోతుందని ఆ రోజు ఎవరూ ఊహించలేదు. 2015 సంవత్సరంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మరిచిపోయిన ఆ తేదీకి పునరుజ్జీవం కల్పించారు. "రాజ్యాంగ దినోత్సవాన్ని" ప్రతీ ఒక్క పౌరుని వేడుకగా మార్చారు. |10-25

జాతీయ ఐక్యతా దినోత్సవం




జాతీయ ఐక్యత, సమగ్రత, భద్రతను బలోపేతం చేయడంలో సర్దార్ సాహెబ్ పాత్ర చారిత్రకమైనదని సర్దార్ పటేల్ 151వ జయంతి నాడు పిఎం నరేంద్ర మోదీ అన్నారు. ... |8-9


**సంక్షిప్త సమాచారం** |4-5

**వ్యక్తిత్వం: జగదీష్ చంద్ర బోస్**
మొక్కలకు సైతం ప్రాణం ఉంటుందని నిరూపించిన మహనీయుడు |6

**ప్రపంచ భాగస్వామ్యాలు పటిష్ఠం**
ముంబయిలో 14వ ఇండియా కెమ్ 2026 |7

**"వికసిత్ గ్రామ్ స్వరాజ్"కు ఆమోదం, కంటైనర్ తయారీకి ప్రోత్సాహం**
కేంద్ర మంత్రిమండలి సమావేశం, అనేక విశేష నిర్ణయాలు |28-29

**సుస్థిరత...అవకాశం...భవిష్యత్ ఆశకు పునాది**
10 సంవత్సరాల ప్రధానమంత్రి ఆవాస్ యోజన-గ్రామీణ్ |30-31

**సురిపాలన ద్వారా సమతూకమైన అభివృద్ధి**
ఆర్‌బిఐకి చెందిన డిసిసిటిఐ ప్రారంభం |32-33

**ప్రపంచ సామర్థ్యాలను పటిష్ఠం చేయనున్న భారతదేశ బలం**
ఎన్‌డిటిఐ వరల్డ్ సమ్మిట్ 2026లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రసంగం |34-35

**వికసిత్ భారత్‌కు పునాది: శాస్త్రీయ పరిశోధన, నవ్యావిష్కరణలు**
సైన్స్ అండ్ ఇన్నోవేషన్ కాంక్లేవ్‌ను ప్రారంభించిన పిఎం నరేంద్ర మోదీ |36-37

**2029 నాటికి యమునా నది శుద్ధి**
ఢిల్లీలో యమునా నది పునరుజ్జీవానికి సంబంధించిన ప్రాజెక్టుల్లో కొన్నింటిని ప్రారంభించి, కొన్నింటికి శంకుస్థాపన |38-39

**సోలార్ ఎనర్జీ ప్రపంచ విస్తరణకు ఆశాకిరణం**
11 సంవత్సరాల అంతర్జాతీయ సోలార్ అలయెన్స్ |40-41

**భారత వైమానిక దళం సాహస ప్రదర్శన**
నమో ఘాట్ లో వైమానిక దళ దినోత్సవానికి హాజరైన పిఎం నరేంద్ర మోదీ |42





### 'రామ్ సే రాష్ట్ర', 'దేవ్ సే దేశ్' సంకల్పం సాకారం

అయోధ్యలో "ప్రాణ ప్రతిష్ఠ" సమయంలో చేసిన "రామ్ సే రాష్ట్ర", "దేవ్ సే దేశ్" ప్రతిజ్ఞ సంఘటిత ప్రయత్నాల ద్వారా తప్పనిసరిగా సాకారం అవుతుందంటూ విజయ దశమి పర్వదినాన దేశ ప్రజలకు పిఎం నరేంద్ర మోదీ అభినందనలు |26-27


**Published:** Kanchan Prasad, Director General, on behalf of Central Bureau of Communication
**Communication Address :** Room No–1077, Soochna Bhawan, CGO Complex, New Delhi -110003.
**E-Mail : response-nis@pib.gov.in, RNI No. :** DELTEL/2020/78829

# సంపాదకీయం...

# భారత ప్రజలమైన మేము
# రాజ్యాంగ శక్తి, జాతీయతా స్ఫూర్తి

**హృదయపూర్వక నమస్కారాలు,**

రాజ్యాంగ సభ 1949 నవంబర్ 26వ తేదీన భారత రాజ్యాంగాన్ని ఆమోదించింది. 1950 జనవరి 26వ తేదీన రాజ్యాంగం అమలులోకి వచ్చింది. అది కేవలం చట్టపరమైన పత్రం కాదు. భారతీయులందరి ఆకాంక్షలు, హక్కులు, విధుల శాశ్వత ప్రకటన. 2015 సంవత్సరం నుంచి ఆ తేదీని "రాజ్యాంగ దినోత్సవం"గా పాటిస్తున్నాం. ఆ వేడుక నేడు ప్రతీ ఒక్క భారతీయునికి పర్వదినంగా మారింది. రాజ్యాంగం వాస్తవ శక్తి అనేది అందులోని పదాల్లో లేదని, ప్రజల జీవితాల్లో అంతర్లీనంగా చొచ్చుకుపోయిన రాజ్యాంగ స్ఫూర్తిలో ఉంటుందని ఈ ఏడాది నవంబర్ 26వ తేదీన పాటించనున్న 12వ రాజ్యాంగ దినోత్సవ వార్షికోత్సవం మనకి గుర్తు చేస్తుంది.

"**దేశ ప్రజలమైన మేము**" అనే పదాలతో మన రాజ్యాంగం మొదలవుతుంది. రాజ్యాంగానికి బలం, స్ఫూర్తి, అందులోని సారం అన్నీ మనమే. దాన్నే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తేలిక మాటల్లో "భారతీయులకు గౌరవం, దేశానికి ఐక్యత"గా అభివర్ణిస్తారు. మనపై ఉన్న విధుల పట్ల అప్రమత్తంగా ఉంటూ మన హక్కుల పట్ల చైతన్యంగా ఉండేలా రాజ్యాంగం మనకి శక్తినిస్తుంది.

గత కొన్నేళ్లుగా "సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్, సబ్‌కా విశ్వాస్, సబ్‌కా ప్రయాస్" అనే మంత్రం రాజ్యాంగ స్ఫూర్తిని చాటి చెప్పే అత్యంత శక్తిమంతమైన అభిభాషణగా నిలిచింది. సామాజిక న్యాయం, ఆర్థిక సమ్మిళితత్వం, ప్రజా సంక్షేమంలో నూతన అధ్యాయాన్ని రచించింది. జన్ ధన్ నుంచి ఆవాస్ యోజన వరకు, ఆయుష్మాన్ భారత్ నుంచి కిసాన్ సమ్మాన్ నిధి వరకు.. ప్రతీ ఒక్క కార్యక్రమం సమానత్వం, ఆత్మగౌరవం అనే ఆదర్శాలను ప్రజా జీవితాల్లో స్థిరమైన ఫలితాలనిచ్చే సాధనాలుగా మార్చింది. రాజ్యాంగంలోని 370వ అధికరణం రద్దు రాజ్యాంగ సర్వోన్నత స్థితిని పునరుద్ధరించింది. శాసన వ్యవస్థ, కార్యనిర్వాహక వర్గం, న్యాయ వ్యవస్థ మూడూ శక్తిమంతంగా పని చేస్తూ ఆరోగ్యకరమైన సమతూకాన్ని కాపాడుతున్నాయి. "భారతీయ న్యాయ సంహిత" సహా కొత్త చట్టాలు న్యాయ వ్యవస్థను మరింత సరళతరం చేయడంతో పాటు మరింత ఆధునికంగాను, పౌరుల ప్రయోజనాలే ప్రధానంగా పని చేసేదిగాను తీర్చిదిద్దాయి.

ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలంటే నిరంతర నిఘా అవసరం. వ్యక్తిగత హక్కులు కాపాడుతూనే తమపై ఉన్న విధులు కూడా తుచ తప్పకుండా పాటించడం ఒక్కటే రాజ్యాంగానికి అసలైన కట్టుబాటు అవుతుంది. ఆ రకంగా "మేం భారతదేశ ప్రజలం" అనేది కేవలం రాజ్యాంగ పీఠికకే పరిమితం కాలేదు. అది మన దేశ ప్రజల జీవనానికి మార్గదర్శక సూత్రం అయింది. రాజ్యాంగంలోని అసలైన ఆదర్శాలు, స్ఫూర్తిని పాటించడం ద్వారా మాత్రమే ప్రతీ ఒక్క పౌరుడు వికసిత్ భారత్ దిశగా సాగుతున్న స్వర్ణిమ్ యాత్రలో భాగస్వామి అవుతాడు. ఈ ప్రత్యేక సంచికలో ప్రచురించిన ముఖపత్ర కథనం ఈ అంశం కేంద్రంగానే సాగుతుంది.

ఇక వ్యక్తిత్వ విభాగంలో మొక్కలకు కూడా ప్రాణం ఉంటుందని నిరూపించిన జగదీష్ చంద్ర బోస్ జీవిత గాథ చదవండి. పిఎం ఆవాస్ యోజన-గ్రామీణ్ ప్రారంభమై పది సంవత్సరాలైన సందర్భంగా ప్రచురించిన ప్రత్యేక కథనం, కేంద్ర మంత్రిమండలి నిర్ణయాలు, గత 15 రోజుల్లో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పాల్గొన్న వివిధ కార్యక్రమాలు కూడా ఈ సంచికలో భాగంగా ఉన్నాయి.

లోపలి కవర్ పేజీలో "మన్ కీ బాత్", నవంబర్ 22వ తేదీన నేషనల్ కాడెట్ కోర్స్ (ఎన్‌సిసి) వినోత్సవాన్ని పురస్కరించుకుని వెనుక కవర్ పేజీపై ప్రచురించిన ప్రత్యేక కథనం ఈ సంచికలోని ఇతర ఆకర్షణలు.

**మీ అమూల్యమైన సలహాలు పంపుతూ ఉండండి.**



**(ధీరేంద్ర ఓఝా)**

**హిందీ, ఇంగ్లీషు సహా 11 భాషల్లో పత్రికను చదవండి/డౌన్ లోడ్ చేసుకోండి.**

*https://newindiasamachar.pib.gov.in/*

# మెయిల్ బాక్స్






### ప్రభుత్వ కార్యక్రమాలపై సమాచారం తెలుసుకోవడానికి అత్యంత ఉపయోగకరం

పోటీ పరీక్షలకు తయారవుతున్న నేను ప్రభుత్వం తాజాగా చేపడుతున్న కార్యక్రమాలు, విధానాలు, పథకాలతో పాటుగా సమకాలీన అంశాలపై తాజా సమాచారం తెలుసుకునేందుకు "న్యూ ఇండియా సమాచార్" పత్రిక క్రమం తప్పకుండా చదువుతాను. అద్భుతమైన పత్రికను ప్రచురిస్తున్న బృందమందరికీ నా ధన్యవాదాలు. తాజా సంచికతో పాటుగా పాత సంచికలు కూడా అందుకునేందుకు నేను అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శిస్తూ ఉంటాను.

**ప్రణవ్ పట్టాని**
**papattani264@gmail.com**

### నా జ్ఞానానికి పదును పెడుతోంది

నా పేరు చింతన్. "న్యూ ఇండియా సమాచార్" పత్రిక క్రమం తప్పకుండా చదువుతాను. నా జ్ఞానాన్ని మరింతగా పెంచుకునేందుకు అవసరమైన ఉపయోగకరమైన సమాచారాన్ని ఈ పత్రిక అందిస్తోంది.

**chintanr390@gmail.com**

### జాతీయ ప్రాధాన్యత గల అంశాలపై తాజా సమాచారానికి కీలకం

కేంద్ర ప్రభుత్వ అధికారిక పత్రిక "న్యూ ఇండియా సమాచార్" తెలుగు ప్రతిని నేను క్రమం తప్పకుండా చదువుతాను. ప్రభుత్వ విధానాలకు సంబంధించిన సమాచారానికి నేను అత్యంత ప్రాధాన్యత ఇస్తాను. అభివృద్ధికి సంబంధించిన అంశాలతో పాటు జాతీయ స్థాయిలో విజయాలు, మనం "వికసిత్ భారత్" లక్ష్యసాధన బాటలో పయనిస్తున్న వేళ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పంచుకునే పాలనా సంబంధిత ఆలోచనలు నేను లోతుగా చదువుతాను. ఈ అంశాలన్నింటికీ ఇది అత్యంత ఉపయోగకరమైన పత్రిక.

**జి.అశోక్**
**cscashok1399@gmail.com**

### తాజా సమాచారం తెలుసుకోవడంలో అత్యంత ఉపయోగకరమైన పత్రిక

"న్యూ ఇండియా సమాచార్" పత్రికను నేను క్రమం తప్పకుండా చదువుతాను. కేంద్ర ప్రభుత్వ పథకాలు, విధానాలు, సమకాలీన సమాచారం తాజాగా తెలుసుకునేందుకు ఇది ఎంతో ఉపయోగకరమైన పత్రిక అని నేను గుర్తించాను. దేశ ప్రజల పురోగతికి సంబంధించి నా జ్ఞానాన్ని మెరుగు పరచుకోగలుగుతున్నాను. ఒక బాధ్యతాయుతమైన పౌరునిగా దేశాభివృద్ధి గురించి అవగాహన పెంచుకోవడానికి, భాగస్వామి కావడానికి ఈ పత్రిక నాకు ఎంతో స్ఫూర్తిని అందిస్తోంది.

**నివేశ్ గోయల్**
**goyalnivesh98@gmail.com**

ఉత్తర ప్రత్యుత్తరాల చిరునామా: రూమ్ నంబర్ -1077, సూచనా భవన్, సీజీఓ కాంప్లెక్స్, న్యూఢిల్లీ - 110003

E-Mail: response-nis@pib.gov.in

# సమాచార సంక్షిప్తం



## ఆసియా పారా క్రీడోత్సవాలు 2026లో

## భారతదేశం అత్యుత్తమ ప్రతిభ






జపాన్‌లోని అయిచీ-నగోయాలో జరిగిన 2026 ఆసియా పారా క్రీడోత్సవాల్లో భారతదేశం చారిత్రక ప్రతిభను కనబరిచింది. ఆ క్రీడోత్సవాల్లో భారత్ మొత్తం 114 పతకాలు గెలుచుకుంది. 30 స్వర్ణ పతకాలు, 35 రజత పతకాలు, 49 కాంస్య పతకాలు సాధించి పతకాల వేటలో నాలుగో స్థానం దక్కించుకుంది. పారా-అథ్లెట్లు సాధించిన అద్భుత విజయాలను ప్రశంసిస్తూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వారికి అభినందనలు తెలిపారు. ఇది యావత్ భారత ప్రజలకు గర్వకారణమైన, ఆనందదాయకమైన క్షణమని ఆయన కొనియాడారు. ఈ చారిత్రక విజయం సొంతం చేసుకోవడంలో ప్రతీ ఒక్క అథ్లెట్ కీలక పాత్ర పోషించారంటూ వారు తమ విజయాల ద్వారా అశేష భారత ప్రజానీకానికి స్ఫూర్తిని అందించారని పేర్కొన్నారు. ఈ అసాధారణ విజయం ద్వారా 2022 పారా అథ్లెట్ క్రీడోత్సవాల్లో సాధించిన పతకాల రికార్డును భారత్ అధిగమించింది. 22 స్వర్ణ పతకాలు సహా మొత్తం 65 పతకాలు సాధించడంలో పారా-అథ్లెట్లు కీలక పాత్ర పోషించారు. మొత్తం మూడు పతకాలు (2 స్వర్ణం, 1 రజతం) సాధించిన సీతల్ దేవి భారత్‌కు చెందిన అత్యంత విజయవంతమైన క్రీడాకారిణిగా నిలిచింది.

## భద్రతాపరమైన సవాళ్లకు దీటైన జవాబు

## శక్తిమంతమైన పౌర రక్షణ వ్యవస్థ

దేశంలో "శక్తిమంతమైన పౌర రక్షణ వ్యవస్థ" ఏర్పాటు కోసం భారత సైన్యం సహకారంతో ఒక ప్రత్యేక శిక్షణ కార్యక్రమం ప్రారంభిస్తున్నారు. తొలి దశలో 12 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు చెందిన 600 మంది సివిల్ డిఫెన్స్ మాస్టర్ ట్రైనర్లు మూడు రోజుల శిక్షణ పొందుతారు. ఆగస్టు 15వ తేదీన ఎర్రకోట బురుజుల నుంచి దేశ ప్రజలనుద్దేశించి చేసిన ప్రసంగంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దేశంలో ఇలాంటి వ్యవస్థ ఒకటి ఉండాలన్న ఆకాంక్షను ప్రకటించారు.

ఈ కార్యక్రమానికి ప్రతీ రాష్ట్రం, కేంద్రపాలిత ప్రాంతం నుండి 50 మంది చొప్పున మాస్టర్ ట్రైనర్లను అందించాల్సి ఉంటుంది. సమాజానికి ఏర్పడే పలు రకాల ముప్పులపై చైతన్యం కల్పించడంతో పాటు భద్రత, అత్యవసర సహాయం, కమ్యూనికేషన్, సమన్వయం వంటి విభిన్న అంశాలపై శిక్షణలో ప్రధానంగా దృష్టి కేంద్రీకరిస్తారు. ఆధునిక, హైబ్రిడ్ యుద్ధ రీతులు; డ్రోన్లు, గగనతలం నుంచి ఏర్పడే దాడులు, ముప్పు; అగ్నిమాపక భద్రత; ప్రమాద సమయాల్లో బాధితుల కోసం అన్వేషణ, సహాయక చర్యలు; సైబర్ స్వస్థత, పౌర-సైనిక సమన్వయం వంటి కీలక అంశాలు ఇందులో ఉన్నాయి. ఈ శిక్షణ అనంతరం ప్రతీ ఒక్క మాస్టర్ ట్రైనర్ 100 మంది సివిల్ డిఫెన్స్ వలంటీర్లకు శిక్షణ ఇవ్వాల్సి ఉంటుంది.







## E85/E100 - ఇంధన వాహనాలకు

## సవరించిన నిబంధనలు

దేశంలో E85/E100 ఫ్లెక్స్-ఇంధన వాహనాలను ప్రోత్సహించడం లక్ష్యంగా రోడ్డు రవాణా, హైవేల మంత్రిత్వ శాఖ కేంద్ర మోటార్ వాహనాల నిబంధనలు-1989ని సవరించింది. పర్యావరణ మిత్రమైన ఈ ఇంధనాల వినియోగానికి సర్టిఫై చేసిన వాహనాలు సంబంధిత కాలుష్య, భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాల్సి ఉంటుంది. E85లో 85 శాతం ఇథనాల్ మిశ్రమం ఉంటుంది.

దేశీయంగా తయారయ్యే ఇథనాల్ వినియోగం పెంచడం ద్వారా క్రూడాయిల్ దిగుమతుల ఆధారనీయతను తగ్గించుకోవచ్చునని మంత్రిత్వ శాఖ చెబుతోంది. ఈ ఇంధనాలు వినియోగించడానికి వీలుగా డిజైన్ చేసిన, అర్హత కలిగినవిగా ధ్రువీకరించిన వాహనాల్లో మాత్రమే E85/E100 ఇంధనాలు వినియోగించాల్సి ఉంటుంది. ప్రస్తుతం నడుస్తున్న వాహనాల యజమానులు ఈ ఇంధనాల వినియోగానికి వీలుగా తమ వాహనాల్లో ఎలాంటి మార్పులు చేయించుకోవాల్సిన అవసరం లేదు.



## "అగ్రి-వెల్ఫేర్ పోర్టల్"
# మొబైల్ ద్వారా వ్యవసాయ సమాచారం

వ్యవసాయ, సంక్షేమ ఆధారిత సమాచారం తెలుసుకునేందుకు దేశంలోని భిన్న ప్రాంతాలకు చెందిన రైతులు ఇక ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ఏ మాత్రం తిరగాల్సిన అవసరం లేదు. వారు ఇప్పుడు ఎరువులు, విత్తనాల లభ్యత; ప్రభుత్వ పథకాలకు సంబంధించిన సమాచారాన్ని తమ ఇళ్ల నుండే సౌకర్యవంతంగా పొందవచ్చు. అన్ని మంత్రిత్వ శాఖలు అందిస్తున్న సేవలకు సంబంధించిన సమాచారాన్ని ఒకే చోట సంపుటీకరించడం ద్వారా రైతులను డిజిటల్ గా సాధికారం చేయడం ఈ పోర్టల్ లక్ష్యం. వ్యవసాయదారుల కోసం సరికొత్తగా రూపొందించిన "అగ్రి వెల్ఫేర్ పోర్టల్"ను కేంద్ర వ్యవసాయం, రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఆవిష్కరించారు. ప్రభుత్వ పథకాలు, ఆర్థిక సహాయం వంటి అంశాలకు సంబంధించిన సమాచారం; కీలక వ్యవసాయ సంబంధిత డేటా రైతులకు నేరుగా మొబైల్ ఫోన్ ద్వారా అందించడం దీని లక్ష్యం. మంత్రిత్వ శాఖ పథకాలు, సబ్సిడీల సమాచారాన్ని అందించడంతో పాటు నియంత్రణలు, డిజిటల్ సేవలు, తాజా వాతావరణ సమాచారం; విత్తనాలు, ఎరువుల లభ్యత, మార్కెట్ ధరలు (మండీ రేట్లు), శాస్త్రీయ వ్యవసాయ విధానాలపై సమాచారమంతటినీ ఈ పోర్టల్ అందచేస్తుంది. పరిమిత ఇంటర్నెట్ కనెక్టివిటీ ఉన్న ప్రదేశాలు, బేసిక్ స్మార్ట్ ఫోన్ల ద్వారా కూడా సమర్థవంతంగా పని చేసేలా ఈ పోర్టల్ ను డిజైన్ చేశారు.




## ఆయుష్ ఇన్నోవేషన్:
# పేటెంట్ల దరఖాస్తులు 8 రెట్లు వృద్ధి

గత దశాబ్ది కాలంలో ఆయుష్ రంగానికి సంబంధించిన ఆవిష్కరణ, మేధో సంపత్తి హక్కుల కార్యకలాపాలు భారీగా పెరిగాయి. 2014-15 నుంచి 2025-26 ఆర్థిక సంవత్సరాల మధ్య కాలంలో ఆయుష్ రంగానికి చెందిన 4,077 పేటెంట్ దరఖాస్తులు దాఖలు చేయగా 711 పేటెంట్లు జారీ అయ్యాయి. వార్షికంగా దాఖలయ్యే దరఖాస్తుల సంఖ్య 63 నుంచి 590కి పెరిగింది. అంటే దశాబ్ది కాలంలో 836.5 శాతం వృద్ధి నమోదయింది. ఆయుష్ సంబంధిత ఆవిష్కరణలపై (2014-2026) తాజాగా విడుదల చేసిన సమగ్ర నివేదిక ఈ అంశాలు వెల్లడించింది.

కొవిడ్-19 ప్రారంభ సమయం నుంచి గత ఆరు సంవత్సరాల కాలంలో 2,854 దరఖాస్తులు దాఖలయ్యాయి. అంటే మొత్తం పేటెంట్ దరఖాస్తుల్లో 70 శాతం. ఇదే కాలంలో ఈ రంగానికి 657 పేటెంట్లు మంజూరయ్యాయి. 2,113 దరఖాస్తులతో వ్యక్తిగత దరఖాస్తుదారుల సంఖ్య అత్యధికంగా ఉండగా విద్యా సంస్థలు 995 పేటెంట్లకు దరఖాస్తులు దాఖలు చేశాయి.

## దేశంలో 103కి పెరిగిన రామ్‌సర్ స్థలాలు

దేశంలో రామ్‌సర్ ప్రదేశాల సంఖ్య 103కి పెరిగింది. సుఖనా చిత్తడి నేల (చండీగఢ్), సొజ్ సరస్సులను (ఉత్తరప్రదేశ్) ఈ జాబితాలో చేర్చినట్టు కేంద్ర పర్యావరణం, అడవులు, వాతావరణ మార్పుల శాఖ మంత్రి భూపేందర్ యాదవ్ ప్రకటించారు. 2014 సంవత్సరంలో దేశంలో 26 రామ్‌సర్ ప్రదేశాలుండగా ఇప్పుడు వాటి సంఖ్య నాలుగు రెట్లు పెరిగింది. జీవ వైవిధ్యాన్ని కాపాడడం, వరదల ప్రభావాన్ని తగ్గించడంలోను; భూగర్భ జల వనరుల పునరుద్ధరణ, సుస్థిర జీవనోపాధి కల్పనలోను రామ్‌సర్ ప్రదేశాలు కీలక పాత్ర పోషిస్తాయి. 1982 ఫిబ్రవరి 1వ తేదీన రామ్‌సర్ ఒడంబడికలో భారత్ చేరింది.





## దేశ రక్షణ సామర్థ్యాలు మరింత బలోపేతం

అక్టోబర్ 26, 2026న రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన జరిగిన డిఫెన్స్ అక్విజిషన్ కౌన్సిల్ (డీఏసీ) సమావేశం సాయుధ దళాల కోసం రూ. 2.12 లక్షల కోట్ల విలువ గల పరికరాల కొనుగోలు ప్రతిపాదనలను ఆమోదించింది. ఇందులో 82 శాతం పరికరాలను భారత పరిశ్రమ నుంచే కొనుగోలు చేస్తారు. తద్వారా దేశీయ రక్షణ ఉత్పత్తులకు ఉత్తేజం ఏర్పడుతుంది. ఇందులో భాగంగా భారత సైన్యం కోసం డ్రోన్లు, నిఘా యుఏవిలు, డ్రోన్ విధ్వంసక వ్యవస్థలు, సుదీర్ఘ ప్రయాణానికి అనుకూలమైన కామికేజ్ డ్రోన్లు, సెల్ఫ్ ప్రొపెల్డ్ శతఘ్ని వ్యవస్థలు వంటి ఆధునిక పరికరాలు కొనుగోలు చేస్తారు. నౌకాదళం కోసం నౌకా విధ్వంసక క్షిపణుల నుంచి రక్షణ కల్పించే ఆధునిక వ్యవస్థలు కొనుగోలు చేస్తారు. ఇక వైమానిక దళం హెలీకాప్టర్లు, గగనతల రక్షణ వ్యవస్థలు, ఆయుధ సామగ్రి, వాతావరణ రాడార్లు కొనుగోలు చేస్తుంది. ఈ పరికరాలు, వ్యవస్థలు అన్నీ సాయుధ దళాల నిఘా, కదలికలు పటిష్ఠం చేయడంతో పాటు పోరాట సామర్థ్యాలను బలోపేతం చేస్తాయి.



# మొక్కలకు సైతం ప్రాణం ఉంటుందని నిరూపించిన శాస్త్రవేత్త



**జననం: నవంబర్ 30, 1858**
**మరణం: నవంబర్ 23, 1937**

***జగదీష్ చంద్ర బోస్ దేశంలో రేడియో సైన్స్‌కు పునాది వేసిన అసాధారణ శాస్త్రవేత్త. మొక్కల్లో కూడా ప్రాణం ఉంటుందని నిరూపించిన ఆయన దేశ ఆత్మగౌరవాన్ని ఇనుమడింపచేశారు. వృక్షాలు, మొక్కలు కూడా స్పర్శలోని అనుభూతిని ఆస్వాదించి స్పందించగలవని ప్రపంచాన్ని ఒప్పించడంతోపాటు వాటితో ఒక ఆత్మీయ అనుబంధం ఏర్పడేందుకు దోహదపడ్డారు. ప్రధానంగా వైర్‌లెస్ కమ్యూనికేషన్‌లో ప్రయోగాలు చేసిన ప్రథముడుగా ఆయన ప్రపంచవ్యాప్త గుర్తింపును సాధించారు. ఆయన జీవితకాలం నిర్వహించిన అన్వేషణలు, ఆవిష్కరణలు నేటి యువతరానికి కూడా స్ఫూర్తిగా నిలుస్తాయి.***

ఒకప్పుడు ఒక బాలుడు ఆడుతూ అందులో భాగంగా చెట్టు కొమ్మలు తీవ్రంగా ఊపడం ప్రారంభించాడు. ఆ కొమ్మల ఆకులు, వాటికి పూసిన పూలు పీకుతున్నాడు. అతని తల్లి ఎంతో మృదువుగా సముదాయిస్తూ అది సాయంకాల సమయమని, ఆ సమయంలో మొక్కలను తాకడం గాని లేదా వాటి ఆకులు పీకి వేయడం గాని చేయకూడదని వివరించింది. మన వలెనే మొక్కలు కూడా రాత్రి వేళలో నిద్రిస్తాయని, అలాంటి సమయంలో ఆకతాయి పనులు చేస్తే వాటికి బాధ కలుగుతుందని తెలిపింది. బాల్య దశలో తల్లి వాక్కులు అతని మనస్సుపై లోతైన ప్రభావాన్ని చూపాయి. అతనిలో లోతైన ఉత్సుకత ఏర్పడింది. మానవుల వలెనే మొక్కలు కూడా బాధ, ఆనందం, విచారం అన్నీ అనుభవిస్తాయా అనే ఆలోచన మదిలో వచ్చింది. వయసు పెరుగుతున్న కొద్ది అతను శాస్త్రీయ పరిశోధనల ద్వారా తన మదిలోని ప్రశ్నలకు సమాధానం అన్వేషించాలని భావించాడు. మొక్కల్లోని అతి చిన్న పెరుగుదలను కూడా మదింపు చేయగల "క్రెస్కోగ్రాఫ్" అనే అత్యంత సునిశితమైన పరికరాన్ని అతను కనుగొన్నాడు. మొక్కల్లో సైతం జీవం, చైతన్యం ఉంటాయని ప్రపంచానికి చాటి చెప్పాడు. అతనే ప్రఖ్యాత శాస్త్రవేత్త జగదీష్ చంద్రబోస్.

నవంబర్ 30, 1858న బెంగాల్ లోని మైమెన్‌సింగ్ (ప్రస్తుతం బంగ్లాదేశ్‌లో ఉంది) గ్రామంలో జగదీష్ చంద్ర బోస్ జన్మించారు. రేడియో, మైక్రోవేవ్‌లపై అధ్యయనం చేసిన తొలి శాస్త్రవేత్త ఆయన. వైర్‌లెస్ రేడియో ట్రాన్స్‌మిషన్‌ను కనుగొన్న వారిలో కూడా బోస్ ఒకరని సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ తెలిపింది. అతి సూక్ష్మమైన ఎలక్ట్రో మాగ్నెటిక్ తరంగాలను గుర్తించి, రూపొందించేందుకు మరింత సమర్థవంతమైన పరికరాలు ఆయన తయారుచేశారు. ఆయనను రేడియో సైన్స్ పితగా వ్యవహరిస్తారు. నేడు మనం ఎలక్ట్రో మాగ్నెటిక్ రేడియేషన్‌కు విస్తృతంగా ఉపయోగిస్తున్న వేవ్ గైడ్‌లు, పోలరైజర్లు, డై ఎలక్ట్రిక్ లెన్స్‌లు, సెమీ కండక్టర్ డిటెక్టర్లు 19వ శతాబ్ది చివరిలో బోస్ కనుగొన్నవే.

1917 సంవత్సరంలో జగదీష్ చంద్ర బోస్‌కు నైట్‌హుడ్ పురస్కారం లభించింది. ఆ తర్వాత కొద్ది కాలానికే ఫిజిక్స్, బయాలజీలో చేసిన అవిరళ కృషికి గుర్తింపుగా లండన్ లోని రాయల్ సొసైటీ ఫెలోగా ఆయన ఎన్నికయ్యారు. అత్యంత అధునాతనమైన, ఖరీదైన పరికరాలు, ప్రయోగశాలలు లేని వాతావరణంలోనే బోస్ తన పరిశోధనా కార్యకలాపాలు నిర్వహించారు. ఈ కారణంగానే ఆయన మంచి పరికరాలతో కూడిన పరిశోధనా కేంద్రాన్నిఏర్పాటు చేయాలని భావించారు. ఆ ఆలోచన నుంచి ఆవిర్భవించినదే "బోస్ ఇన్‌స్టిట్యూట్" (బోస్ విజ్ఞాన్ మందిర్). నేడు దేశంలోని ప్రముఖ సంస్థల్లో అది కూడా ఒకటి. ఆయన అనేక విషయాలపై గ్రంథాలు కూడా రచించారు. 1937 నవంబర్ 23వ తేదీన బోస్ మరణించారు.

శాస్త్రీయ అధ్యయనాలు, పరిశోధనలతో పాటు జగదీష్ చంద్ర బోస్ సిద్ధాంతాలకు కట్టుబడిన వ్యక్తి. అతి తక్కువ వేతనాలను నిరసిస్తూ ఆయన బ్రిటిష్ అధికారులను కూడా ఎదురించారు. తన హక్కులు కాపాడుకునేందుకు ఆయన "సత్యాగ్రహం" కూడా చేపట్టారు. 2018 ఫిబ్రవరి 25వ తేదీన ప్రసారం అయిన "మన్ కీ బాత్" కార్యక్రమంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జగదీష్ చంద్ర బోస్ భారతదేశానికే గర్వకారణమని అభివర్ణించారు. జగదీష్ చంద్ర బోస్ కోల్‌కతాలోని ప్రెసిడెన్సీ కళాశాలలో మైక్రోవేవ్ లపై ఒక అధ్యయన పత్రాన్ని తొలిసారిగా ఆవిష్కరించారని 2021 జనవరి 4వ తేదీన ప్రధాన మంత్రి వ్యాఖ్యానించారు. సర్ బోస్ తాను కనుగొన్న పరికరాల వాణిజ్యపరమైన అప్లికేషన్లు విడుదల చేయకపోయినప్పటికీ ఆధునిక రేడియో కమ్యూనికేషన్ వ్యవస్థలు ఆ సిద్ధాంతాలపై ఆధారపడి రూపొందించినవే.





# ఇండియా కెమ్ 2026

## ప్రపంచ భాగస్వామ్యాలు మరింత పటిష్ఠం

***అభివృద్ధి చెందిన, స్వయం-సమృద్ధ భారత్ ఆవిర్భావానికి శక్తిమంతమైన, ప్రపంచ శ్రేణి రసాయనాలు, పెట్రో రసాయనాల పరిశ్రమ అత్యంత కీలకం. ఈ కారణంగానే ప్రభుత్వం దేశంలో రసాయనాల రంగానికి అత్యంత అనుకూలమైన వాతావరణం ఏర్పాటు చేస్తోంది. ఈ నేపథ్యంలోనే అక్టోబర్ 22వ తేదీన ముంబయిలో "ఇండియా కెమ్ 2026" 14వ సదస్సును నిర్వహించింది. రసాయనాలు, పెట్రో రసాయనాల రంగంలో ప్రపంచ భాగస్వామ్యాలు పటిష్ఠం చేయడం, పెట్టుబడులు ఆకర్షించడం, సుస్థిర అభివృద్ధిని ప్రోత్సహించడం ఇండియా కెమ్ 2026 లక్ష్యాలు.***

దేశాన్ని 2047 నాటికి వికసిత్ భారత్‌గా తీర్చిదిద్దాలని దేశ లక్ష్యంగా నిర్దేశించుకుంది. "భారత్ ఔద్యోగిక్ వికాస్ యోజన" (భవ్య) ఈ ప్రయత్నంలో కీలక పాత్ర పోషించనుంది. ప్రభుత్వం ఏర్పాటు చేయతలపెట్టిన మూడు సరికొత్త కెమికల్ పార్కులు కూడా ఇందులో భాగంగా ఉన్నాయి. దేశంలో "వ్యాపార నిర్వహణ సౌలభ్యం" పెంచే కృషిలో భాగంగా భారతదేశం విస్తరిస్తున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల నెట్‌వర్క్ సరికొత్త పెట్టుబడి అవకాశాలు సృష్టిస్తూ అంతర్జాతీయ మార్కెట్లను అందుబాటులోకి తెస్తోందని ఇండియా కెమ్ 2026కి పంపిన సందేశంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. ప్రపంచ సరఫరా వ్యవస్థల్లో తమ భాగస్వామ్యాలను పటిష్ఠం చేసుకునేందుకు భారత రసాయనాల తయారీదారులు ఈ అవకాశాలను సమర్థవంతంగా వినియోగించుకోగలరన్న ఆశాభావం ఆయన వ్యక్తం చేశారు.

ఇండియా కెమ్ 2026 సదస్సును కేంద్ర రసాయనాలు, ఎరువులు; ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ శాఖల మంత్రి జె.పి.నడ్డా ప్రారంభించారు. జపాన్ ఈ కార్యక్రమంలో భాగస్వామ్య దేశంగా చేరింది. భారతదేశంతో ఆర్థిక సహకారం పటిష్ఠం చేసుకోవడం దీని లక్ష్యం. ఈ సహకారం రసాయనాలు, పెట్రో రసాయనాల రంగంలో సరికొత్త భాగస్వామ్యాలను ఆవిష్కరిస్తుంది.

### భారత రసాయనాల పరిశ్రమకు బలమైన వృద్ధి అవకాశాలు

- భారత రసాయనాల పరిశ్రమ 2030 నాటికి 30 వేల కోట్ల డాలర్లకు, 2040 నాటికి లక్ష కోట్ల డాలర్లకు చేరుతుందని అంచనా.
- పెరుగుతున్న దేశీయ డిమాండు, విస్తరిస్తున్న ఎగుమతి అవకాశాలు, భారీ సంఖ్యలో ఉన్న యువజనాభా, సాపేక్షంగా తక్కువ తలసరి వినియోగం, ప్రభుత్వ మద్దతు చర్యలు చోదకశక్తిగా ఈ రంగానికి శక్తిమంతమైన వృద్ధి అవకాశాలున్నాయి.

### 8,000 మందికి పైగా ప్రతినిధులు హాజరు

- జపాన్, అమెరికా, కెనడా, బ్రిటన్, యూరోపియన్ యూనియన్ దేశాలు, లాటిన్ అమెరికన్ దేశాలు, దక్షిణ కొరియా సహా విభిన్న దేశాలకు చెందిన ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.
- భారతదేశానికి, పలు ఇతర దేశాలకు చెందిన 200 మందికి పైగా ఎగ్జిబిటర్లను ఇండియా కెమ్ 2026 ఒకే వేదిక పైకి తెచ్చింది. ప్రపంచంలోని పలు దేశాలకు చెందిన 8,000 మంది పైగా వ్యాపారవేత్తలు; భారతదేశం సహా వివిధ అంతర్జాతీయ కంపెనీలకు చెందిన 50 మంది సిఇఓలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ●

> *ఇండియా కెమ్ 2026 ఈ రంగం దీర్ఘకాలిక వృద్ధికి సహాయపడే అర్థవంతమైన చర్చలకు వేదికగా నిలవడంతోపాటు అంతర్జాతీయ భాగస్వామ్యాలకు మార్గం సుగమం చేస్తుంది. – నరేంద్ర మోదీ, ప్రధాన మంత్రి*

సర్దార్ పటేల్ సంకల్పంతో...

# హిమాలయాల నుంచి హిందూ మహాసముద్రం దాకా సురక్షిత భారత్

***దేశ ఐక్యత, సమగ్రత, భద్రత బలోపేతంలో సర్దార్ పటేల్ పాత్ర చరిత్రాత్మకమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు. సర్దార్ పటేల్ 151వ జయంతి (జాతీయ ఐక్యతా దినోత్సవం) సందర్భంగా నిర్వహించిన ఒక భారీ కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. హిమాలయాల నుంచి హిందూ మహాసముద్రం దాకా భారత్‌ను సురక్షితంగా ఉంచాలన్న ఆయన దార్శనికత స్ఫూర్తితోనే కేంద్ర ప్రభుత్వం అంతర్గత భద్రత దిశగా నక్సలిజాన్ని రూపుమాపింది. ప్రపంచ బ్యాంకు గణాంకాల ప్రకారం- గడచిన దశాబ్దంలో సుమారు 50 కోట్ల మంది పౌరులు పేదరిక విముక్తులయ్యారు. నవ్య, సాధికార, స్వయంసమృద్ధ భారత్ దిశగా అసాధారణ రూపాంతరీకరణను ఈ వాస్తవాలు ప్రతిబింబిస్తున్నాయి.***



ప్రధానమంత్రి పూర్తి కార్యక్రమాన్ని వీక్షించేందుకు ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.

స్వాతంత్ర్యం ఒక దేశానికి స్వీయ భవిష్యత్తు నిర్ణయ హక్కును ప్రసాదిస్తే, ఐక్యత ద్వారా వేగంగా పురోగమించగల శక్తిని ఆ దేశం సమీకరించుకుంటుంది. గుజరాత్‌లోని ఏక్తా నగర్‌లో అక్టోబరు 31న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఓ కార్యక్రమంలో ప్రసంగిస్తూ ఈ మేరకు వ్యాఖ్యానించారు. యావద్దేశం ఇప్పుడు స్వాతంత్ర్య దినోత్సవం, గణతంత్ర దినోత్సవం, జాతీయ ఐక్యతా దినోత్సవాలను అత్యంత ఆనందోత్సాహాలతో నిర్వహించుకోవడమే ఇందుకు తార్కాణం. ముఖ్యంగా జాతీయ ఐక్యతా దినోత్సవం నేడు ఓ లాంఛనప్రాయ కార్యక్రమానికి పరిమితం కాలేదు. ప్రజల క్రియాశీల భాగస్వామ్యంతో జాతీయ ప్రతిష్టను చాటే ఉత్సవంగా రూపుదాల్చింది. ఈ నేపథ్యంలో సర్దార్ పటేల్‌ను మహోన్నత చారిత్రక వ్యక్తిగా ప్రధాన మంత్రి అభివర్ణిస్తూ – దేశ భౌగోళిక, రాజకీయ స్వరూప-స్వభావాలను తీర్చిదిద్దడంలో ఆయన గణనీయ కృషిని కొనియాడారు.

దేశాన్ని భౌగోళికంగానే కాకుండా భావోద్వేగపరంగానూ ఏకం

## బనస్కాంతలో ప్రధాన మంత్రి



### పశుగణోత్పత్తి-పరిశోధన కేంద్రం దేశానికి అంకితం

బనస్కాంతలోని భిల్డిలో గల 'పశుగణోత్పత్తి-పరిశోధన కేంద్రాన్ని' ప్రధాన మంత్రి దేశానికి అంకితం చేశారు. ఈ సంస్థను 127 ఎకరాల విస్తీర్ణంలో అత్యాధునిక ప్రమాణాలతో ఒక విశిష్ట కేంద్రంగా ఏర్పాటు చేశారు. 'కాంక్రేజ్' జాతి పశుగణాభివృద్ధి కోసం దేశంలో ఏర్పాటైన తొలి ప్రత్యేక కేంద్రం ఇదే.

*ప్రధానమంత్రి పూర్తి కార్యక్రమాన్ని వీక్షించేందుకు ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.*

## కీలక ప్రాజెక్టులకు ప్రారంభోత్సవం - శంకుస్థాపన...

- థరాడ్, రాధన్‌పూర్‌లలో రోజుకు 75,100 టన్నుల వంతున పశు విసర్జకాలను శుద్ధి చేయగల సామర్థ్యంతో 'బనస్ డెయిరీ' పరిధిలో రెండు బయో-సీఎన్‌జీ ప్లాంట్లకు శంకుస్థాపన.
- అహ్మదాబాద్ మెట్రో ఫేజ్-2ఎ (విమానాశ్రయం విస్తరణ), ఫేజ్-2బి (గిఫ్ట్ సిటీ దాకా పొడిగింపు) ప్రాజెక్టులకు శంకుస్థాపన. కోటేశ్వర్ రోడ్డు నుంచి విమానాశ్రయం వరకు సుమారు 6 కిలోమీటర్ల పొడవైన ఫేజ్-2ఎ మార్గంలో 5 స్టేషన్లు ఉంటాయి. ఇక ఫేజ్-2బి ప్రాజెక్టు 3.3 కిలోమీటర్లకు పైగా పొడవు ఉంటుంది.
- అహ్మదాబాద్-మెహసానా (రాష్ట్ర రహదారి-41) మార్గాన్ని దాదాపు ₹2,600 కోట్లతో 4 వరుసల నుంచి 8 వరుసలకు విస్తరించడంతో పాటు బలోపేతం చేసే పనులకు శంకుస్థాపన.
- గుజరాత్‌లో పూర్తిస్థాయిలో సిద్ధం చేసిన 361 బాలల హిత అంగన్వాడీ కేంద్రాల ప్రారంభోత్సవం, మరో 4,030 కొత్త కేంద్రాల నిర్మాణానికి శంకుస్థాపన.
- 'వ్యవసాయ మౌలిక సదుపాయాల కల్పన నిధి' కింద దాదాపు ₹4,950 కోట్ల వ్యయంతో పూర్తి చేసిన 521 ప్రాజెక్టులు దేశానికి అంకితం.
- 'పీఎం కిసాన్' పథకంలో భాగంగా దేశంలోని రైతులకు 24వ విడత ఆర్థిక సహాయంగా ₹19,000 కోట్లు విడుదల.

### ఏక్తా నగర్‌లో ₹400 కోట్ల విలువైన ప్రాజెక్టులకు ప్రారంభోత్సవం - శంకుస్థాపన

- ఏక్తా నగర్‌లో ₹400 కోట్లకు పైగా విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శంకుస్థాపన, ప్రారంభోత్సవం చేశారు.

చేయడం ద్వారా ఆధునిక భారతదేశానికి సర్దార్ పటేల్ పునాది వేశారు.

అంతేకాకుండా సాంస్కృతిక పునరుజ్జీవనంలో కీలక పాత్ర పోషించారు. గుజరాత్‌లోని సోమనాథ ఆలయ పునర్నిర్మాణానికి తోడ్పాటు ద్వారా ఈ కృషికి ఆయన శ్రీకారం చుట్టారు. ఆనాడు పటేల్ చూపిన బాటలోనే దేశం ఇవాళ జాతీయ సమైక్యతను చాటే భారీ వేడుకలను నిర్వహిస్తున్నదని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. అంతర్జాతీయ వేదికపై భారత్ ప్రతిష్ట ఇనుమడిస్తోందని, ఆర్థిక పురోగమనం శరవేగంగా సాగుతోందని చెప్పారు. అలాగే, కాశీ విశ్వనాథ ఆలయం నుంచి శ్రీ రామ మందిరం దాకా సాంస్కృతిక పునరుజ్జీవనం కొనసాగుతున్నదని వివరించారు.

సర్దార్ పటేల్ 150వ జయంతి నేపథ్యంలో రెండేళ్లపాటు దేశవ్యాప్తంగా వేడుకలకు శ్రీకారం చుట్టడాన్ని ఆయన ప్రస్తావించారు. ఆ సమయంలో నిర్దేశించుకున్న కొన్ని కీలక సంకల్పాల్లో అధిక శాతాన్ని ఆయన 151వ జయంతి వేళకు దేశం సాకారం చేసిందని సంతృప్తి వెలిబుచ్చారు. "ఈ రెండేళ్లలో దేశం మునుపెన్నడూ ఎరుగని ఘన విజయాలను సాధించింది" అని ప్రధాన మంత్రి వ్యాఖ్యానించారు.

పటేల్ 150వ జయంతి నాడు ఆయన పాదాల చెంత నక్సలిజం, మావోయిస్టు ఉగ్రవాద సంపూర్ణ నిర్మూలనపై దృఢ సంకల్పంతో దేశం ఒక ప్రతిజ్ఞ చేసిందని ఆయన పేర్కొన్నారు. అటుపైన కేవలం ఏడాదిలోనే వామపక్ష తీవ్రవాదం వెన్ను విరిచామని చెప్పారు. దశాబ్దాలుగా హింసతో తల్లడిల్లిన ఆ ప్రాంతాలన్నీ నేడు ప్రధాన ప్రగతి స్రవంతిలో భాగమవుతున్నాయని తెలిపారు. మరోవైపు పేదరిక నిర్మూలనలో దేశం సాధించిన విజయాన్ని ప్రపంచ బ్యాంకు నివేదిక ప్రస్తావించిందని పేర్కొన్నారు. గడచిన 10-12 ఏళ్లలో... 2024 నాటికి 50 కోట్ల మంది పేదరిక విముక్తులైనట్లు ఆ నివేదిక వెల్లడించిందని తెలిపారు. అంటే- లోగడ ప్రతి 100 మందిలో 27 మంది నిరుపేదలు కాగా, నేడు ఆ సంఖ్య 3కన్నా దిగువకు వచ్చిందని ఆయన పేర్కొన్నారు.●

12వ రాజ్యాంగ దినోత్సవం ప్రత్యేకం

ముఖపత్ర కథనం

# "దేశ ప్రజలమైన మేము" అన్నది ప్రతి పౌరునికీ గర్వకారణమైతే....




*స్వాతంత్ర్యం సిద్ధించిన తొలి నాళ్లలో 36 కోట్ల జనాభా.. స్వల్ప వనరులు, అనేక సమస్యలతో దేశం సతమతమవుతున్న కాలాన్ని ఒక్కసారి ఊహించుకోండి. అలాంటి గడ్డు పరిస్థితులలో 1949 నవంబరు 26న రాజ్యాంగానికి ఆమోద ముద్ర పడింది. ప్రతి భారతీయుడి కలలు-పోరాటాలు, ఆశలు-ఆకాంక్షలను నెరవేర్చే మార్గాన్ని ఇది సుగమం చేసింది. దురదృష్టవశాత్తూ చరిత్ర పుటల్లో ఈ చారిత్రక తేదీ మరుగునపడింది. కానీ, 2015లో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దానికి ఊపిరి పోసి, రాజ్యాంగ దినోత్సవాన్ని ప్రతి పౌరుడి వాస్తవిక వేడుకగా తీర్చిదిద్దారు.*

*ఈ నవంబరు 26న దేశం 12వ రాజ్యాంగ దినోత్సవం నిర్వహించుకుంటోంది. గడచిన 77 ఏళ్లలో భారత్ అవిచ్ఛిన్న ప్రస్థానానికి ఇదొక ప్రతీక. రాజ్యాంగ పీఠికలోని "దేశ ప్రజలమైన మేము" అనే మూడు పదాలు అక్కడికి మాత్రమే పరిమితం కాలేదు. ప్రతి కొత్త నిష్పక్షపాత చట్టంలోనూ ఈ స్ఫూర్తి నేడు ప్రస్ఫుటమవుతోంది. ప్రతి లబ్ధిదారుకూ శాశ్వత గృహ వసతి కల్పనలో ప్రతిబింబిస్తోంది. రైతు ఖాతాలకు నేరుగా ఆర్థిక సహాయం జమ కావడంలో ప్రతిఫలిస్తోంది. సరళీకృత వస్తుసేవల పన్ను విధానంలో వ్యక్తమవుతోంది. 'ప్రజాస్వామ్యానికి పుట్టినిల్ల'యిన భారత్ నేడు అంతర్జాతీయ వేదికపై సగర్వంగా వెలుగొందుతోంది. 'సంకల్పం నుంచి సాఫల్యం' వైపు ప్రస్థానం.. 'వికసిత భారత్' వైపు పరిణామానికి ఈ స్ఫూర్తే సారథి. ఈ క్రమంలో రాజ్యాంగం ఓ చట్టబద్ధ పత్రంగా మిగిలిపోకుండా 140 కోట్ల మంది ప్రజల ఆత్మచైతన్యంగా మారింది.*

మానవ విరచిత పత్రాలలో అజరామరం అనదగినది ఏదైనా ఉందంటే– అది నిస్సందేహంగా భారత రాజ్యాంగమే. కాబట్టే, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గత 12 ఏళ్లుగా రాజ్యాంగాన్ని ఈ జాతికి పవిత్ర గ్రంథంగా, కరదీపికగా పరిగణిస్తున్నారు. దశాబ్దాలుగా దేశానికి అందని మానిపండుగా మారిన సర్వతోముఖ ప్రగతికి పునాది వేయడంలో ఒక ప్రాతిపదికగా దీన్ని ఆయన సద్వినియోగం చేసుకున్నారు. మునుపటి పాలక నేతలు 'విధి' రాతకు వదిలేసిన అనేక అంశాలకు ప్రాధాన్యమివ్వడమే కాకుండా అసంఖ్యాక సమస్యలకు శాశ్వత పరిష్కారాన్వేషణ చేశారు. ఫలితంగా రాజ్యాంగం ఇవాళ ఒక చట్టబద్ధ చట్రం స్థాయి నుంచి సామాజిక సంక్షేమ పత్రంగా పరిణామం చెందింది. రాజ్యాంగానికి ఆమోదం లభించి ఈ నవంబరు 26నాటికి 77 ఏళ్లు పూర్తికాగా, దేశం 12వ రాజ్యాంగ దినోత్సవం నిర్వహించుకుంది. గడచిన దశాబ్దంలో "సమష్టి తత్వంతో.. సమష్టి వృద్ధి కోసం.. సమష్టి నమ్మకంతో.. సమష్టిగా కృషి" (సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్, సబ్‌కా విశ్వాస్, సబ్‌కా ప్రయాస్) ఒక తారకమంత్రమై రాజ్యాంగ స్ఫూర్తికి అత్యంత శక్తిమంతమైన వ్యక్తీకరణగా రూపుదాల్చింది.

### విస్మృత తేదీ నుంచి జాతీయ వేడుక వరకూ....

భారత రాజ్యాంగానికి 1949 నవంబరు 26న ఆమోద ముద్ర పడినప్పటికీ, చరిత్ర పుటల్లో ఈ చారిత్రక తేదీ దశాబ్దాలుగా మరుగున పడింది. ఎట్టకేలకు 65 ఏళ్ల తర్వాత.. అంటే– 2015 నవంబరు 19న కేంద్ర సామాజిక న్యాయం–సాధికారత మంత్రిత్వశాఖ ఈ రోజును "రాజ్యాంగ దినోత్సవం"గా నిర్వహించాలని అధికారిక ప్రకటన జారీ చేసింది. ఆ ఏడాదిలో దేశం డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్ 125వ జయంతి నిర్వహించుకుంటున్న రోజున ప్రభుత్వం ఈ కార్యక్రమానికి నాంది పలికింది. మన రాజ్యాంగ రూపకర్తను చిరస్మరణీయుడుగా నిలిపేందుకు ఇంతకన్నా పవిత్ర సందర్భం మరొకటి ఉండదని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆనాడు స్వయంగా అభివర్ణించారు. విశేషమేమిటంటే– రాజ్యాంగం కోసం ఒక ప్రత్యేక స్మరణోత్సవ నిర్వహణ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి ఇదే తొలిసారి కాదు. రాజ్యాంగం అమలులోకి వచ్చి 2009 నాటికి 60 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఆయన గుజరాత్



# దేశమే ప్రథమం..
# రాజ్యాంగానికి అగ్రాసనం..
## ఈ ప్రస్థానంపై సంక్షిప్త అవలోకనం

**2 సంవత్సరాల, 11 నెలల, 18 రోజులు**
రాజ్యాంగ ముసాయిదా తయారీకి పట్టిన కాలం

ఖరారుకు ముందు **60** దేశాల రాజ్యాంగ పత్రాల అధ్యయనం..
2,000లకు పైగా సవరణలు.

**26 నవంబరు 1949**
రాజ్యంగానికి ఆమోదం.

**26 జనవరి 1950**
అమలులోకి రాజ్యాంగం; గణతంత్ర రాజ్యంగా భారత్ ఆవిర్భావం.

**19 నవంబరు 2015**
నవంబరు 26ను 'రాజ్యాంగ దినోత్సవం'గా నిర్వహించాలని అధికారిక ప్రకటన జారీ.

**2024**
రాజ్యాంగం ఆమోదం పొంది 75 ఏళ్లు పూర్తి... 10వ రాజ్యాంగ దినోత్సవం నిర్వహణ.

**25 జూన్ 2025**
ఎమర్జెన్సీ (అత్యవసర పరిస్థితి)కి 50 ఏళ్లు పూర్తి.. 'రాజ్యాంగ వధ దినం'గా సంస్మరణ.

**26 నవంబరు 2025**
'కాన్‌స్టిట్యూషన్@75' కార్యక్రమం ముగింపు.. 76వ రాజ్యాంగ దినోత్సవం; 9 భాషల్లోకి రాజ్యాంగ అనువాద ప్రతుల ఆవిష్కరణ.

**26 నవంబరు 2026**
ఆమోద ముద్ర అనంతరం రాజ్యాంగానికి 77 ఏళ్లు పూర్తి... 12వ రాజ్యాంగ దినోత్సవం నిర్వహణ.

ముఖ్యమంత్రిగా ఉన్నపుడు రాష్ట్ర ప్రభుత్వం ఘనమైన వేడుక నిర్వహించింది. ఇందులో భాగంగా రాజ్యాంగ ప్రతిని ఏనుగు అంబారీలో ఉంచి, ముఖ్యమంత్రి నరేంద్ర మోదీ స్వయంగా ముందుండి ఊరేగింపు నిర్వహించారు.

నవంబరు 26తో నిమిత్తం లేకుండా జనవరి 26వ తేదీ ప్రాధాన్యానికి పరిపూర్ణత సిద్ధించదు. వాస్తవానికి జనవరి 26కు గల బలం నవంబరు 26 ద్వారానే సమకూరింది. ఈ దృక్పథంతోనే ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ రాజ్యాంగ దినోత్సవాన్ని ప్రజల వేడుకగా మార్చారు. తదనుగుణంగా నేడు ఏటా జిల్లాల నుంచి జాతీయ స్థాయి దాకా పక్షోత్సవ పోటీలు, పౌర ప్రాథమిక విధులపై ఉపన్యాసాలు, రాజ్యాంగ పీఠిక సామూహిక పఠనం, చలనచిత్ర ప్రదర్శనలు, పాఠశాలల్లో "మీ రాజ్యాంగాన్ని తెలుసుకోండి" వంటి అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో 76వ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా 2025 నవంబరు 26న పాత పార్లమెంటు భవనంలోని చారిత్రక సెంట్రల్ హాల్లో ఒక జాతీయ వేడుకను నిర్వహించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము






అధ్యక్షతన సాగిన ఈ కార్యక్రమంలో ఉప-రాష్ట్రపతి సహా లోక్‌సభ స్పీకర్, ప్రధాన మంత్రి, ఉభయసభల సభ్యులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మలయాళం, మరాఠీ, నేపాలీ, పంజాబీ, బోడో, కాశ్మీరీ, తెలుగు, ఒడియా, అస్సామీ తదితర 9 భాషలలోకి అనువదించిన రాజ్యాంగ ప్రతులను ఆవిష్కరించారు. అదే రోజున "భారత రాజ్యాంగం.. కళ-దస్తూరీ' పేరిట స్మారక కరదీపికను కూడా ప్రకటించారు. అలాగే, 'చైతన్యపూరిత రాజ్యాంగం: 75 ఏళ్ల ప్రజాస్వామ్యం.. గౌరవం.. అభివృద్ధి' ఇతివృత్తంగా డాక్టర్ అంబేద్కర్ ఫౌండేషన్ జాతీయ సదస్సును నిర్వహించింది. ఆ విధంగా ఏడాది పాటు సాగిన 'రాజ్యాంగం@75' కార్యక్రమం ముగిసింది. అయితే, రాజ్యాంగ దినోత్సవ ప్రాధాన్యం నిజంగా తెలియాలంటే- ప్రజాస్వామ్య చరిత్రలోని చీకటి అధ్యాయాన్ని కూడా అవలోకించడం అవశ్యం. ప్రాథమిక పౌర హక్కులు హరిస్తూ, మాధ్యమాలపై ఆంక్షలతో, అసమ్మతి గళాలను కటకటాల వెనుకకు తోస్తూ సాగిన కాలమది.

**"ప్రజాస్వామ్య ఆదర్శాలతోపాటు రాజ్యాంగాన్ని కూడా మనం అత్యంత ఉన్నతమైనదిగా గౌరవిస్తాం. కాబట్టే, జూన్ 25వ తేదీని మనం ఎన్నటికీ మరువలేం_ _ _ అది దేశ ప్రజానీకంపై అత్యవసర పరిస్థితి విధించిన రోజు.. స్వతంత్ర భారత చరిత్రలో అదొక చీకటి అధ్యాయం. ప్రజాస్వామ్యం పక్షాన నిలిచిన వారిపై అఘాయిత్యాలు, అకృత్యాలు ఎంత తీవ్రమైనవంటే- వాటిని తలచుకుంటే ఈనాడు కూడా ఒళ్లు గగుర్పొడుస్తుంది.**

*– నరేంద్ర మోదీ, ప్రధాన మంత్రి*

### రాజ్యాంగం - ఎమర్జెన్సీ కాళ రాత్రి

రాజ్యాంగ దినోత్సవాన్ని మనం సగర్వంగా నిర్వహిస్తున్న నేపథ్యంలో అదొక జాతీయ వేడుకగా పరిణామం చెందింది. అయితే, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంలో ప్రజాస్వామిక విలువలను కాలరాచిన చీకటి అధ్యాయం ఒకటుంది. అంతర్గత అలజడుల సాకుతో 1975 జూన్ 25న దేశంలో అత్యవసర పరిస్థితి విధించారు. మంత్రిమండలి ఆమోదంతో నిమిత్తం లేకుండా ఇలాంటి చర్య మునుపెన్నడూ ఎరుగనిది. ఏ ప్రభుత్వమైనా నిర్దిష్ట నియమాలు-విధానాల ప్రాతిపదికన నిర్ణయాలు తీసుకుంటుంది. కానీ, ఇంత తీవ్రమైన అంశంలో మంత్రులకు ఏమాత్రం పోపిడి లేదు. అయితే, ఈ నిర్ణయాన్ని మంత్రిమండలి ముందుంచి, ఆమోదం పొందాలని అప్పటి రాష్ట్రపతి నిర్దేశించారు. తదనుగుణంగా జూన్ 26న ఉదయం 6:00 గంటలకు మంత్రిమండలి సమావేశమైంది. తక్షణమే పత్రికలపై సెన్సార్‌షిప్ విధిస్తూ ఉత్తర్వు జారీ అయింది. ప్రసార భారతి మాజీ చైర్మన్ ఎ.సూర్య ప్రకాష్ ఆ రోజులను గుర్తుచేసుకుంటూ- "ఇది బహుశా ఒక అరుదైన ఉదంతం. ఎమర్జెన్సీ సంబంధిత వార్తల ప్రచురణకు వీల్లేకుండా ఢిల్లీలోని బహదూర్ షా జఫర్ మార్గాల్లో గల పత్రికా కార్యాలయాలన్నిటికీ జూన్ 25వ తేదీనాడే విద్యుత్ సరఫరా నిలిపివేశారు.


ఈ నిరంకుశ వైఖరిని చాటే మరో ఉదంతం బెంగళూరులో

# రాజ్యాంగ దినోత్సవం...

*భారత రాజ్యాంగ సభ 1949 నవంబరు 26న రాజ్యాంగాన్ని ఆమోదించింది. అటుపైన 1950 జనవరి 26 నుంచి ఇది అమలులోకి వచ్చింది. ఈ పవిత్ర సందర్భాన్ని గౌరవిస్తూ నవంబరు 26ను 'రాజ్యాంగ దినోత్సవం'గా నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం 2015లో అధికార ప్రకటన జారీ చేసింది.*

## భారత రాజ్యాంగానికి సంబంధించి కొన్ని ఆసక్తికర అంశాలు

- దేశ ప్రజల తొలి ప్రాతినిధ్య సంస్థగా 1946 డిసెంబరు 9న భారత రాజ్యాంగ సభ తన కీలక కార్యకలాపాలకు నాంది పలికింది.
- దాదాపు మూడేళ్లపాటు సాగిన రాజ్యాంగ రచనలో సభ్యుల మధ్య సంవాద-సంప్రదింపుల ప్రక్రియను 53,000 మందికి పైగా పౌరులు రాజ్యాంగ సభలోని ప్రేక్షక స్థానం నుంచి ప్రత్యక్షంగా వీక్షించారు.
- రాజ్యాంగ రచన పూర్తి కావడానికి 2 సంవత్సరాల 11 నెలల 18 రోజులు పట్టింది.
- రాజ్యాంగంలోని వివిధ నిబంధనలపై మొత్తం 1,100 గంటల 32 నిమిషాల పాటు చర్చలు సాగాయి.
- ఏడుగురు సభ్యుల 'ముసాయిదా కమిటీ' దీనికి తుది రూపమిచ్చింది.
- ప్రపంచంలోని లిఖిత రాజ్యాంగాలలో ఇది అత్యంత సుదీర్ఘమైనది. రాజ్యాంగం అమలులోకి వచ్చినపుడు ఇందులో 8 షెడ్యూళ్లు, 22 భాగాలు, 395 అధికరణాలు ఉన్నాయి.







- భారత రాజ్యాంగంలో సుమారు 90,000 పదాలున్నాయి. దీన్ని టైప్ చేయడం లేదా ముద్రించడం ద్వారా కాకుండా ఆంగ్ల, హిందీ భాషలలో పూర్తిగా చేతిరాతతో రూపొందించారు.
- ఆచార్య నందలాల్ బోస్ మార్గదర్శకత్వంలో శాంతినికేతన్ కళాకారులు రాజ్యాంగాన్ని కళాత్మకంగా తీర్చిదిద్దారు. ఢిల్లీ వాస్తవ్యులైన ప్రేమ్ బిహారీ నారాయణ్ రాయ్జాదా దీనికి అందమైన దస్తూరీని (కాలిగ్రఫీ) రూపొందించారు.
- రాజ్యాంగం అసలు ప్రతులను పార్లమెంటు గ్రంథాలయంలో నత్రజని నింపిన ప్రత్యేక పెట్టెలలో భద్రపరిచారు.
- రాజ్యాంగంలోని ప్రతి భాగం దేశ చరిత్రలోని ఓ కీలక ఘట్టాన్ని లేదా దృశ్యాన్ని ప్రతిబింబించే చిత్రంతో మొదలవుతుంది. ఇందులోని 22 కళాఖండాలు, చిత్రాలను నందలాల్ బోస్ రూపొందించారు.

- న్యూఢిల్లీలోని రాజ్యాంగ సభ మందిరంలో మొత్తం 284 మంది సభ్యులు 1950 జనవరి 24న భారత రాజ్యాంగంపై సంతకాలు చేశారు.
- అదే రోజున రాజ్యాంగ సభ చివరిసారి సమావేశం కాగా, డాక్టర్ రాజేంద్ర ప్రసాద్‌ను తొలి రాష్ట్రపతిగా ప్రకటించారు.
- రాజ్యాంగ సభలో సరోజినీ నాయుడు, రాజకుమారి అమృత్ కౌర్, హన్సా మెహతా, సుచేతా కృపలానీ, జి.దుర్గాబాయి వంటి సుప్రసిద్ధులైన 15 మంది మహిళా సభ్యులున్నారు.
- భారత రాజ్యాంగం 1950 జనవరి 26న అమలులోకి రాగా- దేశం గణతంత్ర రాజ్యంగా మారిన అనంతరం జి.వి. మౌలంకర్ లోక్‌సభ తొలి స్పీకరుగా బాధ్యతలు చేపట్టారు.

చోటుచేసుకుంది. ఆ సమయంలో నేను అక్కడి 'ఇండియన్ ఎక్స్‌ప్రెస్' పత్రిక శాఖలో పనిచేస్తున్నాను. వార్తల ప్రచురణపై ముందస్తు తనిఖీ (ప్రీ-సెన్సార్‌షిప్) విధించారు. ఈ నిబంధన అమలు బాధ్యతను పోలీస్ కమిషనరుకు అప్పగించారు. అంటే- యూనిఫాంలో గల ఒక అధికారి మా సంపాదకుడయ్యారు. ఏది ప్రచురించాలి-ఏది ప్రచురించకూడదు.. ఏయే పదాలు లేదా ఛాయాచిత్రాలను వాడాలి లేదా తొలగించాలన్నది ఆయన నిర్ణయమే. చివరకు ప్రెస్ కౌన్సిల్ చట్టాన్ని రద్దు చేయడమే కాకుండా అనేకమంది పాత్రికేయులను జైళ్లలో నిర్బంధించారు" అని పేర్కొన్నారు. అలాగే, "ఓ సంఘటన నాకింకా గుర్తుంది.. అప్పటి సమాచార-ప్రసార శాఖ మంత్రి ఆదేశాల మేరకు తెల్లవారుజామున 'డీఏవీపీ', ఆల్ ఇండియా రేడియో (ఆకాశవాణి) సంస్థలకు ఫోన్ చేసి, అనువాదకులందరినీ 'శాస్త్రి భవన్'కు పిలిపించారు. తమను ఎందుకు పిలిపించారో, అసలు ఏం జరుగుతున్నదో కూడా తెలియని స్థితిలో సుమారు 10-15 మంది అనువాదకులను మధ్యాహ్నం 2:00 గంటలకు విశ్వ యువక్ కేంద్రానికి తీసుకెళ్లి, ఓ గదిలో కూర్చోబెట్టారు. ఆంగ్లంలో ముద్రించిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికను వారితో చేతిలో పెట్టి, దాన్ని 15 భాషల్లోకి అనువదించాల్సిందిగా ఆదేశించారు. ఆ పని పూర్తిచేశాక రాత్రి 10:00 నుంచి అర్ధరాత్రి మధ్యలో ఒక్కొక్కరినీ ఇంటికి వెళ్లేందుకు అనుమతించారు" అని సూర్యప్రకాష్ వివరించారు. ఇక అత్యవసర పరిస్థితిపై లోక్‌సభలో చర్చ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మాట్లాడుతూ- "జూన్ 25 నాటి అర్ధరాత్రి దేశ చైతన్యాన్ని పిడికిట బిగించి ఊపిరాడకుండా చేశారు. దేశంలో ప్రజాస్వామ్యం రాజ్యాంగ పుటల నుంచి పుట్టింది కాదు... అనాదిగా ఇది భారత చైతన్యం. అటువంటి ఆత్మను అణచివేశారు. ప్రచురణ, ప్రసార మాధ్యమాల గొంతు నొక్కారు. గొప్ప జాతీయ నాయకులెందరినో జైళ్లలో బంధించారు. ఒకే ఒక వ్యక్తి తన అధికారం కాపాడుకునే ఏకైక లక్ష్యంతో యావద్దేశాన్నీ కారాగారంగా మార్చేశారు. న్యాయమూర్తుల తీర్పును ఏ మాత్రం ఖాతరు చేయకుండా, న్యాయవ్యవస్థపై ఇసుమంత గౌరవమైనా చూపకుండా ఎంతగా అవమానించవచ్చో అంతగా జులుం చేశారనడానికి ఇదొక విస్పష్ట, సజీవ ఉదాహరణ" అని అభివర్ణించారు.

## ఈ పరిణామాల నేపథ్యంలో రాజ్యాంగ సవరణతో అత్యవసర పరిస్థితి విధించే వీల్లేకుండా చేశారు

అత్యవసర పరిస్థితి కాలంలో రాజ్యాంగంలోని అనేక నిబంధనలను మార్చివేశారు. ముఖ్యంగా ఎమర్జెన్సీ విధించేందుకు వీలుగా తెచ్చిన 42వ రాజ్యాంగ సవరణ ద్వారా సుప్రీంకోర్టు అధికారాలను తగ్గించారు. దాంతోపాటు మన ప్రజాస్వామ్య విలువలకు విఘాతం కలిగించే ఇతర నిబంధనలను చేర్చారు. అయితే, ఆ తర్వాత ప్రధానమంత్రిగా పాలన పగ్గాలు చేపట్టిన మొరార్జీ దేశాయ్ నేతృత్వంలోని ప్రభుత్వం 44వ రాజ్యాంగ సవరణ ద్వారా వీటన్నిటినీ సరిదిద్దింది. అంతేగాక భవిష్యత్తులో అత్యవసర పరిస్థితి విధించాల్సి వచ్చినా రాజ్యాంగంలోని 20, 21 అధికరణాల కింద కల్పించిన ప్రాథమిక హక్కుల రద్దుకు వీలు లేకుండా




**ఎమర్జెన్సీలో అనాటి ప్రభుత్వం ప్రజాస్వామ్య పరిరక్షకులను అత్యంత క్రూరంగా హింసించడాన్ని 'టార్చర్ ఆఫ్ పొలిటికల్ ప్రిజనర్స్' (భారతదేశంలో రాజకీయ ఖైదీలపై హింస) పేరిట వెలువడిన 46 పేజీల పుస్తకం స్పష్టంగా వివరించింది. దేశ స్వేచ్ఛను ముప్పులోకి నెట్టిన ఇటువంటి దురాగతాలపై ప్రతి ఒక్కరూ ఆలోచించాలని నా అభ్యర్థన. తద్వారా ప్రజాస్వామ్యానికి గల వాస్తవికార్థాన్ని, ప్రాధాన్యాన్ని నేటి యువతరం మరింత బాగా గ్రహించగలుగుతుంది.**

*– నరేంద్ర మోదీ, ప్రధాన మంత్రి*

చేశారు. కేంద్ర మంత్రిమండలి లిఖితపూర్వక సిఫారసు చేస్తే తప్ప రాష్ట్రపతి అత్యవసర పరిస్థితిని ప్రకటించరాదనే నిబంధనను దేశ చరిత్రలో తొలిసారి చేర్చారు. అత్యవసర పరిస్థితిని ఒకేసారి 6 నెలలకు మించి పొడిగించే వీల్లేదని కూడా నిర్దేశించారు. దేశం 1975 తరహాలో ఎన్నడూ అత్యవసర పరిస్థితిలోకి వెళ్లకుండా మొరార్జీ దేశాయ్ నాయకత్వంలోని ప్రభుత్వం అన్ని రకాల జాగ్రత్తలూ తీసుకుంది.

మరో మాటలో- మొరార్జీ దేశాయ్ ప్రధాన మంత్రి అయ్యాక ఎమర్జెన్సీ నాటి రాజ్యాంగ వక్రీకరణలను సరిదిద్దారు. న్యాయవ్యవస్థ, పార్లమెంటు, పత్రికా స్వేచ్ఛ, పౌర హక్కులను పునరుద్ధరించారు. ఈ

# రాజ్యాంగం... అత్యవసర పరిస్థితి



**నేపథ్యం**

*రాష్ట్రపతి ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ 1975 జూన్ 25న "అంతర్గత అలజడుల" ముప్పును కారణంగా పేర్కొంటూ రాజ్యాంగంలోని ఆర్టికల్ 352లో భాగంగా అత్యవసర పరిస్థితి విధిస్తున్నట్లు ప్రకటించారు. వాస్తవానికి స్వతంత్ర భారత చరిత్రలో 1975 జూన్ 24 రాత్రి అత్యంత సుదీర్ఘ కాళ రాత్రిగా నిలిచింది. ఎందుకంటే– ఆ తర్వాత 21 నెలలకుగానీ జన జీవనంలో మళ్లీ సూర్యోదయం కాలేదు. అంటే– 1975 జూన్ 25 నుంచి 1977 మార్చి 21 దాకా ఎమర్జెన్సీ కొనసాగింది.*

- దేశ చరిత్రలో ఇది మూడో దఫా అత్యవసర పరిస్థితి అయినప్పటికీ, శాంతికాలంలో విధించిన తొలి ఎమర్జెన్సీ కావడం గమనార్హం.
- దీనికిముందు చైనాతో (1962), పాకిస్థాన్‌తో (1971) యుద్ధాల సందర్భంగా ఎమర్జెన్సీ ప్రకటించారు.
- బాహ్య శక్తుల దురాక్రమణ, యుద్ధం లేదా అంతర్గత అలజడుల కారణంతో ఎమర్జెన్సీ ప్రకటనకు ఆర్టికల్ 352 వీలు కల్పిస్తోంది.
- దాదాపు 1,10,000 మంది ప్రతిపక్ష రాజకీయ నాయకులను జైళ్లలో నిర్బంధించారు.
- అన్ని వార్తాపత్రికలపై 1975 జూన్ 26 నుంచి ముందస్తు తనిఖీ నిబంధనను అమలు చేశారు.
- దీనివల్ల వార్తలు, సంపాదకీయాలు లేదా ఛాయాచిత్రాల ప్రచురణకు ముందు సంపాదకులు ప్రభుత్వ అనుమతి పొందాల్సి ఉండేది.



- సెన్సార్‌షిప్ మొదలైన రోజుల్లో ఢిల్లీలోని వార్తాపత్రిక కార్యాలయాలకు విద్యుత్ సరఫరా నిలిపివేశారు.
- సామాజిక కార్యకర్తలు, స్వతంత్ర సంపాదకులు, పాత్రికేయులు, అసమ్మతి విద్యార్థి నాయకులు, వివిధ సృజనాత్మక కార్యకలాపాలలో గల వ్యక్తులను కూడా జైళ్లకు పంపారు.
- సారాంశంపై నియంత్రణ: పార్లమెంటరీ, న్యాయపరమైన కార్యకలాపాలపైనా సెన్సార్‌షిప్ ఉండేది. కోర్టు తీర్పుల ప్రచురణలో మార్పులు లేదా నియంత్రణ విధించారు.
- మీడియా వర్గీకరణ: సంపాదకీయ వైఖరి-కవరేజీ ప్రాతిపదికన వార్తాపత్రికలను "అనుకూల, తటస్థ లేదా ప్రతికూల"మైనవిగా వర్గీకరించారు.
- రాజ్యాంగం ఒక దుశ్చేష్టకు గురైంది.. భారత ప్రజాస్వామ్య చరిత్రపై పీడకలలా అది చెరగని ముద్ర వేసింది.



పరిణామాలపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పలు సందర్భాల్లో– "ఎమర్జెన్సీ విధింపు ద్వారా 1975 నాటి 'ప్రజాస్వామ్య హత్య' వంటి ఉదంతాలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా మొరార్జీ భాయ్ జాగ్రత్త వహించారు. భారత ప్రజాస్వామ్య పవిత్రత పరిరక్షణలో ఆయన అమూల్య కృషిని భావితరాలు సదా గుర్తుంచుకుంటాయి. అలాంటి గొప్ప నాయకుడికి మరోసారి నా నివాళి" అని వ్యాఖ్యానించారు.

## ప్రజల రాజ్యాంగ హక్కులు - ప్రభుత్వ నిబద్ధత

దేశంలోని నవతరం 'ఎమర్జెన్సీ'కి ముందు నాటి సంఘటనల గురించి తెలుసుకోవాలి. ఎందుకంటే– భారత ప్రజానీకం ప్రజాస్వామ్యాన్ని వాస్తవంగా ఆచరిస్తూ, పరిరక్షించుకుంటూ వచ్చారనడానికి ఆ రోజులే ఒక నిదర్శనం.

అవసరమైన సమయంలో ప్రజాస్వామ్య శక్తుల బలమేమిటో దేశ ప్రజలు నిరూపించారు. ఇటువంటి లక్షణాలు ఏ దేశానికైనా గొప్ప శక్తిగా

## ఎమర్జెన్సీ కాలంలో రాజ్యాంగ సవరణలు

*అత్యవసర పరిస్థితి సమయంలో రాజ్యాంగానికి అనేక సవరణలు చేశారు. వీటిని ఒకసారి పరిశీలిస్తే- ఓ "చిన్న రాజ్యాంగం" రచించిన స్థాయిలో మార్పుచేర్పులు చోటుచేసుకున్నాయి. ఏకంగా రాజ్యాంగ పీఠికనే మార్చేశారు... 14వ అధికరణం సవరణ సహా 7 షెడ్యూళ్లను మార్చారు. మొత్తం 40 వేర్వేరు నిబంధనలలో మార్పులతోపాటు కొత్త విభాగాలను, అధికరణాలను కూడా జోడించారు.*

- **38వ సవరణ:** ఎమర్జెన్సీ ప్రకటనపై రాష్ట్రపతి నిర్ణయాన్ని కోర్టులో సవాలు చేయకుండా మినహాయింపు.
- **39వ సవరణ:** లోక్‌సభ స్పీకర్, ప్రధానమంత్రి ఎన్నికలను న్యాయస్థానాల పరిశీలన పరిధి నుంచి తప్పించారు.
- **42వ సవరణ:** కేంద్ర ప్రభుత్వ అధికారాలను మరింత విస్తరించడమే కాకుండా ప్రాథమిక హక్కులకన్నా ఆదేశిక సూత్రాలకు ప్రాధాన్యం కల్పించారు. దీంతో రాజ్యాంగ మౌలిక స్వరూపమే మారిపోయింది.
- **42వ సవరణ:** రాజ్యాంగ సవరణలపై న్యాయస్థానాల సమీక్ష అధికారాన్ని నిషేధించారు.
- ఈ 42వ సవరణలోని ఒక భాగం సుప్రీం కోర్టు అధికారాలను కూడా తగ్గించింది.
- లోక్‌సభ, రాష్ట్ర శాసనసభల పదవీకాలం ఐదేళ్ల నుంచి ఆరేళ్లకు పెంపు.






### లోక్‌సభ ఎన్నికల అనంతరం ఎమర్జెన్సీకి స్వస్తి

- దేశంలో 1977 మార్చి 16-20 మధ్య లోక్‌సభ ఎన్నికలు పూర్తికాగా, మార్చి 21న ఎమర్జెన్సీని తొలగించారు.
- అటుపైన 1978లో 44వ రాజ్యాంగ సవరణ ద్వారా ఎమర్జెన్సీ ప్రకటనకు గల కారణాలలో "అంతర్గత అలజడి" పదాన్ని తొలగించి, "సాయుధ తిరుగుబాటు" అని చేర్చారు.
- న్యాయ సమీక్ష అధికార పునరుద్ధరణతో పాటు భవిష్యత్తులో అత్యవసర పరిస్థితి ప్రకటన విషయంలో చట్టపరమైన రక్షణ కల్పించారు.
- ఇక 44వ సవరణ ప్రకారం ఎమర్జెన్సీ సమయంలోనూ రాజ్యాంగంలోని 20, 21 అధికరణాల ద్వారా లభించే ప్రాథమిక హక్కుల రద్దుకు వీల్లేదు.
- దేశ చరిత్రలో తొలిసారి కేంద్ర మంత్రిమండలి లిఖితపూర్వక సిఫారసు చేస్తేనే రాష్ట్రపతి ఎమర్జెన్సీ ప్రకటించాలనే నిబంధనను ప్రవేశపెట్టారు.
- ఎమర్జెన్సీ కాలాన్ని ఒకసారి పొడిగించాల్సి వస్తే, అది 6 నెలలకు మించరాదనే నిబంధన చేర్చారు.

నిలుస్తాయి కాబట్టి, ప్రజల బలాన్ని సదా గుర్తించాల్సిందే. ఎన్నికల ప్రక్రియ ద్వారా ప్రజాస్వామ్యాన్ని అమితంగా ప్రేమించే ప్రజలు తమ పోరాట తీవ్రతను స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యం వారి జీవితాలతో ఎంతగా పెనవేసుకుపోయిందో దీన్నిబట్టి అర్థం చేసుకోవచ్చు. ప్రతి పౌరుడి నరనరాల్లోనూ ప్రవహించే ఈ ప్రజాస్వామ్య స్ఫూర్తి భారత్‌కు లభించిన ఓ శాశ్వత వారసత్వం. 'ఎమర్జెన్సీ' విధించిన రోజును గుర్తు చేసుకోవడంతో పాటు దానిపై వెల్లువెత్తిన పోరాట వారసత్వాన్ని మరింత బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఎంతటిదో మనకు స్పష్టమవుతుంది.

గడచిన 12 ఏళ్లుగా 'రాజ్యాంగ దినోత్సవం' నిర్వహణ దేశవ్యాప్తంగా ప్రజల్లో కొత్త చైతన్యం తెచ్చింది. కేంద్ర ప్రభుత్వం నేడు ప్రజల రాజ్యాంగబద్ధ హక్కులకు భరోసా ఇస్తోంది.... ఇది ఒకనాడు కలలోనైనా ఊహించలేని వాస్తవం.

నేడు ఎవరైనా వార్తాపత్రికలలో వ్యాసాలు రాయవచ్చు.. సామాజిక మాధ్యమాల్లో అభిప్రాయాలను పంచుకోవచ్చు.. స్వేచ్ఛగా మాట్లాడవచ్చు.. చివరికి ప్రభుత్వంపై భిన్నాభిప్రాయాలనూ వెలిబుచ్చవచ్చు. పౌరులకు

12వ రాజ్యాంగ దినోత్సవం ప్రత్యేకం

ముఖపత్ర కథనం

## నవతరం చట్టాలు
## న్యాయం నేడు భారతీయ దృక్పథంతో సత్వరంగా.. సరళంగా లభ్యం

- **భారతీయ న్యాయ సంహిత (ఐపీసీకి స్వస్తి):** ఇందులో 358 సెక్షన్లు (గతంలో 511) ఉన్నాయి... 20 రకాల కొత్త నేరాల జోడింపు... 23 నేరాలకు కనీస శిక్ష తప్పనిసరి.. 6 రకాల నేరాలకు 'సామాజిక సేవ' శిక్షగా విధించే వెసులుబాటు.
- **భారతీయ నాగరిక్ సురక్ష సంహిత (సీఆర్‌పీసీకి స్వస్తి):** ఈ చట్టంలో 9 కొత్త సెక్షన్లు (లోగడ 484) జోడించి 531కి పెంచారు.
- **భారతీయ సాక్ష్య అధినియం (సాక్ష్యాల చట్టం రద్దు):** ఇందులో ఇప్పుడు 170 సెక్షన్లు (గతంలో 167) ఉన్నాయి.
- 'రాజద్రోహం' సంబంధిత పాత చట్టం స్థానంలో 'దేశ ద్రోహం' నిబంధన చేర్చడంతో– ప్రభుత్వం మీద విమర్శ ఇకపై నేరం కాదు.. కాబట్టి, భావప్రకటన స్వేచ్ఛ మరింత బలపడింది.

**ఈ చట్టాల రూపకల్పన క్రమంలో హోం శాఖ మంత్రి అమిత్ షా 158 సమావేశాల నిర్వహణ ద్వారా మొత్తం**

**3,200**

**సూచనలు, సలహాలను స్వీకరించారు.**




**"మన రాజ్యాంగ స్ఫూర్తిని కాలరాచిన తీరును, పార్లమెంటు గొంతు నొక్కిన విధానాన్ని, న్యాయవ్యవస్థపై పట్టు సాధించేందుకు చేసిన ప్రయత్నాలను ఏ భారతీయుడూ మరువలేడు. ఈ ద్వంద్వ ప్రమాణాలకు 42వ రాజ్యాంగ సవరణ ఒక తిరుగులేని ఉదాహరణ. పేదలు, అణగారిన వర్గాలు, దళితులు ప్రత్యేక లక్ష్యంగా మారారు. ఇది వారి ఆత్మగౌరవాన్ని కూడా దెబ్బతీసే దాడి."**

*– నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి*

ఇంతటి శక్తి ఎక్కడి నుంచి వచ్చింది? నిజానికి, ప్రస్తుత దేశ నాయకత్వం 'ఎమర్జెన్సీ' కాలాన్ని ప్రత్యక్షంగా చూసింది. ఆ సమయంలో ప్రజలు అనుభవించిన వేదనను లోతుగా అర్థం చేసుకుంది. కాబట్టే, నాటి అణచివేత పరిస్థితుల్లోనూ ధైర్యంగా గళమెత్తిన ఆ వ్యక్తుల నుంచే ఈ శక్తి ఉద్భవించింది.

ఈ కారణంగానే రాజ్యాంగం అమలులోకి వచ్చి 60 ఏళ్లు పూర్తయిన సందర్భంగా నరేంద్ర మోదీ గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నపుడు 'రాజ్యాంగ గౌరవ యాత్ర'ను నిర్వహించారు. ఆ తర్వాత ప్రధాన మంత్రిగా బాధ్యతలు చేపట్టాక నవంబరు 26వ తేదీని 'రాజ్యాంగ దినోత్సవం'గా ప్రకటించారు.

### "దేశ ప్రజలమైన మేము" - ఓ పిలుపు.. ప్రతిన.. దృఢ విశ్వాసం

సుప్రీంకోర్టు ప్రాంగణంలో నిర్వహించిన రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమంలో ప్రధాన మంత్రి మోదీ మాట్లాడుతూ– రాజ్యాంగ పీఠికలోని తొలి మూడు పదాలు– 'దేశ ప్రజలమైన మేము' అనేవి 'ఒక పిలుపు.. ఒక ప్రతిన.. ఒక దృఢ విశ్వాసానికి ప్రతీక'లని పేర్కొన్నారు. ఈ స్ఫూర్తితోనే 1949లో రాజ్యాంగానికి ఆమోద ముద్ర పడిన చారిత్రక ఘట్టాన్ని, దేశ ప్రగతిలో రాజ్యాంగం పోషించిన చిరస్మరణీయ పాత్రను గుర్తుచేస్తూ 2025 నవంబరు 26న ప్రధాన మంత్రి దేశ ప్రజలకు ఒక లేఖ రాశారు. సామాజిక మాధ్యమం వేదికగా అందులో రాజ్యాంగ రూపకర్తలకు నివాళి అర్పించారు. మానవాళి గౌరవానికి, సమానత్వానికి, స్వేచ్ఛకు ఈ వేదుక అత్యంత ప్రాధాన్యమిస్తుందని ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా ఈ రాజ్యాంగ దినోత్సవానికి ప్రత్యేక ప్రాముఖ్యం ఉందన్నారు.

ఎందుకంటే– ఇది ఈ ఏడాది సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్, భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి సహా 'వందేమాతరం' గీతానికి 150 ఏళ్లు

నిండటం, గురు తేగ్ బహదూర్ అమరత్వానికి 350 ఏళ్లు పూర్తయిన సందర్భంతో ముడిపడుతూ వచ్చింది. తద్వారా ఐక్యత, త్యాగం, దేశభక్తి, ధర్మ పరిరక్షణ అనే నాలుగు గొప్ప వారసత్వాల కలయికగా నిలుస్తోంది.

ప్రస్తుత 12వ రాజ్యాంగ దినోత్సవం నేపథ్యంలో ఈ సంస్మరణ మరింత ప్రాముఖ్యం సంతరించుకుంది. ఆ చారిత్రక స్మృతుల కొనసాగింపునకు ఈ ఏడాది కూడా ఒక నిదర్శనంగా నిలుస్తుంది. ఎమర్జెన్సీ చీకటి రోజులకు 2025లో 50 ఏళ్లు పూర్తయిన నేపథ్యంలో దేశం వాటిని మరువలేని, మరువరాని సమయమిది. భారత ప్రజాస్వామ్యానికి 1975 జూన్ 25వ తేదీ అంటిన ఆ కళంకాన్ని నవతరం ఎప్పటికీ మరచిపోదని ప్రధాన మంత్రి స్పష్టం చేశారు. అలాగే, దేశం సగర్వ సంకల్పంతో రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్య సంప్రదాయాలను కాపాడుకుంటుందని పేర్కొన్నారు.

### భావ ప్రకటన స్వేచ్ఛకు నవోత్తేజం

మూల స్ఫూర్తి కొనసాగింపు, హక్కులు-విధుల పరిరక్షణకు ఒక రాజ్యాంగం ఎంతగా తోడ్పడగలదన్నదే దానికి అంతిమ పరీక్ష. దురదృష్టవశాత్తూ తొలి రాజ్యాంగ సవరణే భావ ప్రకటన స్వేచ్ఛకు అడ్డుగోడలు కట్టింది. అంతేకాకుండా స్వతంత్ర భారతంలోనూ దశాబ్దాల పాటు బ్రిటిష్ వలస పాలన అవశేషమైన రాజద్రోహ చట్టం కొనసాగింది. ఆనాడు ఇదే చట్టంలో భాగంగా మహాత్మాగాంధీ, బాల గంగాధర్ తిలక్, వీర్ సావర్కర్ తదితరులు ఏళ్ల తరబడి జైలు జీవితం గడిపారు. అయితే, భారతీయ న్యాయ సంహిత ద్వారా 'రాజద్రోహం' నిబంధనను కేంద్ర ప్రభుత్వం 'దేశద్రోహం'గా సవరించింది. తద్వారా ప్రభుత్వంపై విమర్శను నేరరహితం చేస్తూ, దేశ వ్యతిరేక చర్యలకు మాత్రం అత్యంత కఠిన శిక్షను కొనసాగించింది.

మొత్తం మీద "భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్య అధినియం" ద్వారా నేర విచారణ న్యాయవ్యవస్థ 19వ శతాబ్దపు సంకెళ్ల నుంచి విముక్తమై నేరుగా 21వ శతాబ్దంలో ప్రవేశించింది. ఈ చట్టాల రూపకల్పన క్రమంలో కేంద్ర హోం మంత్రిత్వ శాఖ 2019 నుంచి విస్తృత సంప్రదింపులు చేపట్టగా 3,200 సూచనలు, సలహాలు అందాయి. ఈ అభిప్రాయ సేకరణ దిశగా కేంద్ర హోం మంత్రి స్వయంగా 158 సమావేశాలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో కొత్త చట్టాల ద్వారా ప్రభుత్వం స్వల్ప లేదా తొలిసారి నేరాలపై దోషులను జైలుకు పంపే బదులు 'సామాజిక సేవ'ను శిక్షగా విధించడం, నిర్దిష్ట వ్యవధిలో న్యాయ ప్రదానం దిశగా సాంకేతిక పరిజ్ఞాన వినియోగం, దేశవ్యాప్తంగా ఏకరూప న్యాయ వ్యవస్థ ఏర్పాటు వంటి సంస్కరణలు తెచ్చింది. ప్రతి పౌరునికీ సమాన న్యాయంపై రాజ్యాంగ మూల స్ఫూర్తిని సాకారం చేస్తూ నిర్దిష్ట చర్యలు చేపట్టింది.

### సమానత్వ సూత్రం: చిట్టచివరి వ్యక్తి దాకా అందరికీ ప్రగతి ఫలాలు

అందరికీ సమాన అవకాశాల కల్పన ద్వారా సామాజిక న్యాయం

12వ రాజ్యాంగ దినోత్సవం ప్రత్యేకం

ముఖపత్ర కథనం

## ఒకే రాజ్యాంగం
## జమ్ము, కశ్మీర్ నుంచి కన్యాకుమారి దాకా...



### ఆర్టికల్ 370 రద్దు

కశ్మీర్‌లో ఆర్టికల్ 370ని కేంద్ర ప్రభుత్వం 2019 ఆగస్టులో పూర్తిగా రద్దు చేసింది. దీంతో ఈ ప్రాంతంలో భారత రాజ్యాంగం పూర్తిస్థాయిలో అమలులోకి వచ్చింది.

### ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్ (103వ సవరణ)

ఆర్థికంగా వెనుకబడిన వర్గాల (ఈడబ్ల్యూఎస్)కు సార్వత్రిక కేటగిరీలో 10 శాతం రిజర్వేషన్‌ను ప్రభుత్వం ప్రకటించగా, సుప్రీంకోర్టు కూడా సమర్థించింది.



### ఓబీసీ కమిషన్‌కు రాజ్యాంగ హోదా (102వ సవరణ)

సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన తరగతుల హక్కులకు రాజ్యాంగ రక్షణ కల్పిస్తూ, వెనుకబడిన తరగతుల జాతీయ కమిషన్‌కు పూర్తిస్థాయి రాజ్యాంగ హోదా లభించింది. ఈ మేరకు 105వ రాజ్యాంగ సవరణ ద్వారా రాష్ట్రాలు కూడా తమ సొంత 'ఓబీసీ' జాబితాలను నిర్వహించుకునే అధికారం పొందాయి.

12వ రాజ్యాంగ దినోత్సవం ప్రత్యేకం

ముఖపత్ర కథనం

# సుపరిపాలనకు మూలస్తంభాలు

## రాజ్యాంగ స్ఫూర్తిని ప్రతిబింబించే పథకాలు

### జన్ ధన్ యోజన



- ఈ ఏడాది జూన్ నాటికి **59** కోట్లు దాటిన బ్యాంకు ఖాతాల సంఖ్య.
- డిపాజిట్లు **₹3** లక్షల కోట్లకు పైగానే.
- నేటిదాకా దాదాపు **₹54** లక్షల కోట్ల నగదు బదిలీ.

### ఆయుష్మాన్ భారత్




- నమోదైన లబ్ధిదారుల సంఖ్య **47** కోట్లకు పైగానే.
- జాబితాలోని ఆసుపత్రుల సంఖ్య **33,000+** కు పైగానే.
- దేశంలో 70 ఏళ్లు దాటిన వారికి **93** లక్షలకు పైగా 'ఆయుష్మాన్ వయో వందన' కార్డులు జారీ.

### జల్ జీవన్ మిషన్



- లోగడ గ్రామీణ కుటుంబాలలో కేవలం **17** శాతానికి మాత్రమే కొళాయి కనెక్షన్లు.
- అయితే, 2026 అక్టోబరు 15 నాటికి **82.56%** శాతానికి (15.98 కోట్ల కుటుంబాల) కనెక్షన్ల విస్తరణ.
- ప్రస్తుతం దీన్ని 2028 వరకు (జల్ జీవన్ మిషన్ 2.0గా) పొడిగించారు.

### పీఎం ఆవాస్ యోజన

प्रधान मंत्री आवास योजना-ग्रामीण
Pradhan Mantri Awaas Yojana-Gramin

- దేశవ్యాప్తంగా (2026 ఆగస్టు నాటికి) **12.5** కోట్లకు పైగా పట్టణ గృహాల మంజూరు.
- మంజూరైన 3.91 కోట్ల గృహాలలో **3.12** కోట్ల ఇళ్ల నిర్మాణం పూర్తి.
- గృహ నిర్మాణ లక్ష్యం 2029 నాటికి 4.95 కోట్లు.

### పీఎం కిసాన్ సమ్మాన్ నిధి




- ఈ పథకంలో భాగంగా (2026 అక్టోబరులో) 24వ విడతగా మొత్తం **₹4.65** లక్షల కోట్లు పంపిణీ.
- దేశవ్యాప్తంగా **9.44** కోట్ల రైతు కుటుంబాలకు లబ్ధి..

### నారీశక్తి వందన్ అధినియమ్

- లోక్‌సభ, రాష్ట్ర శాసనసభలలో మహిళలకు **33%** రిజర్వేషన్.

### జీఎస్‌టీ సంస్కరణలు - 2025




- పన్ను శ్లాబులు (5, 18 శాతం) రెండు ప్రధాన స్థాయిలకు సరళీకరణ.
- నమోదిత పన్ను చెల్లింపుదారుల సంఖ్య **1.65** కోట్లకు పైగానే.
- గత ఆర్థిక సంవత్సరం (2025-26) పన్ను వసూళ్లు **₹22.27** లక్షల కోట్లు.

సాధించగల భారతదేశాన్ని రాజ్యాంగ ప్రధాన రూపకర్త డాక్టర్ అంబేద్కర్ ఆకాంక్షించారు. ఈ దిశగా "అణగారిన వర్గాలకు ప్రాధాన్యం" సూత్రాన్ని కేంద్ర ప్రభుత్వం ఇటీవల అనుసరిస్తోంది. దశాబ్దాలుగా ప్రభుత్వ పథకాలకు దూరమైన వారిని గుర్తించి, వారికి చేరువయ్యేలా చొరవ చూపడాన్ని గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. వివిధ అధ్యయనాల ప్రకారం– కేంద్ర సంక్షేమ పథకాల వల్ల గడచిన దశాబ్దంలో 25 కోట్ల మందికి పైగా ప్రజలు బహుముఖ పేదరికం నుంచి విముక్తులయ్యారు.

ప్రజా సంక్షేమం వైపు ఈ ప్రస్థానాన్ని అనేక ప్రభుత్వ పథకాలు రుజువు చేస్తున్నాయి. ప్రతి పథకానికీ సంబంధించిన తాజా గణాంకాలు ఈ కృషి వేగాన్ని, ప్రగతిని వెల్లడిస్తున్నాయి. 'ప్రధానమంత్రి జన్ ధన్ యోజన'లో భాగంగా ఇప్పటిదాకా 59 కోట్లకు పైగా బ్యాంకు ఖాతాలు ప్రారంభం కాగా, వీటిలో ₹3 లక్షల కోట్లకు పైగా డిపాజిట్లు ఉన్నాయి. 'జన్ ధన్, ఆధార్, మొబైల్' త్రయం ద్వారా 2026 అక్టోబరు 15 నాటికి ప్రత్యక్ష లబ్ధి బదిలీ కింద 320కి పైగా పథకాల ద్వారా దాదాపు ₹53.80 లక్షల కోట్లు నేరుగా పౌరుల బ్యాంకు ఖాతాల్లో జమయ్యాయి. తద్వారా ప్రభుత్వం ₹5 లక్షల కోట్ల దాకా ప్రజాధనాన్ని దళారులపాలు కాకుండా నిరోధించగలిగింది.

'ఆయుష్మాన్ భారత్–ప్రధానమంత్రి జన ఆరోగ్య యోజన'లో భాగంగా ప్రస్తుతం 47 కోట్ల మందికి పైగా ప్రజలు నమోదు చేసుకున్నారు. దేశవ్యాప్తంగా (17,685 ప్రభుత్వ, 15,380 ప్రైవేట్) 33,000కు పైగా

# విస్మృత చరిత్ర పునరుద్ధరణ

**“సేవను పవిత్ర కర్తవ్యంగా పరిగణించే ప్రజా ప్రతినిధి ఎవరైనా ప్రజా సంక్షేమం కోసం నిర్విరామంగా శ్రమిస్తారు. సుపరిపాలన ద్వారా వారి భద్రత, శ్రేయస్సును పరిరక్షించడమే కాకుండా సమాజ ప్రగతికి అంకితమవుతారు. అటువంటి వ్యక్తులు వినమ్రత, క్రమశిక్షణ, అభివృద్ధిపై నిబద్ధతతో ప్రజల నమ్మకాన్ని, గౌరవాన్ని, గుర్తింపును మాత్రమేగాక వారి ఆశీస్సులు కూడా పొందుతారన్నది వాస్తవం.”**

*– నరేంద్ర మోదీ, ప్రధాన మంత్రి*

ఆసుపత్రులు ఈ పథకంలో భాగస్వాములుగా ఉన్నాయి. మరోవైపు 70 ఏళ్ల పైబడిన వృద్ధులకు 93 లక్షలకు పైగా ‘ఆయుష్మాన్ వయో వందన’ కార్డులు జారీ అయ్యాయి. జల్ జీవన్ మిషన్ ద్వారా 2026 అక్టోబరు 15 నాటికి దేశంలోని 19.35 కోట్ల గ్రామీణ కుటుంబాలకుగాను 15.98 కోట్ల (82.56 శాతం) ఇళ్లకు కొళాయి ద్వారా నీటి సరఫరా అందుబాటులోకి వచ్చింది. ఈ పథకం 2019లో మొదలయ్యే నాటికి కేవలం 17 శాతం కుటుంబాలకే కొళాయి కనెక్షన్ ఉండేది. ఈ నేపథ్యంలో వంద శాతం లక్ష్య సాధన దిశగా కేంద్ర మంత్రిమండలి 2026 మార్చిలో ‘జల్ జీవన్ మిషన్ 2.0’కు ఆమోద ముద్ర వేయడంతో ఇది 2028 దాకా అమలు కానుంది. ‘ప్రధానమంత్రి ఆవాస్ యోజన–పట్టణ’ పథకంలో భాగంగా 2026 ఆగస్టు నాటికి 1.25 కోట్ల ఇళ్లకు అనుమతి మంజూరైంది. అలాగే, గ్రామీణ విభాగంలో భాగంగా తొలి రెండు దశల్లో మంజూరైన 3.91 కోట్ల ఇళ్లకుగాను 3.12 కోట్ల ఇళ్ల నిర్మాణం పూర్తయింది. మరోవైపు 2029 నాటికి 4.95 కోట్ల ఇళ్ల నిర్మాణ లక్ష్యం దిశగా పనులు వేగంగా సాగుతున్నాయి. ఇక 2026 అక్టోబరు ‘పీఎం కిసాన్ సమ్మాన్ నిధి’ పథకంలో భాగంగా 24వ విడత నిధుల విడుదలతో (2.18 కోట్ల మందికి పైగా మహిళలు సహా) 9.44 కోట్ల రైతు కుటుంబాల బ్యాంకు ఖాతాలకు ఇప్పటిదాకా ₹4.65 లక్షల కోట్లకు పైగా నగదు బదిలీ అయింది.

దేశంలోని మహిళలకు లోక్‌సభ, రాష్ట్ర శాసనసభలలో 33 శాతం రిజర్వేషన్ కల్పించే ‘నారీశక్తి వందన్ అధినియం’ చట్టరూపం దాల్చడంతో వారిని గౌరవించే దిశగా ఓ కీలక ఘట్టం నమోదైంది.



- **సెంగోల్:** కొత్త పార్లమెంటు సౌధంలోని లోక్‌సభ ఛాంబర్‌లో ప్రతిష్టించిన ఈ చిహ్నం అధికార బదిలీకి, కర్తవ్య పథానికి ప్రాచీన ప్రతీక.

- **‘రాజ్యాంగ వధ దినం - జూన్ 25:** ఎమర్జెన్సీ కాలం నాటి అకృత్యాల సంస్మరణ దినం.

- **‘విభజన విషాద సంస్మరణ దినం’- ఆగస్టు 14:** దేశ విభజన నాటి అమరులు, బాధితులకు నివాళి అర్పించే రోజు.

- **ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్:** ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు 103వ రాజ్యాంగ సవరణ ద్వారా 10 శాతం రిజర్వేషన్.

- **శ్రీరామ మందిరం:** అయోధ్యలో 2024 జనవరి 22న రామ్ లల్లా ప్రాణ ప్రతిష్ఠ.



- **పద్మ అవార్డులు:** సామాన్య పౌరుల విజయాలను గుర్తించి గౌరవించే ‘ప్రజా పద్మ పురస్కారం.’



12వ రాజ్యాంగ దినోత్సవం ప్రత్యేకం

ముఖపత్ర కథనం

## ఒకే దేశం - ఒకే ఎన్నిక

- పూర్వ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ అధ్యక్షతన 2023 సెప్టెంబరు 2న ఉన్నత స్థాయి కమిటీ ఏర్పాటు.
- దేశంలో 1951, 1967 మధ్య ఏకకాలంలో ఇలాంటి ఎన్నికలను నిర్వహించారు.
- ఉన్నత స్థాయి కమిటీ 2024లో నివేదికను సమర్పించిన దరిమిలా 'రాజ్యాంగ (129వ సవరణ) బిల్లు-2024'తోపాటు 'కేంద్రపాలిత ప్రాంత చట్టాల (సవరణ) బిల్లు'లకు కేంద్ర మంత్రిమండలి ఆమోదం తెలిపింది.
- ప్రస్తుత స్థితి: ఈ రెండు బిల్లులూ ఇప్పుడు పార్లమెంటు సభ్యుడు పి.పి.చౌదరి నేతృత్వంలోని 41 మంది సభ్యుల సంయుక్త సభా సంఘం (జేపీసీ) పరిశీలనలో ఉన్నాయి. ఈ కమిటీ 2026 శీతాకాల సమావేశాల నాటికి నివేదిక సమర్పించే అవకాశం ఉంది.
- జేపీసీ అంచనా ప్రకారం- జమిలి ఎన్నికలవల్ల దాదాపు ₹7 లక్షల కోట్ల దాకా ఆదా కావడమే కాకుండా స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ) 1.6 శాతం దాకా పెరగవచ్చు.
- అన్ని రకాల ఎన్నికల కోసం ఒకే విధమైన, సమగ్ర ఓటర్ల జాబితా రూపకల్పనపై ప్రతిపాదన పరిశీలనలో ఉంది.

**ప్రతిపాదిత నమూనా**

తొలి దశలో లోక్‌సభ, శాసనసభలకు ఏకకాలంలో ఎన్నికల నిర్వహణ.. అటుపైన 100 రోజుల్లోగా రెండో దశలో స్థానిక సంస్థల ఎన్నికలు.



**మన రాజ్యాంగంలో పొందుపరిచిన సూత్రాల బలోపేతం సహా 'వికసిత భారత్' స్వప్న సాకారం దిశగా సమష్టి కృషికి మేం నిబద్ధతతో ఉన్నాం. తదనుగుణంగా ప్రగతి పథంలో సమున్నత శిఖరారోహణ ద్వారా పేదలు, అణగారిన వర్గాల ఆకాంక్షలను నెరవేర్చుదాం.**

*– నరేంద్ర మోదీ, ప్రధాన మంత్రి*

### ఆర్థిక ప్రజాస్వామ్యం: ప్రతి పౌరుడికీ రాజ్యాంగబద్ధ న్యాయ సూత్రం వర్తింపు

రాజ్యాంగ నిర్దేశిత సమానత్వ సూత్రం సామాజిక రంగానికి మాత్రమే కాకుండా ఆర్థిక జీవనానికీ విస్తరించింది. ఈ మేరకు 2025 సెప్టెంబరులో భావితరం జీఎస్‌టీ సంస్కరణల ద్వారా విధాన సరళీకరణతో పన్ను విధింపును రెండు (5, 18 శాతం) ప్రధాన శ్లాబులుగా మార్చారు. సబ్బు, టూత్‌పేస్ట్, రోటీ వంటి నిత్యావసర వస్తువులపై పన్నును 5 శాతం లేదా సున్నా స్థాయికి తగ్గించారు. ప్రాణరక్షక ఔషధాలపై పన్ను కూడా సున్నా లేదా 5 శాతానికి తగ్గింది. అంతేకాకుండా ట్రాక్టర్లు, హార్వెస్టర్లు, రోటావేటర్లు సహా వివిధ వ్యవసాయ ఉపకరణాలపై పన్నును 5 శాతంగా నిర్ణయించారు. ఇది రైతుల పాలిట ఒక వరమేనని కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి అభివర్ణించారు. మరోవైపు హస్తకళా ఉత్పత్తులపై జీఎస్‌టీని 12 నుంచి 5 శాతానికి తగ్గించడంతో శిల్పాలు, చిత్రలేఖనాలు, ఎంబ్రాయిడరీ పనులు, హ్యాండ్‌బ్యాగ్‌లు తదితరాలను తయారుచేసే కళాకారులకు ఎంతో ఊరట లభించింది. అదేవిధంగా బొమ్మలు, క్రీడా సామాగ్రిపై పన్ను 12 నుంచి 5 శాతానికి తగ్గించడంతో బాలల మేధో వికాసానికి అవసరమైన ఉత్పత్తులను రూపొందించే సూక్ష్మ-చిన్న- మధ్యతరహా పరిశ్రమలకు ప్రోత్సాహం లభించింది. ఈ సంస్కరణలతో దేశవ్యాప్తంగా జీఎస్‌టీ కింద నమోదైన 1.65 కోట్ల మంది పన్ను చెల్లింపుదారులకు ప్రత్యక్ష ప్రయోజనం కలిగింది. ఈ పెరుగుదల 2017లో నమోదైన 66.5 లక్షల మందితో పోలిస్తే గణనీయం. పన్ను వసూళ్లు కూడా ఎప్పటికప్పుడు కొత్త రికార్డులు సృష్టిస్తున్నాయి. ఈ మేరకు 2021–22లో రమారమి ₹13.76 లక్షల కోట్లుగా ఉన్న వసూళ్లు 2025–26 కల్లా ₹22.27 లక్షల కోట్ల స్థాయికి చేరాయి. ఈ ధోరణి 2026–27లోనూ కొనసాగుతూ ఒక్క ఏప్రిల్, మే నెలల్లోనే జీఎస్‌టీ వసూళ్లు దాదాపు ₹4.37 లక్షల కోట్లకు పెరిగాయి.

ఆదాయ వృద్ధికి సరళీకృత పన్ను విధానం సమర్థంగా దోహదం చేస్తున్నందున మరిన్ని వ్యాపార సంస్థలు అధికారిక పన్ను పరిధిలోకి రావడాన్ని ఈ పరిణామం స్పష్టం చేస్తోంది.

స్వావలంబన, స్వదేశీ ఉత్పత్తులపై దృష్టి సారించే ఈ స్ఫూర్తి 'స్థానికం

కోసం నినాదం'తో ఒక ప్రజా ఉద్యమంగా మారింది. ప్రధానమంత్రి తన తొలి 'మన్ కీ బాత్' కార్యక్రమంలో ఈ నినాదంతో స్థానిక ఉత్పత్తులను ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. దీని ఫలితాలు ఇప్పుడు బొమ్మల తయారీ రంగం వంటి విభాగాల్లో స్పష్టమవున్నాయి. ఈ మేరకు కీలక బొమ్మల విభాగాల ఎగుమతులలో 2025-26కుగాను భారత్ 152 మిలియన్ డాలర్ల వాణిజ్య మిగులును సాధించింది. అంతకుముందు 2017-18 నాటి వాణిజ్య లోటును అధిగమిస్తూ పరిస్థితి గణనీయంగా మెరుగుపడింది. 'ఒకే జిల్లా - ఒకే ఉత్పత్తి' పథకం (ఓడీఓపీ) ద్వారా ప్రతి జిల్లాకూ మార్కెట్లో ప్రత్యేక గుర్తింపు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేసింది. దీని విలువ ప్రస్తుతం ₹1.71 లక్షల కోట్లకు చేరుకుంది. ఇక 'మార్జిన్ మనీ స్కీమ్' కింద ₹6,000 కోట్ల విలువైన ప్రాజెక్టులను ఆమోదించడంతోపాటు 1.25 కోట్ల మందికి పైగా ఓడీఓపీ కళాకారులకు శిక్షణ సహా ఆధునిక పరికరాలు పంపిణీ చేశారు. హస్తకళల రంగంలో 'జాతీయ హస్తకళల అభివృద్ధి కార్యక్రమం' కింద ₹837 కోట్లతో 2,325 ప్రాజెక్టులు-కార్యక్రమాలను ప్రారంభించారు. వీటి ద్వారా 66,000 మందికి పైగా కళాకారులకు ప్రత్యక్ష ప్రయోజనం సమకూరింది. దేశవ్యాప్తంగా 35 లక్షల మందికి పైగా ఉపాధి పొందుతున్న చేనేత రంగంలో 70 శాతానికి పైగా మహిళలే. రాజ్యాంగ నిర్దేశిత లక్ష్యానికి ఇది తిరుగులేని ఉదాహరణ. ప్రతి వ్యక్తికీ గౌరవప్రదమైన ఉపాధి కల్పన, ప్రతి కళాకారుడి నైపుణ్యానికి తగిన ప్రతిఫలం సమకూర్చడంపై రాజ్యాంగ స్ఫూర్తిని ఇది ప్రతిబింబిస్తుంది.


దేశీయీకరణకు సంబంధించి రక్షణ రంగంలోనూ ఇలాంటి పురోగమన గాథను మనం గమనించవచ్చు. భారత రక్షణ ఎగుమతులు 2013-14లో ₹686 కోట్లు కాగా, 2025-26 నాటికి ₹38,424 కోట్లకు (56 రెట్ల వృద్ధి) పెరిగాయి. ఐదు 'సానుకూల దేశీయీకరణ జాబితాల' ద్వారా 5,500కు పైగా రక్షణ పరికరాలను గుర్తించారు. వీటిలో 3,000కు పైగా పరికరాలను 2025 ఫిబ్రవరి నాటికి దేశీయంగానే తయారు చేశారు. ఈ మేరకు 'ఎల్‌సీఏ తేజస్', అర్జున్ ట్యాంకులు, ఫిరంగులు, అసాల్ట్ రైఫిళ్లు, యుద్ధనౌకలు, సోనార్ వ్యవస్థలు, తేలికపాటి యుద్ధ హెలికాప్టర్లు, స్వదేశీ రాడార్లు వగైరా నేడు భారత వ్యూహాత్మక స్వయం సమృద్ధికి చిహ్నాలుగా మారాయి. 'ఉత్పత్తి సంధానిత ప్రోత్సాహక పథకాల' (పీఎల్ఐ) కింద 2026 మార్చి నాటికి ₹2.40 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. దీంతోపాటు ₹15.2 లక్షల కోట్లకు పైగా విలువైన ఎగుమతులకు మార్గం సుగమం కాగా, 14 లక్షలకు పైగా ప్రత్యక్ష-పరోక్ష ఉపాధి అవకాశాలు అందివచ్చాయి. అటు విధానపరంగా, ఇటు అమలు పరంగా రాజ్యాంగ నిర్దేశిత 'సమాన ఆర్థిక అవకాశాలు' నేడు వాస్తవరూపం దాల్చడాన్ని ఈ పరిణామం రుజువు చేస్తోంది.

## ప్రజాస్వామ్యానికి పుట్టినిల్లుగా ప్రపంచ వేదికపై భారత ప్రాచీన వారసత్వం

ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం మాత్రమేగాక ప్రజాస్వామ్యానికి పుట్టినిల్లుగా భారత్ అంతర్జాతీయ వేదికపై




## రాజ్యాంగ దినోత్సవం (2025–26)తో ముడిపడిన కీలక ఘట్టాలు



- సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ 150వ జయంతి.
- భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి.
- 'వందేమాతరం' గీతానికి 150 ఏళ్లు.
- గురు తేగ్ బహదూర్ 350వ బలిదాన దినం.
- ఎమర్జెన్సీ విధించి 50 ఏళ్లు (1975 జూన్ 25; 1975 – 2025).
- రాజ్యాంగాన్ని ఆమోదించి 75–77 ఏళ్లు (2024–2026).

వెలుగొందుతోంది. భారత ఇతిహాసాలైన 5,000 ఏళ్ల నాటి వేదాలలో 'సభలు-సమితుల' ప్రస్తావన ఉంది. అలాగే మహాభారతం వంటి ప్రాచీన గ్రంథాలలో 'గణాల' ఉనికి కనిపిస్తుంది.

డాక్టర్ అంబేద్కర్ బౌద్ధ సంఘాన్ని భారత పార్లమెంటుతో పోల్చారు.

ముఖపత్ర కథనం



**మానవీయ గౌరవానికి, సమానత్వానికి, స్వేచ్ఛకు మన రాజ్యాంగం అత్యంత ప్రాధాన్యమిస్తుంది. మనకు హక్కులు ప్రసాదించడంతో పాటు పౌరులుగా మన విధులను కూడా గుర్తు చేస్తుంది. ఆ విధులపై నిబద్ధతను చాటుకునేందుకు మనం సదా కృషి చేయాలి. పటిష్ట ప్రజాస్వామ్యానికి ఈ బాధ్యతలే పునాది. రాజ్యాంగ విలువల బలోపేతం దిశగా ఈ నిబద్ధతను మన కార్యాచరణతో పునరుద్ఘాటిద్దాం.**

*- నరేంద్ర మోదీ, ప్రధాన మంత్రి*

అందులో ప్రతిపాదనలు, సభ్యుల కనీస హాజరు, ఓటింగ్ వంటి అంశాల సంబంధిత నియమాలు ఉండేవని ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అంతర్జాతీయ వేదికలపై పదేపదే ప్రస్తావించిన మేరకు భారత ప్రజాస్వామ్యం ఒక వ్యవస్థకు పరిమితం కాదు.. అదొక సాంస్కృతిక జీవన దృక్పథం, ఒక ఉత్కృష్ట భావన, ఒక ప్రాచీన సంప్రదాయం.

భారత ఆర్థిక వ్యవస్థ నేడు శరవేగంగా పురోగమిస్తుండటంతో అంతర్జాతీయంగా దేశ ప్రతిష్ట ఇనుమడిస్తోంది. ఈ తరుణంలో ప్రపంచం భారత్ వైపు ఎంతో ఆశతో చూస్తోంది. ఒకనాడు స్థిరత్వంపై సందేహాలకు నెలవైన ఈ దేశం ఇప్పుడు తన వైవిధ్యంపై గర్విస్తూ, సంపూర్ణ ఉత్సాహంతో ముందడుగు వేస్తోంది. ఈ శాశ్వత సాంస్కృతిక కొనసాగింపును కొత్త పార్లమెంటు సౌధంలో ప్రతిష్ఠించిన పవిత్ర సెంగోల్ రుజువు చేస్తోంది. ప్రతిష్ఠాత్మక చోళ సామ్రాజ్యంలో అధికార బదిలీకి, కర్తవ్యపథ నిర్దేశానికి సెంగోల్ ఒక ప్రతీక. దీన్ని ఇప్పుడు ప్రతి సమావేశం ప్రారంభంలో రాష్ట్రపతి ప్రసంగానికి ముందు పార్లమెంటు భవనంలో ఉంచుతారు. వలస పాలన విముక్తమై స్వతంత్ర దేశంగా ఆవిర్భవించిన భారత్-రాజ్యాంగ అధికార స్వీకరణకు ఇదొక స్మారకంగా ఉంటుంది.

ఎన్నికల సంస్కరణ: 'ఒకే దేశం-ఒకే ఎన్నిక'... దేశంలో ఎక్కడో ఒకచోట తరచూ ఎన్నికల నిర్వహణ వల్ల అభివృద్ధి వేగం మందగిస్తోంది. ఈ పరిస్థితి నివారణ దిశగా కేంద్ర ప్రభుత్వం 'ఒకే దేశం-ఒకే ఎన్నిక' లక్ష్యంతో నిర్దిష్ట చర్యలు చేపట్టింది.

ఈ మేరకు పూర్వ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వాన ఉన్నత స్థాయి కమిటీ ఏర్పాటైంది. వివిధ వర్గాలతో విస్తృత సంప్రదింపుల అనంతరం 2024లో ఈ కమిటీ ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది. దీని ఆధారంగా 'రాజ్యాంగ (129వ సవరణ) బిల్లు-2024', 'కేంద్రపాలిత ప్రాంత చట్టాల (సవరణ) బిల్లు-2024'ను పార్లమెంటులో ప్రవేశపెట్టేందుకు కేంద్ర మంత్రిమండలి ఆమోదం తెలిపింది. అయితే, ఈ రెండు బిల్లులు ప్రస్తుతం పార్లమెంటు సభ్యుడు పి.పి.చౌదరి అధ్యక్షతన గల 41 మంది సభ్యుల సంయుక్త సభా సంఘం (జేపీసీ) పరిశీలనలో ఉన్నాయి. వీటిపై దేశంలోని సంబంధిత వర్గాలతో ఈ సంఘం విస్తృతంగా చర్చించింది. నిర్దేశిత గడువు ప్రకారం ఈ ఏడాది పార్లమెంటు శీతాకాల సమావేశాల నాటికి కమిటీ తన నివేదికను సమర్పించాల్సి ఉంది. కమిటీ అంచనాల ప్రకారం ఏకకాలంలో ఎన్నికల నిర్వహణ ద్వారా కాలక్రమంలో సుమారు ₹7 లక్షల కోట్ల దాకా ఆదా అవుతుంది. దీంతోపాటు స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ) 1.6 శాతం దాకా పెరిగే అవకాశాలున్నాయి. ప్రతిపాదిత విధానం ప్రకారం తొలిదశలో లోక్‌సభ-శాసనసభ ఎన్నికలను ఏకకాలంలో నిర్వహిస్తారు. అటుపైన రెండో దశలో 100 రోజుల్లోగా స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహిస్తారు. ఈ కార్యాచరణ ద్వారా ఎన్నికల ప్రక్రియకు వెచ్చించే వనరులు, సమయం ఆదా కావడం సహా పాలన భారం గణనీయంగా తగ్గుతుందని అంచనా.

### హక్కులు-బాధ్యతల మధ్య అవినాభావ సంబంధం

పౌరులు విశ్వాసంతో నిర్వర్తించే కర్తవ్యాలే హక్కులకు మూలమని మహాత్మాగాంధీ లోగడ వ్యాఖ్యానించారు. గత శతాబ్దపు తొలి దశాబ్దాలలో ప్రపంచం కేవలం హక్కులపైనే దృష్టి సారించినపుడు గాంధీజీ ఒక అడుగు ముందుకేసి, పౌర బాధ్యతలకు ప్రాధాన్యమిచ్చారు. తదనుగుణంగానే మన రాజ్యాంగం హక్కులకు ఎంత ప్రాధాన్యమిస్తున్నదో, కర్తవ్య నిర్వహణకూ అంతే ప్రాముఖ్యం ఇస్తున్నదనే అంశాన్ని ప్రధాన మంత్రి మోదీ నిరంతరం చాటిచెబుతున్నారు. రాజ్యాంగ దినోత్సవం నాడు రాజ్యాంగ పీఠిక సామూహిక పఠనం వెనుకగల ఉద్దేశమిదే. ప్రతి పౌరుడూ.. ముఖ్యంగా యువతరం తమ పౌర బాధ్యతలకు ప్రాధాన్యమిచ్చేలా ప్రోత్సహిస్తూ 'వికసిత భారత్' స్వప్న సాకారంలో తమ వంతు కర్తవ్యం నిర్వర్తించేలా చేయడం కూడా దీని ధ్యేయం.



ఈ దృక్కోణాన్ని ఉపన్యాసాలకు పరిమితం చేయకుండా విధాన రూపకల్పనకూ ఆయన వర్తింపజేశారు. ఇందులో భాగంగా 'ఐగాట్ కర్మయోగి' వేదిక ద్వారా ప్రభుత్వ ఉద్యోగులను వినూత్న రీతిలో సామర్థ్య వికాసం, జవాబుదారీతనం సంస్కృతితో అనుసంధానిస్తున్నారు. అలాగే, స్వచ్ఛ భారత్ మిషన్‌లో భాగంగా దాదాపు 12 కోట్ల మరుగుదొడ్ల నిర్మాణం కూడా పరిశుభ్రతపై పౌర బాధ్యతను ఆచరణాత్మక నిబద్ధతగా మార్చింది. అంతేకాకుండా 'ఏక్ భారత్ – శ్రేష్ఠ భారత్' కార్యక్రమంతో వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల సంస్కృతులు, భాషలు, సంప్రదాయాలపై పరస్పర అవగాహన పెంచే కృషి కొనసాగుతోంది. దేశ ఐక్యత, సమగ్రతలను ఈ కార్యక్రమం బలోపేతం చేస్తోంది. రాజ్యాంగ పీఠిక ప్రబోధిస్తున్న 'దేశ ఐక్యత-సమగ్రత' దృక్కోణానికి విస్తృత కార్యాచరణను ఇది సూచిస్తుంది.

## రాజ్యాంగ స్ఫూర్తికి పునరుజ్జీవం: నవ తరానికి వాగ్దానం

భారతదేశానికి, దాని రాజ్యాంగానికి గల అసమాన శక్తిని గత 12 ఏళ్లుగా ప్రపంచం ప్రత్యక్షంగా చూస్తోంది. ప్రజాస్వామ్యంపై ప్రపంచ చర్చ తరచూ ఏథెన్స్, అమెరికా, ఫ్రాన్స్, మాగ్నా కార్టా చుట్టూ మాత్రమే కేంద్రీకృతమై ఉండేది. ప్రాచీన భారత ప్రజాస్వామ్య సంప్రదాయాలకు అంతగా గుర్తింపు లభించక పోవడాన్ని గుర్తించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మనదైన అద్భుత ప్రజాస్వామ్య వారసత్వానికి పునరుజ్జీవమిచ్చారు. రాజ్యాంగ బద్ధతను ఆయనెంతగా పునరుద్ధరించారంటే– ఇక పాలకులెవరైనా రాజ్యాంగాన్ని మార్చేందుకు సాహసించరు. ఏటా జూన్ 25వ తేదీని 'రాజ్యాంగ వధ దినం'గా పాటించడం దేశ దృఢ సంకల్పానికి నిదర్శనం. ఎమర్జెన్సీ వంటి దురాగతం పునరావృతం కావడాన్ని దేశం ఎన్నటికీ అంగీకరించదు.

ఈ 12వ రాజ్యాంగ దినోత్సవం నిస్సందేహంగా ఏదో ఒక తేదీతో ముడిపడిన వేడుక కాదు.. సామూహిక చైతన్యానికి ఇదొక ప్రతీక. ఈ చైతన్యం వల్ల తన హక్కు సద్వినియోగంలో ప్రతి పౌరుడూ తన అంకితభావాన్ని కర్తవ్య నిర్వహణలోనూ చూపుతాడు. రాజ్యాంగ పరిషత్ సభ్యులు 2 సంవత్సరాల 11 నెలల 18 రోజుల అవిశ్రాంత కృషితో ఈ అద్భుత పత్రాన్ని మనకు అప్పగించారు. భావి తరాలన్నీ దీన్ని అర్థం చేసుకుని, అనుభవాల నుంచి నేర్చుకుంటూ రాజ్యాంగానుగుణంగా జీవించాలన్నది దీని రూపకర్తల ఆకాంక్ష. నేడు దేశం 'వికసిత భారత్' వైపు ముందడుగు వేస్తున్న తరుణంలో 140 కోట్ల మంది పౌరులు ఈ సమష్టి లక్ష్య సాధనలో భాగస్వాములు కావడం వారి బాధ్యత. రాజ్యాంగ స్ఫూర్తిని పునరుజ్జీవింపజేసే ఈ ప్రస్థానానికి వారే సారథులు కావాలి. వాస్తవానికి రాజ్యాంగ దినోత్సవ నిర్వహణలో అసలైన ఉద్దేశమిదే. ●



ప్రధానమంత్రి మోదీ పూర్తి కార్యక్రమం కోసం ఈ 'క్యూఆర్' కోడ్‌ను స్కాన్ చేయండి

ఢిల్లీలో విజయదశమి వేడుకల్లో పాల్గొన్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ

## 'రాముడి నుంచి రాజ్యం'.. 'దైవం నుంచి దేశం'

# రెండు సంకల్పాలూ సాకారం కాగలవు

***విజయదశమి పర్వదినం నాడు నిర్వహించిన రామలీలా ప్రదర్శన జాతీయ సమైక్యత, సామాజిక సామరస్యం సహా శ్రీరాముని ఆదర్శాలను చాటిచెప్పింది. ఈ నేపథ్యంలో అక్టోబరు 20న ఢిల్లీలో నిర్వహించిన ఓ కార్యక్రమానికి హాజరైన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దేశ ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. అయోధ్యలో 'ప్రాణ ప్రతిష్ఠ' సమయాన నిర్దేశించుకున్న 'రాముడి నుంచి రాజ్యం', 'దైవం నుంచి దేశం' సంకల్పాలు రెండూ దేశ ప్రజలందరి సమష్టి కృషితో తప్పక సాకారం కాగలవని ఆయన దృఢ విశ్వాసం వెలిబుచ్చారు.***

శ్రీరాముడిని వేల ఏళ్లుగా మన పూర్వికులు ఆరాధిస్తున్నారు. రాక్షస రాజు రావణుడిని శ్రీరాముడు సంహరించడం ఒక్కటే కాకుండా మానవాళి చరిత్రలో సాటిలేని ఆదర్శాలు ఆయనలో మూర్తిభవించడమే ఈ భక్తికి కారణం. శ్రీరాముడు తన జీవితంలో అనేక కష్టనష్టాలను ఎదుర్కొన్నప్పటికీ, సత్య-ధర్మ మార్గం వీడలేదని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఆయన వ్యక్తిత్వం ఎంత గొప్పదంటే- రాజ్యాధికారం లభించినప్పుడు పొంగిపోలేదు.. అడవులు పట్టాల్సి వస్తే కుంగిపోలేదు. రెండు సందర్భాల్లోనూ ఆయన సమస్థితిని అనుసరించాడు. కఠిన పరిస్థితులు ఎదురైనప్పుడూ ధర్మాన్ని నిలబెట్టి, సత్యాన్ని పరిరక్షించాడు.

స్వీయ సామర్థ్యం గుర్తింపు – వనరులపై విశ్వాసం: ఎంతటి సంక్షోభమైనా లేదా పెనుసవాలైనా ఇతరులపై ఆధారపడరాదన్నదే శ్రీరాముని జీవితం మనకు నేర్పిన గొప్ప పాఠం. ప్రతి ఒక్కరూ స్వీయ సామర్థ్యాన్ని గుర్తించి, వనరులపై విశ్వాసంతో సంకల్పాన్ని శక్తిగా మలచుకుని, కఠిన శ్రమతో పరిష్కారాన్వేషణ చేయాలి. మార్గమధ్యంలో ఎదురయ్యే అడ్డంకులు గమ్యంవైపు మన పయనాన్ని నిరోధించజాలవని శ్రీరాముడు మనకు నేర్పాడు. ప్రజల సమష్టి శక్తిని మేల్కొలిపి, జన భాగస్వామ్యాన్నే తన బలానికి మూలాధారం చేసుకుని, అందుబాటులో






**“దేశవ్యాప్తంగా నిర్వహించే ‘రామలీల’ ప్రదర్శన శ్రీరాముని ఆదర్శాలను సజీవంగా నిలిపే ఒక సంప్రదాయం. అరాచకానికి-అధర్మానికి అంతం పలికి, అసత్యంపై సత్యం విజయం సాధించగలదనే నమ్మకాన్ని ఇది పునరుద్ఘాటిస్తుంది. ఇది కేవలం ఒక పండుగకు పరిమితం కాదు.. భారతదేశ జీవనాడి.”**

*నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి*

### విజయానికి మూల మంత్రం

- స్వశక్తిపై నమ్మకం.
- స్వీయ సామర్థ్యంపై విశ్వాసం.
- వనరుల సద్వినియోగం.
- లక్ష్య సాధనకు దృఢ సంకల్పం.

గల వనరుల సమీకరణతో అసాధ్యాన్ని సుసాధ్యం చేశాడు.

నేడు ‘వికసిత భారత్’, ‘స్వయంసమృద్ధ భారత్’ మన ముందున్న ప్రధాన లక్ష్యాలు. ప్రజల శక్తిని సమీకృతం చేస్తూ వారి ఆకాంక్షలను నెరవేరుస్తూ, ప్రజా సంక్షేమం కోసం మనం సమష్టిగా కృషి చేయాలి. ఈ దిశగా శ్రీరాముడే మనకు స్ఫూర్తిప్రదాత.

### పేదల.. అణగారిన వర్గాల సేవే అత్యంత ప్రధానం

శ్రీరాముడు వనవాస కాలంలో నిషాదరాజును ఆలింగనం చేసుకున్నాడు.. శబరి మాతపైనా ఎంతో గౌరవం ప్రదర్శించాడు. కరుణ, దయ, ప్రేమ, సామరస్యాలకు ఆయన తిరుగులేని ప్రమాణాలు నెలకొల్పాడు. వనవాసం తర్వాత అయోధ్యకు తిరిగి వచ్చి రాజుగా బాధ్యతలు చేపట్టి ‘రామరాజ్యం’ స్థాపించాడు. ఉత్తమ పాలనకు ‘రామరాజ్యం’ నేటికీ ఒక ఆదర్శప్రాయ నమూనాగా పరిగణనలో ఉంది. ‘రామరాజ్యం’ అంటే– వివక్షకు తావులేని పాలన వ్యవస్థ. ఇందులో అందరికీ న్యాయం, సమాన అవకాశాలు అందుబాటులో ఉంటాయి. ‘జనమే జనార్దనులు’గా, ‘పౌరులే దైవం’గా (నాగరిక దేవో భవ) భావించే స్ఫూర్తిని పుణికిపుచ్చుకోవాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఉద్ఘాటించారు. పేదలకు, అణగారిన వర్గాలకు సేవ చేయడమే మనకు అత్యంత ప్రధానాంశం కావాలని స్పష్టం చేశారు.

### విజయదశమి: విజయోత్సవ వేడుక

విజయదశమి పర్వదినం మన విజయానికి ఒక ప్రతీక. శత్రువు ఎంతటి శక్తిమంతుడైనా అంతిమ విజయం సత్యం–మానవత్వానిదేననే నమ్మకాన్ని, ధైర్యాన్ని ఇస్తుందీ పండుగ. ఈ విజయదశమి స్ఫూర్తి భారత మూలతత్వంలో సదా అంతర్భాగం.

### ఐక్యతా స్ఫూర్తితో సమష్టి ప్రస్థానం

దేశ శత్రువులను ఎదుర్కొనడంలో మనమంతా ఐక్యంగా నిలవాలి. దేశ గౌరవాన్ని దెబ్బతీసే, సమాజాన్ని విభజించే విచ్ఛిన్న శక్తులు, మన సంస్కృతిపై ద్వేషం ప్రదర్శించే వారు– వీరే దేశానికి నిజమైన శత్రువులు. కాబట్టి, భరతమాత శత్రువులను గుర్తించి, వారిని మట్టిగరిపించే సంకల్పాన్ని పునరుద్ధరించుకోవాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రతి ఒక్కరికీ పిలుపునిచ్చారు. ‘దేశమే ప్రధానం’ అనే నిబద్ధతతో మనమంతా ఏకతాటిపై నిలవాలని కోరారు. ●

# ప్రధానమంత్రి వికసిత గ్రామ స్వరాజ్ యోజన

## కంటైనర్ తయారీ ప్రోత్సాహక పథకానికి ఆమోదం

***గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, పంచాయతీల సాధికారతపై కేంద్ర ప్రభుత్వం నిబద్ధతతో ఉంది. ఈ లక్ష్య సాధనలో 'వికసిత భారత్' జాతీయ దృక్పథానికి అనుగుణంగా పాలన వ్యవస్థ సమూల రూపాంతరీకరణ దిశగా 'ప్రధానమంత్రి వికసిత గ్రామ స్వరాజ్ యోజన' (పీఎం వీజీఎస్‌వై)కు ప్రభుత్వం ఆమోద ముద్ర వేసింది. దీంతోపాటు 'కంటైనర్ తయారీ ప్రోత్సాహక పథకం', 'ఖేలో ఇండియా' లో భాగంగా క్రీడా పరికరాల తయారీ పథకానికీ ఆమోదం లభించింది. మరోవైపు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు కరువు భత్యం, పింఛనుదారులకు కరువు ఉపశమనం పెంపు సంబంధిత ప్రతిపాదనలకూ ఆమోద ముద్ర పడింది. ఈ పథకం 2026-27 నుంచి 2030-31 వరకు (16వ ఆర్థిక సంఘం కాలపరిమితితో సమానంగా) అమలవుతుంది.***

**నిర్ణయం: కేంద్ర ప్రాయోజిత పథకంగా 2026-27 నుంచి 2030-31 వరకు 'ప్రధానమంత్రి వికసిత గ్రామ స్వరాజ్ యోజన' అమలుకు ఆమోదం.**

**ప్రభావం:** 'వికసిత్ భారత్' జాతీయ లక్ష్యానికి అనుగుణంగా గ్రామీణ పాలన వ్యవస్థకు నవ్య దిశానిర్దేశం కోసం ఈ కేంద్ర ప్రాయోజిత పథకం రూపొందింది.

- ఈ పథకం ద్వారా 2.55 లక్షలకు పైగా పంచాయతీలు, సుమారు 32 లక్షల మంది ఎన్నికైన స్థానిక సంస్థల ప్రతినిధులు, పంచాయతీల అధికారులు, ఇతర భాగస్వాములు నేరుగా లబ్ధి పొందుతారు.
- పంచాయతీల సామర్థ్యం బలోపేతమై ఆర్థిక సంఘం గ్రాంట్లను, ఇతర నిధులను అవి సమర్థంగా వినియోగించుకోగలవు. అంతేకాకుండా స్వీయ వనరుల ద్వారా ఆదాయ సముపార్జనకు, ఆన్‌లైన్ అకౌంటింగ్–ఆడిటింగ్ సహా పారదర్శకత పాటించడానికి వీలు కలుగుతుంది.
- వనరుల పారదర్శక వినియోగాన్ని ఈ పథకం ప్రోత్సహిస్తుంది. స్థానిక అభివృద్ధి ప్రక్రియ లోపాల సవరణకు తోడ్పడుతుంది. జవాబుదారీతనం, స్వయం సమృద్ధి గల పంచాయతీలకు రూపమివ్వడంలో ప్రోత్సాహమిస్తుంది.
- కనీసం కోటి మంది పౌరులకు చేరువై ప్రభుత్వ పథకాలు, జాతీయ కార్యక్రమాలపై మెరుగైన అవగాహన కల్పిస్తారు.
- ఈ పథకం అమలు కోసం ₹7,395.55 కోట్లు కేటాయించాల్సి ఉంటుందని అంచనా.





**ప్రధానమంత్రి వికసిత గ్రామ స్వరాజ్ యోజన'కు మా ప్రభుత్వం ఆమోదం తెలిపింది. స్థానిక వనరులు, సామర్థ్యాలు, సవాళ్లకు అనుగుణంగా ప్రణాళికల రూపకల్పనలో ఇది తోడ్పడుతుంది. ప్రజల భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసి, సుస్థిర ప్రగతి లక్ష్యాల సాధనను వేగిరపరుస్తుంది. -** *నరేంద్ర మోదీ, ప్రధాన మంత్రి.*

**నిర్ణయం: కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు కరువు భత్యం, పెన్షనర్లకు ఉపశమన భత్యం పెంచే ప్రతిపాదనకు ఆమోదం.**

**ప్రభావం:** ఈ నిర్ణయం 2026 జూలై 1 నుంచి అమలులోకి వచ్చినట్లు పరిగణిస్తారు. దీనివల్ల సుమారు 48.54 లక్షల మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, 68.71 లక్షల మంది పెన్షనర్లు లబ్ధి పొందుతారు.

- ద్రవ్యోల్బణం పెరుగుదల దృష్ట్యా ప్రస్తుత రేటుకు అదనంగా 3 శాతం పెంపు ప్రతిపాదనకు ఆమోదం.
- కరువు భత్యం, ఉపశమన భత్యం పెంపు వల్ల ప్రభుత్వ ఖజానాపై ఏటా ₹10,016.10 కోట్ల భారం పడుతుంది.
- ఏడో కేంద్ర వేతన సంఘం సిఫారసుల మేరకు ఆమోదించిన సూత్రం ప్రాతిపదికగా ఈ పెంపుపై నిర్ణయం తీసుకున్నారు.

**నిర్ణయం: ప్రపంచ స్థాయి పోటీని తట్టుకోగల క్రీడా పరికరాల తయారీ వ్యవస్థ అభివృద్ధి దిశగా 'ఖేలో ఇండియా స్పోర్ట్స్ ఎక్విప్‌మెంట్ మాన్యుఫ్యాక్చరింగ్ స్కీమ్'కు ఆమోదం.**

**ప్రభావం:** పెట్టుబడులు, తయారీ, ఆవిష్కరణలు, ఎగుమతులను ఈ పథకం ప్రోత్సహిస్తుంది. అలాగే, క్రీడా పరికరాల రంగంలో అంతర్జాతీయంగా భారత్ స్థానం బలోపేతానికి లక్ష్య నిర్దేశం చేస్తుంది

- పెట్టుబడులు, సాంకేతిక పరిజ్ఞానానుసరణ, పరిశోధన-ఆవిష్కరణలు, నైపుణ్యాభివృద్ధి, నాణ్యత ధ్రువీకరణ, మార్కెట్ అభివృద్ధికి ప్రత్యేక మద్దతు వగైరాల ద్వారా భారత క్రీడా పరికరాల తయారీ పునాదిని ఇది బలోపేతం చేస్తుంది.
- ఈ పథకం ప్రపంచ స్థాయి పోటీని ఎదుర్కోగల క్రీడా పరికరాల పరిశ్రమ వృద్ధికి తోడ్పడటమే కాకుండా ప్రపంచ సరఫరా వ్యవస్థలో భారత్ స్థానాన్ని మరింత పటిష్టం చేస్తుంది.
- కేంద్ర బడ్జెట్ (2026-27)లో ఈ పథకాన్ని ప్రకటించగా, దీని అమలుకు 2026 నుంచి 2033-34 మధ్య వరకూ ₹1,856.67 కోట్లు కేటాయించాల్సి ఉంటుంది.


*మంత్రిమండలి నిర్ణయాలపై విలేకరుల సమావేశం కోసం 'క్యూఆర్' కోడ్‌ను స్కాన్ చేయండి.*

**నిర్ణయం: 'కంటైనర్ తయారీ ప్రోత్సాహక పథకం' కోసం ₹10,000 కోట్ల బడ్జెట్ కేటాయింపునకు ఆమోదం. ఇది 2039-40 ఆర్థిక సంవత్సరం దాకా అమలు.**

**ప్రభావం:** భారత్‌లో అంతర్జాతీయ స్థాయి, పోటీతత్వం కలిగిన కంటైనర్ తయారీ వ్యవస్థ రూపకల్పన, దిగుమతి పరాధీనత తగ్గింపు, సరఫరా వ్యవస్థ మరింత బలోపేతం దీని లక్ష్యాలు.

- కొత్త తయారీ యూనిట్లకు మద్దతు సహా ఇప్పటికే గల కంటైనర్ తయారీ సంస్థల విస్తరణకు ఈ పథకం తోడ్పడుతుంది.
- దేశీయ కంటైనర్ తయారీ సామర్థ్యం ఏటా దాదాపు 10 రెట్లు పెరిగి 7.5 లక్షల 'టీఈయూ'ల స్థాయికి చేరుతుందని అంచనా.
- అంతర్జాతీయ స్థాయిలో పోటీ పడగల తయారీ పునాదిని ఇది ఏర్పరుస్తుంది. తద్వారా నాణ్యమైన షిప్పింగ్ కంటైనర్ల ఎగుమతికి భారత్ ప్రపంచ కూడలిగా మారే అవకాశం లభిస్తుంది.
- భారత సముద్రయాన, లాజిస్టిక్స్ సరఫరా వ్యవస్థల పనితీరు మరింత మెరుగుపడుతుంది.
- సుమారు 3,000 ప్రత్యక్ష ఉద్యోగాలు, 50,000కు పైగా పరోక్ష ఉద్యోగాలు లభిస్తాయి. అలాగే, కార్నర్ కాస్టింగ్, ప్రత్యేక ఉక్కు, చెక్క ఫ్రేములు, పెయింట్ల తయారీ వంటి అనుబంధ పరిశ్రమలకూ ఈ పథకం మద్దతునిస్తుంది.
- కంటైనర్ తయారీ ప్రోత్సాహక పథకాన్ని' ప్రభుత్వం కేంద్ర బడ్జెట్ 2026-27లో ప్రకటించింది. ●





ప్రధానమంత్రి ఆవాస్ యోజన-గ్రామీణ్‌కు పదేళ్లు

# భవిష్యత్తుపై నమ్మకాన్ని పెంపొందిస్తూ స్థిరత్వం.. అవకాశాలు..

***సొంత ఇల్లు ప్రతి కుటుంబానికి భద్రత, ఆనందం, గౌరవాన్ని ఇస్తుంది. అందుకే ప్రధానమంత్రి ఆవాస్ యోజనలో భాగంగా కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సాయంతోపాటు విద్యుత్, తాగునీరు, మరుగుదొడ్లు, గ్యాస్ కనెక్షన్ల సదుపాయాలు కల్పిస్తోంది. గత దశాబ్దంలో దేశ గ్రామీణ గృహ నిర్మాణ రంగంలో వచ్చిన మార్పులు ప్రజల జీవితాల్లో గౌరవాన్ని పెంచాయి. ప్రధానమంత్రి ఆవాస్ యోజన-గ్రామీణ్‌లో భాగంగా 2029 నాటికి 4.95 కోట్ల ఇళ్లు అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.***

ఇల్లు అంటే కేవలం ఇటుకలు, సిమెంట్‌తో కట్టిన భవనం కాదు... అది మన భావోద్వేగాలు, ఆకాంక్షలతో ముడిపడి ఉంటుంది. ఇల్లు భద్రతను అందించడమే కాకుండా రేపటి రోజుపై నమ్మకాన్ని, ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుంది. ఈ భావనతోనే ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 2016 నవంబర్ 20న ఉత్తరప్రదేశ్‌లోని ఆగ్రా నుంచి ప్రధానమంత్రి ఆవాస్ యోజన-గ్రామీణ్ (పీఎంఏవై-జీ) ప్రారంభించారు. గత పదేళ్లలో ఈ పథకంలో భాగంగా 3.91 కోట్ల ఇళ్లకు అనుమతులు జారీ చేశారు. 2024 ఆగస్టు 3 నాటికి వీటిలో 3.12 కోట్ల ఇళ్ల నిర్మాణం పూర్తయి, లబ్ధిదారులకు కేటాయించారు. ప్రస్తుతం 79 లక్షల ఇళ్లు నిర్మాణంలో ఉన్నాయి. ఇళ్లు నాణ్యంగా, సురక్షితంగా ఉండేందుకు కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో సుమారు 4 లక్షల మంది తాపీ మేస్త్రీలకు శిక్షణ ఇచ్చింది. పథకం లక్ష్యాల్లో కనీసం 60 శాతం అర్హులైన షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల లబ్ధిదారులకు కేటాయించారు.

## మహిళా సాధికారత

పీఎంఏవై-యూ 2.0లో భాగంగా కేంద్రం సాయంతో నిర్మించే లేదా కొనుగోలు చేసే గృహాలు కుటుంబంలోని వయోజన మహిళా యజమాని పేరిట గానీ, సదరు కుటుంబంలోని పురుష యజమాని, ఆయన భార్య పేరిట ఉమ్మడిగా గానీ రిజిస్టర్ అయి ఉండాలి. కుటుంబంలో వయోజన మహిళ లేనప్పుడే పురుషుడి పేరిట ఇల్లు ఉండవచ్చు. 2026 జూలై నాటికి పీఎంఏవై-యూ 2.0 లో భాగంగా 16.20 లక్షల ఇళ్లకు అనుమతులు ఇవ్వగా, అందులో 12.62 లక్షల ఇళ్లకు మహిళల పేరిట అనుమతులు ఇచ్చారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన-అర్బన్ (పీఎంఏవై-యూ) కింద మంజూరైన 1.27 కోట్లకు పైగా ఇళ్లలో కోటి ఇళ్లు మహిళల పేరిట ఉన్నాయి.వికసిత్ భారత్ లక్ష్యంతో దేశం ముందుకు సాగుతోంది. ఇందులో సాధికారత సాధించిన గ్రామీణ ప్రజలు కీలక పాత్ర పోషించనున్నారు. రాబోయే సంవత్సరాలు గ్రామీణ ప్రాంతాల్లో

## ఏఐతో గ్రామీణ గృహ నిర్మాణ పర్యవేక్షణ

ప్రధానమంత్రి ఆవాస్ యోజన-గ్రామీణ్ (పీఎంఏవై-జీ)లో భాగంగా నిర్మించే ప్రతి గృహం వాస్తవిక స్థితిలోనే ఉన్నదని, ప్రతి లబ్ధిదారు అర్హుడేనని కేంద్ర ప్రభుత్వం నిర్ధారిస్తోంది. ఇందుకోసం పర్యవేక్షణలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), మెషిన్ లెర్నింగ్ (ఎంఎల్) సాంకేతికతలను వినియోగిస్తోంది.

- **గుర్తింపు వ్యవస్థ:** అప్‌లోడ్ చేసిన ఫొటోల్లో గోడలు, పైకప్పులు, తలుపులు, కిటికీలు వంటి నిర్మాణ భాగాలను ఏఐ నమూనాలు పరిశీలిస్తాయి. దీంతో వాస్తవంగా పూర్తయిన ఇళ్లనే నిర్మాణం పూర్తయినవిగా గుర్తించవచ్చు.
- **మోసాల నివారణ:** ఒకే ప్రాంతంలోని గృహాల ఫొటోలను మెషిన్ లెర్నింగ్ సాంకేతికత పోల్చి చూస్తుంది. ఒకే తరహా ఫొటోలు కనిపిస్తే, నకిలీ వివరాలు లేదా రెండుసార్లు నమోదు చేసే ప్రయత్నాలను అడ్డుకునేందుకు వ్యవస్థ హెచ్చరిక ఇస్తుంది.
- **ముఖ గుర్తింపు, ఈ-కేవైసీ:** ఆధార్ ఆధారిత ఏఐ ముఖ గుర్తింపు ద్వారా లబ్ధిదారులను ధ్రువీకరిస్తారు. 'ఆవాస్+ 2024' మొబైల్ యాప్‌లో ఆధార్ ఆధారిత ముఖ గుర్తింపుతోపాటు ఇళ్ల త్రీడీ నమూనాలు వంటి సదుపాయాలు ఉండటంతో లబ్ధిదారుల గుర్తింపులో పారదర్శకత పెరుగుతోంది.




**ప్రధానమంత్రి ఆవాస్ యోజనలో భాగంగా ఇప్పటికే కోట్లాది మంది లబ్ధిదారులకు సొంత పక్కా గృహాలు లభించాయి. అవసరమైన ప్రతి కుటుంబానికి ఇల్లు అందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం పూర్తి నిబద్ధతతో వేగంగా ముందుకు సాగుతోంది.**

*నరేంద్ర మోదీ, ప్రధాన మంత్రి*

అందరికీ ఇళ్లు సమకూర్చే దిశగా నిర్ణయాత్మకంగా మారనున్నాయి. మొదటి, రెండో దశల్లో ఇప్పటికే 3.12 కోట్ల ఇళ్ల నిర్మాణం పూర్తయింది. గృహ వసతిని గౌరవం, సాధికారత, మౌలిక సదుపాయాలతో అనుసంధానించిన ఈ కార్యక్రమం కోట్లాది మంది జీవితాలను మార్చింది. ప్రతి అర్హత కలిగిన కుటుంబానికి పక్కా ఇల్లు అందించేందుకు ఈ పురోగతి దోహదపడుతుంది. 2029 వరకు స్పష్టమైన కార్యాచరణతో గ్రామీణ భారతంలో 'అందరికీ ఇళ్లు' లక్ష్యాన్ని ఈ పథకం సాకారం చేయనుంది.

### ప్రధానమంత్రి ఆవాస్ యోజన-అర్బన్ (పీఎంఏవై-యూ)

దేశంలోని పట్టణ ప్రాంతాల్లో ఆర్థికంగా వెనుకబడిన వర్గాలు (ఈడబ్ల్యూఎస్), అల్పాదాయ వర్గాలు (ఎల్ఐజీ) వంటి విభాగాలకు 1.12 కోట్ల ఇళ్లు అవసరమని గుర్తించారు. 2015 జూన్ 25న ప్రారంభించిన ప్రధానమంత్రి ఆవాస్ యోజన-అర్బన్ 1.0, పీఎంఏవై-యూ 2.0 కింద మొత్తం 127.68 లక్షల ఇళ్లకు అనుమతులు ఇచ్చారు. వీటిలో పీఎంఏవై-యూ 1.0 కింద 111.48 లక్షలు, పీఎంఏవై-యూ 2.0 కింద 16.20 లక్షల ఇళ్లు ఉన్నాయి. వీటిలో 121.03 లక్షల ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. 2026 జూలై 13 నాటికి దేశవ్యాప్తంగా 99.07 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తయి, లబ్ధిదారులకు అప్పగించారు.




ఆర్‌బీఐ డేటా సెంటర్, సైబర్ సెక్యూరిటీ శిక్షణ సంస్థ ప్రారంభం

# సుపరిపాలనతో సమతుల అభివృద్ధి

***మారుమూల ప్రాంతాల్లో మెరుగైన మౌలిక సదుపాయాల నిర్మాణం, పేదలు గౌరవంగా జీవించేలా సౌకర్యాల కల్పన, డిజిటల్ అనుసంధానం, సురక్షిత ఆర్థిక సేవల విస్తరణపై భారత్ దృష్టి పెట్టింది. దేశ అభివృద్ధి ప్రయాణంలో తాము వెనుకబడబోమన్న నమ్మకాన్ని ప్రజల్లో పెంచేలా సేవలు, వనరులను అభివృద్ధి చేస్తోంది. ఈ చర్యల్లో భాగంగానే దేశ ఆర్థిక వ్యవస్థ భద్రతను కూడా పటిష్టం చేస్తోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అక్టోబర్ 25న ఒడిశాలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కొత్త డేటా సెంటర్, సైబర్ సెక్యూరిటీ శిక్షణ సంస్థను ప్రారంభించారు.***

ప్రజల జీవితాలను సులభతరం చేయడం, వారి కలలు నెరవేర్చుకునేందుకు కొత్త అవకాశాలు కల్పించడం ప్రస్తుత ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. ఈ కార్యక్రమంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మాట్లాడుతూ, దేశంలో పరిపాలన విధానం వేగంగా మారుతోందన్నారు. ఆర్‌బీఐ కొత్త సదుపాయాలు దేశ ప్రాధాన్యాల్లో వచ్చిన మార్పును తెలియజేస్తున్నాయని పేర్కొన్నారు. అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వడం, దాని పరిధిని విస్తరించడం, సమాజంలోని చిట్టచివరి వ్యక్తికీ ఫలాలు అందించడంపై ప్రభుత్వం దృష్టి పెట్టిందన్నారు. దశాబ్దాలుగా ప్రతి ప్రాంతానికి, ప్రతి పౌరుడికి అభివృద్ధి ఫలాలు సమానంగా అందించడం పెద్ద సవాలుగా ఉందని, ఆ పరిస్థితిని మార్చేందుకు ప్రయత్నించామని చెప్పారు. ప్రజలకు అనుకూలంగా, ముందుచూపుతో, సుపరిపాలనకు కట్టుబడి పనిచేయడమే తమ విధానమన్నారు. గ్రామాలు, చిన్న పట్టణాలకూ సమాన అవకాశాలు అందడమే నిజమైన అభివృద్ధని వివరించారు. మారుమూల ప్రాంతాలకు మెరుగైన అనుసంధానం, పేద కుటుంబాలకు గౌరవప్రదమైన జీవన సదుపాయాలు కల్పించడం, దేశ అభివృద్ధిలో ఎవ్వరూ వెనుకబడరన్న భరోసా ఇవ్వడమే లక్ష్యమన్నారు.

### బ్యాంకింగ్ సేవల్లో విశ్వసనీయత, భద్రత మరింత పెంపు

గత దశాబ్దంలో బ్యాంకింగ్ వ్యవస్థకు దూరంగా ఉన్నవారిని లేదంటే చేరువ కాలేని వారిని ఆర్థిక సేవల పరిధిలోకి తీసుకురావడంపై భారత్ దృష్టి పెట్టింది.

కొత్త డేటా సెంటర్ల సాయంతో రాబోయే దశాబ్దంలో బ్యాంకింగ్ సేవలను

## తూర్పు భారత్: వికసిత భారత్‌కు శక్తిమంతమైన చోదకశక్తి

భువనేశ్వర్‌లో జరిగిన కార్యక్రమంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మాట్లాడుతూ, వికసిత భారత్ నిర్మాణంలో తూర్పు భారత్ బలమైన అభివృద్ధి చోదకశక్తిగా నిలుస్తుందని పునరుద్ఘాటించారు. ప్రస్తుత ప్రభుత్వ నాయకత్వంలో ఒడిశా అభివృద్ధి కార్యక్రమాలు వేగం అందుకున్నాయన్నారు. సంప్రదాయ ఖనిజ ఆధారిత పరిశ్రమలతోపాటు సెమీకండక్టర్లు, ఎలక్ట్రానిక్స్, డేటా సెంటర్లు, అధునాతన కంప్యూటింగ్ రంగాల్లో రాష్ట్రం కొత్త అవకాశాలను సృష్టిస్తోందన్నారు. గనుల నుంచి మైక్రోచిప్‌ల వరకు సాగుతున్న ఈ అభివృద్ధి ప్రయాణం భవిష్యత్తులో విస్తృత అవకాశాలకు దారితీస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

*ప్రధానమంత్రి పూర్తి కార్యక్రమాన్ని వీక్షించేందుకు ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.*

మరింత సమర్థంగా, విశ్వసనీయంగా తీర్చిదిద్దుతామని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. ఆధునిక యుద్ధాలు సంప్రదాయ ఆయుధాలతోనే జరగడం లేదని, ఆర్థిక వ్యవస్థను లక్ష్యంగా చేసుకుని కూడా దేశాన్ని బలహీనపరచవచ్చని ఆయన పేర్కొన్నారు. ఆర్థికంగా భారత్ బలపడుతున్న నేపథ్యంలో సైబర్ నేరగాళ్లు, సైబర్ ఉగ్రవాదుల నుంచి బ్యాంకింగ్ వ్యవస్థను కాపాడుకోవడం తప్పనిసరన్నారు. సైబర్ ముప్పులు మారుతున్నాయని, పాత వ్యవస్థలు, శిక్షణ విధానాలు, సాధనాలతో కొత్త సవాళ్లను ఎదుర్కోలేమని వివరించారు. ఇందుకు ఆధునిక మౌలిక సదుపాయాలు, నైపుణ్యం కలిగిన సిబ్బంది అవసరమని, ప్రత్యేక సైబర్ భద్రతా సంస్థ కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు.

### ప్రభుత్వ సాయం పంపిణీలో నిధుల దుర్వినియోగానికి అడ్డుకట్ట

2014 వరకు దేశ జనాభాలో సగానికి పైగా ప్రజలకు బ్యాంకింగ్ సేవలు అందుబాటులో లేవని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గుర్తు చేశారు. మధ్యతరగతి ప్రజలకు బ్యాంకు రుణం పొందడం కూడా అందని కలగా ఉండేదని, చిన్న రైతులు, భూమిలేనివారు, మహిళలకు అది ఊహించలేని విషయమని చెప్పారు. ఆర్థిక సేవలను అందరికీ చేరువ చేసిన ఆధునిక విధానంతో దేశవ్యాప్తంగా పరిస్థితి మారిందన్నారు. ప్రస్తుతం డిజిటల్ బ్యాంకింగ్ ద్వారా రోజులో 24 గంటలు, వారంలో ఏడు రోజులు




**బ్యాంకుకు తనఖా పెట్టేందుకు ఎలాంటి ఆస్తి లేనివారు కూడా ఇప్పుడు తక్కువ ఖర్చుతో సులభంగా రుణాలు పొందుతూ సొంత వ్యాపారాలు ప్రారంభిస్తున్నారు. చిన్న వ్యాపారులు, సంప్రదాయ చేతివృత్తులవారు, వీధి వ్యాపారులు, అసంఘటిత రంగ కార్మికులకు తొలిసారిగా అధికారిక బ్యాంకింగ్ సేవల ప్రయోజనాలు అందుతున్నాయి.**

*– నరేంద్ర మోదీ, ప్రధాన మంత్రి*





అందరికీ ఆర్థిక సేవలు అందుతున్నాయని తెలిపారు. ప్రభుత్వ సాయం పంపిణీలో నిధుల మళ్లింపును పూర్తిగా అరికట్టామని, కేంద్రం పంపే ప్రతి రూపాయి ఎలాంటి కోత లేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాకు చేరుతోందన్నారు. దేశవ్యాప్తంగా ప్రారంభించిన సుమారు 60 కోట్ల 'జన్ ధన్' ఖాతాలు ఇందుకు ప్రధాన కారణమని వివరించారు. ●

# ప్రపంచ బలాన్ని ఇనుమడింపజేస్తున్న భారత శక్తి

***'వికసిత భారత్' సంకల్పం 140 కోట్ల మంది భారతీయుల ఆకాంక్షలను నెరవేర్చడానికే పరిమితంకాలేదు. శాంతియుత ప్రపంచానికి కూడా భరోసా ఇస్తుంది. భారత్ ఇప్పుడు ప్రపంచానికి కేవలం 'బ్యాక్ ఆఫీస్' మాత్రమే కాదు; ఆవిష్కరణలు, పరిష్కారాలకు కేంద్రంగా 'బ్రెయిన్ ఆఫీస్'గా ఎదిగింది. తద్వారా మానవాళి సాధికారతకు తోడ్పడుతోంది. మారుతున్న ప్రపంచ వ్యవస్థ నేపథ్యంలో బలమైన అంతర్జాతీయ సంస్థలు, 'గ్లోబల్ సౌత్'కు సమర్థమైన ప్రాతినిధ్యం అత్యవసరమని ఎన్‌డీటీవీ వరల్డ్ సమ్మిట్‌లో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు.***

> అభివృద్ధి చెందిన భారత్ మన కోసమే కాదు.. మెరుగైన ప్రపంచానికి కూడా అది భరోసా.
>
> – నరేంద్ర మోదీ, ప్రధాన మంత్రి




అక్టోబర్ 22న ఎన్‌డీటీవీ వరల్డ్ సమ్మిట్‌లో ప్రధాన మంత్రి మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా చోటుచేసుకుంటున్న మార్పులు ఇప్పుడు సామాన్యుల రోజువారీ జీవితాలపైనా నేరుగా ప్రభావం చూపుతున్నాయని అన్నారు. ఈ మార్పుల ప్రభావం అంతర్జాతీయ వేదికల అవసరాన్ని మరింత పెంచుతోందన్నారు. 'ది వరల్డ్ బిట్వీన్ ఆర్డర్స్' (అస్తవ్యస్త పరిస్థితులు, కొత్త వ్యవస్థ మధ్యనున్న ప్రపంచం) ఇతివృత్తాన్ని ప్రస్తావిస్తూ, ప్రస్తుత ప్రపంచ వ్యవస్థ ఎందుకు మారుతోంది, పాత విధానాలు నేటి సంక్షోభాలను ఎందుకు పరిష్కరించలేకపోతున్నాయనే విషయాలపై ప్రపంచ దేశాలు తీవ్రంగా ఆలోచించాలని సూచించారు.

దేశాలను అనుసంధానించిన వాణిజ్యం, సాంకేతికత, సముద్ర మార్గాలనే ఇప్పుడు ఒత్తిడి తెచ్చే ఆయుధాలుగా ఉపయోగిస్తున్నారని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఈ పరిస్థితుల్లో అంతర్జాతీయ సంస్థల నిర్ణయాలు వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా ఉండే సమ్మిళిత ప్రపంచ వ్యవస్థ అవసరమన్నారు. ''ఇలాంటి సందర్భంలోనే భారత్ పాత్ర ఏమిటన్న ప్రశ్న ముందుకు వస్తుంది'' అని అన్నారు. ''శతాబ్దం మారినా మనం మారకపోతే మార్పును ముందుకు నడిపించే శక్తి తగ్గిపోతుంది'' అని స్పష్టం చేశారు. అందువల్ల కొత్త ప్రపంచ వ్యవస్థలో బహుళపక్ష సంస్థలను సంస్కరించి, 'గ్లోబల్ సౌత్'కు తగిన స్థానం త్వరగా కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.

## ప్రధాన మంత్రి ప్రస్తావించిన కొన్ని ముఖ్యమైన చరిత్రాత్మక విజయాలు...

**300** గిగావాట్లు

శిలాజేతర ఇంధన వనరుల నుంచి విద్యుత్ ఉత్పత్తి చేసే స్థాపిత సామర్థ్యంలో భారత్ తొలిసారిగా ఈ మైలురాయిని దాటింది.



- సెప్టెంబర్‌లో సరుకుల ఎగుమతులు **25%** పెరిగాయి.
- గత 12 ఏళ్లలో సముద్ర ఆహార ఉత్పత్తుల ఎగుమతులు రెట్టింపునకు పైగా పెరిగాయి.
- 6 కోట్ల లక్ష్యాన్ని చేరుకోవడంలో భాగంగా **3.5** కోట్లకు పైగా మహిళలు "లఖ్‌పతి దీదీలు"గా ఎదిగారు.
- 'పీఎం వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన'లో భాగంగా **70** లక్షల కొత్త ఉద్యోగాలు కల్పిస్తున్నారు.
- ఏడాదికి **₹12** లక్షల వరకు ఆదాయంపై పన్ను లేకపోవడంతో మధ్యతరగతికి ప్రయోజనం కలుగుతోంది.
- పరిశోధనా ప్రచురణల్లో ప్రపంచంలో భారత్ మూడో స్థానంలో ఉంది.
- 2025లో **1.5** లక్షల పేటెంట్ దరఖాస్తులు దాఖలయ్యాయి.
- చిప్ డిజైన్ రంగంలో ప్రపంచ కార్మిక శక్తిలో **20%** భారత్‌లోనే ఉంది
- భారత ఇంజినీర్లు 2 నుంచి 3 నానోమీటర్ల చిప్‌ల రూపకల్పనలో చురుగ్గా పని చేస్తున్నారు.
- దేశవ్యాప్తంగా విద్యార్థులు ఇప్పటివరకు **325** కు పైగా చిప్ డిజైన్లను అభివృద్ధి చేశారు.
- ప్రపంచంలోని గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లలో (జీసీసీ) సగానికి పైగా భారత్‌లోనే ఉన్నాయి.

భవిష్యత్తులో తలెత్తే సంక్షోభాలను ఎదుర్కొనేందుకు ముందుచూపుతో రూపొందించిన ప్రభుత్వ విధానాలు, దీర్ఘకాలిక పెట్టుబడులు ఎలా ఉపయోగపడతాయో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఒక ఉదాహరణతో వివరించారు. ఒకప్పుడు ముడి పదార్థాల దిగుమతులపై ఎక్కువగా ఆధారపడిన ఔషధ పరిశ్రమ ఇప్పుడు స్వయం సమృద్ధి దిశగా సాగుతోందన్నారు. ఈ మార్పులో ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్ (ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహకం) పథకం కీలక పాత్ర పోషించిందని తెలిపారు. ఆవిష్కరణలకు ప్రోత్సాహం, కొత్త మార్గాల అన్వేషణ, సవాళ్లను అవకాశాలుగా మార్చడం, భారత్ విజయాన్ని ప్రపంచ శ్రేయస్సుతో అనుసంధానించడంపై దృఢ సంకల్పం వ్యక్తం చేశారు. "మనం పెద్ద కలలు కనాలి, ప్రతి సవాలును అవకాశంగా మార్చాలి, ప్రతి సంకల్పాన్ని కార్యరూపంలోకి తీసుకురావాలి" అని అన్నారు.



*ప్రధానమంత్రి పూర్తి కార్యక్రమాన్ని వీక్షించేందుకు ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.*

బలమైన దేశాలు బలహీన దేశాలను దోపిడీ చేయకూడదు. ఈ ఆలోచనతోనే కోవిడ్ మహమ్మారి సమయంలో భారత్ 100కు పైగా దేశాలకు టీకాలు, మందులు అందించే కార్యక్రమం చేపట్టింది. 'సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్' మూలసూత్రాన్ని అనుసరిస్తూ జీ20, బ్రిక్స్ సదస్సుల్లో ఏకాభిప్రాయ సాధనకు కృషి చేసింది.

రెండు సందర్భాల్లోనూ 'ఢిల్లీ డిక్లరేషన్'కు ఏకగ్రీవ ఆమోదం సాధించింది.

భారత్‌కు పెరుగుతున్న బలం ప్రపంచ సంక్షేమంతో ముడిపడి ఉందని పేర్కొన్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, దేశ విధానాలు తాత్కాలిక పరిస్థితుల ఆధారంగా కాకుండా చిరకాల నాగరికత విలువలపై ఆధారపడి ఉన్నాయని తెలిపారు. అందుకే బలమైన భారత్ ప్రపంచ స్థిరత్వానికి, నిరంతర పురోగతికి భరోసా ఇస్తుందని అన్నారు. ●




# శాస్త్రీయ పరిశోధనలు, ఆవిష్కరణలే వికసిత భారతానికి పునాది...

***వికసిత భారత్ లక్ష్యానికి శాస్త్రీయ పరిశోధనలు, స్వతంత్ర ఆవిష్కరణలు, నూతన ప్రయోగాలే బలమైన పునాది. భారత్ ఇతరుల ఆవిష్కరణలను స్వీకరించడమే కాకుండా భవిష్యత్తు సాంకేతికతలకు దిశానిర్దేశం చేస్తూ ప్రపంచానికి నాయకత్వం వహించాలి. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి సాంకేతికతలు వేగంగా మారుతున్న ఈ కాలంలో ఆవిష్కరణల వేగంతోపాటు విశ్వసనీయత, కచ్చితత్వం, వాస్తవాల నిజానిజాలను కాపాడటం అత్యవసరం. ఇదే లక్ష్యంతో అక్టోబర్ 27న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 'ఎమర్జింగ్ సైన్స్, టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్ కాంక్లేవ్ 2026' ప్రారంభించారు.***

భారత యువత ఆశయాలు, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగడం ఎంతో ప్రోత్సాహకరం. గతంలో విదేశాల్లో వచ్చిన ఆవిష్కరణలను భారత్ తరచూ కొన్ని సంవత్సరాల తర్వాత అనుసరించేది లేదా స్థానిక అవసరాలకు మార్చుకునేది. ఇప్పుడు ప్రపంచ సవాళ్లకు పరిష్కారాలు అందించే స్వదేశీ సాంకేతికతల అభివృద్ధి లక్ష్యంతో ముందుకు సాగుతోంది. తొలి ప్రయత్నంలోనే అంగారకుడిని చేరడం నుంచి చంద్రుడి దక్షిణ ధ్రువంపై విజయవంతంగా దిగడం వరకు భారత శాస్త్రవేత్తలు అద్భుతాలు సాధించారు. భవిష్యత్తు సాంకేతికతలను అందిపుచ్చుకోవడం, ధైర్యంగా ఆవిష్కరణలు చేయడం, వాటి అభివృద్ధిలో ప్రపంచానికి నాయకత్వం వహించడం భారత్ లక్ష్యంగా ఉండాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తెలిపారు.

సున్నా, సంఖ్యా విధానం ఆవిష్కరణల నుంచి ఖగోళ శాస్త్ర పురోగతి వరకు భారత్‌కు గొప్ప శాస్త్రీయ వారసత్వం ఉంది. ఆధునిక సాంకేతికత, కొత్త ఆత్మవిశ్వాసంతో దేశం ఈ వారసత్వాన్ని మరింత ముందుకు తీసుకెళ్తోంది. గత ఏడాదిలో సాధించిన అనేక విజయాలే ఇందుకు నిదర్శనం.

## ప్రయోగశాల సాంకేతికతలు


ప్రయోగశాల సాంకేతికతలపై ప్రభుత్వం **₹12,000** కోట్లు పెట్టుబడి పెట్టింది. గత ఏడాదిలో ప్రైవేటు సంస్థలు మరో రూ.12,000 కోట్లు సమకూర్చారు. మొత్తం మీద ఒక్క ఏడాదిలోనే పరిశోధన, అభివృద్ధిపై రూ.24,000 కోట్లు ఖర్చు చేశారు.

## గత ఏడాది సాధించిన విజయాలు...

- ఏటా పేటెంట్ల సంఖ్య **1.5** లక్షలు దాటింది. పదేళ్ల క్రితం 50 వేల లోపే ఉండేది.
- స్వదేశీ **500** మెగావాట్ల నమూనా ఫాస్ట్ బ్రీడర్ రియాక్టర్ విజయవంతంగా 'ఫస్ట్ క్రిటికాలిటీ' స్థాయికి చేరుకుంది (నిరంతర అణు శృంఖల చర్య ప్రారంభమయ్యే దశ).
- భారత అంతరిక్ష స్టార్టప్ 'మేడ్ ఇన్ ఇండియా' రాకెట్‌తో తొలి ప్రయత్నంలోనే ఉపగ్రహాన్ని కక్ష్యలోకి చేర్చింది. అంతరిక్షంలో రెండు ఉపగ్రహాలను అనుసంధానించే 'శాటిలైట్ డాకింగ్' సామర్థ్యాన్ని కూడా దేశం సాధించింది.
- దేశంలో 'ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్' నిర్వహించి, సొంత ఏఐ నమూనాను ప్రారంభించారు. భారత్‌లో తయారైన సెమీకండక్టర్ చిప్‌లను ప్రపంచ దేశాలకు ఎగుమతి చేయడం కూడా ప్రారంభమైంది.

## భవిష్యత్తును తీర్చిదిద్దే రంగాలు

- సెమీకండక్టర్లు, క్వాంటమ్ టెక్నాలజీ, బయోటెక్నాలజీ, అధునాతన పదార్థాలు, రోబోటిక్స్, అంతరిక్షం, స్వచ్ఛ ఇంధనం, ఏఐ, సింథటిక్ బయాలజీ, స్వయంచాలిత వ్యవస్థలు.



**సదస్సుకు హాజరైన ప్రతి పరిశోధకుడు, పరిశ్రమ అధిపతి, స్టార్టప్ వ్యవస్థాపకుడు, విద్యార్థి.. రాబోయే మూడేళ్లకు ఒక స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కోరారు.**



**ఏఐ మనకు వేగంగా సమాధానాలు ఇవ్వగలదు. అయితే వాటి కచ్చితత్వాన్ని ధ్రువీకరించే బాధ్యత శాస్త్రవేత్తదే.**

*– నరేంద్ర మోదీ, ప్రధాన మంత్రి*

ప్రధానమంత్రి పూర్తి కార్యక్రమాన్ని వీక్షించేందుకు ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.

ప్రయోగశాలలకే పరిమితం కాకుండా సామాన్య ప్రజల జీవితాలను మెరుగుపరచడం, పెద్ద సవాళ్లకు పరిష్కారాలు కనుగొనడం, వైద్యం, వ్యవసాయం, విద్య, ఉపాధి, విపత్తు నిర్వహణ వంటి రంగాల సామర్థ్యాన్ని పెంచడంలోనే విజ్ఞాన శాస్త్ర అసలైన విజయం ఉందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. భారత అంకుర సంస్థలు ఈ రంగాలకు ప్రాధాన్యం ఇస్తున్నాయన్నారు. మెదడు పనితీరును పర్యవేక్షించే ధరించగలిగే ఈఈజీ సాంకేతికత, స్వదేశీ వైర్‌లెస్, శాటిలైట్ కమ్యూనికేషన్ వ్యవస్థలు, ప్రత్యేక పోషకాహార ఉత్పత్తులు, అధునాతన సెమీకండక్టర్ సాంకేతికత, స్టీల్ స్లాగ్ వంటి పారిశ్రామిక వ్యర్థాల పునర్వినియోగ పరిష్కారాలపై పనిచేస్తున్న స్టార్టప్‌లు, దేశీయ కంపెనీలను ఉదాహరణగా పేర్కొన్నారు.. ●




యమునా పునరుజ్జీవ ప్రాజెక్టుల ప్రారంభం, శంకుస్థాపన కార్యక్రమం

# 2029 నాటికి స్వచ్ఛమైన యమున

***ఢిల్లీ, హరియాణా, ఉత్తరప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో 2029 నాటికి యమునా నదిని శుభ్రపరచేందుకు కేంద్ర ప్రభుత్వం కార్యాచరణ సిద్ధం చేసింది. ఇందులో భాగంగా అక్టోబర్ 22న ఢిల్లీలో రూ. 8,941 కోట్ల విలువైన యమునా పునరుజ్జీవ ప్రాజెక్టులను కేంద్ర హోం, సహకార శాఖల మంత్రి అమిత్ షా ప్రారంభించి, మరికొన్నింటికి శంకుస్థాపన చేశారు.***

కేంద్ర హోం మంత్రి అమిత్ షా పూర్తి కార్యక్రమాన్ని వీక్షించేందుకు ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో అద్భుతమైన ఇళ్లు, స్వచ్ఛమైన నీరు, పరిశుభ్రమైన వీధులు, చెత్త గుట్టలు లేని ఢిల్లీని తీర్చిదిద్దాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. యమునా నది పరిశుభ్రమైతే ఢిల్లీ నుంచి సంగమం వరకు ప్రజలకు మేలు చేకూరుతుందని ఆశిస్తోంది. అందుకే ఈ ప్రాజెక్టుల ప్రారంభం, శంకుస్థాపన కార్యక్రమంలో కేంద్ర హోం, సహకార శాఖల మంత్రి అమిత్ షా మాట్లాడుతూ, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈ లక్ష్యాన్ని దృఢ సంకల్పంతో చేపట్టారని తెలిపారు. ఆ సంకల్పంలో కీలక భాగం ఇప్పుడు నెరవేరుతోందన్నారు.

ఈ రోజు 10 ప్రాజెక్టులను ప్రారంభించామని, మరో 33 ప్రాజెక్టుల పనులు మొదలయ్యాయని కేంద్ర హోం మంత్రి తెలిపారు. మొత్తం రూ. 8,941 కోట్ల వ్యయంతో చేపట్టిన ఈ ప్రాజెక్టుల ద్వారా లక్షల లీటర్ల నీటిని శుద్ధి చేసి యమునా నదిలోకి విడుదల చేయనున్నట్లు వివరించారు.

నేడు ప్రారంభించిన ఈ కార్యక్రమాలు ఢిల్లీలోని పలు ప్రాంతాలకు సంబంధించినవి.




## అభివృద్ధి పథంలో ఢిల్లీ

- యమునా నదిని కాలుష్య రహితంగా మార్చేందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఢిల్లీ ప్రభుత్వానికి కార్యాచరణ ప్రణాళిక ఇచ్చారు. అందులో ఇప్పటికే 40% పూర్తయింది.
- దాదాపు 30 ఏళ్లుగా ఢిల్లీ మురుగునీరు యమునలో కలుస్తోంది. పాడి పరిశ్రమల నుంచి రోజూ 2,000 టన్నుల పశువుల పేడను కూడా నదిలో వేస్తున్నారు.
- చెత్త గుట్టలు చాలా కాలంగా రాజకీయ వివాదాలకు కేంద్రంగా నిలిచాయి. వాటి ఎత్తు తగ్గించేందుకు ప్రస్తుత ఢిల్లీ ప్రభుత్వం స్పష్టమైన చర్యలు చేపట్టింది. రెండేళ్లలో ఈ ప్రాంతాలను ఉద్యానవనాలుగా మారుస్తారు.
- కేంద్ర ప్రభుత్వం సాయంతో ఢిల్లీ ప్రభుత్వం 2.17 కోట్ల మెట్రిక్ టన్నుల చెత్తను తొలగించి, 100 ఎకరాల భూమిని తిరిగి వినియోగంలోకి తెచ్చింది.
- ఓఖ్లా, భల్‌స్వాలో చెత్త గుట్టల ఎత్తు 30 నుంచి 40 మీటర్లు తగ్గింది. ఘాజీపూర్‌లో 10 నుంచి 15 మీటర్లు తగ్గింది.

**“ఢిల్లీలో ప్రతి ఇంటికీ మురుగునీటి పైప్‌లైన్ అందించేందుకు మూడేళ్ల కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేశాము. దీంతో మురుగునీటిని సక్రమంగా తొలగించవచ్చు. అదే సమయంలో ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు కసరత్తు చేస్తున్నాం.**

*– అమిత్ షా, కేంద్ర హోం, సహకార శాఖల మంత్రి*



ప్రస్తుతం ఉన్న మురుగునీటి శుద్ధి కేంద్రాల (ఎస్‌టీపీల) ఆధునికీకరణ, కొత్త కేంద్రాల నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు. వికేంద్రీకృత ఎస్‌టీపీ పంపింగ్ స్టేషన్లను ఏర్పాటు చేశారు. ఇళ్ల మురుగునీటి పైపులను ప్రధాన నెట్‌వర్క్‌కు అనుసంధానించే ప్రక్రియ ప్రారంభమైంది. 2029 మే కంటే ముందే యమునా నది శుభ్రమవుతుందని హోం మంత్రి విశ్వాసం వ్యక్తం చేశారు.

**యమునా నదిని కాలుష్య రహితంగా మార్చే సంకల్పానికి నూతనోత్సాహం**

ఢిల్లీ ప్రభుత్వం చేపట్టిన నీటి శుద్ధి కేంద్రాలు, రీసైక్లింగ్ ప్లాంట్లు, మురుగునీటి శుద్ధి కేంద్రాలు, మురుగునీటి పంపింగ్ స్టేషన్లు, ఇళ్ల మురుగునీటి కనెక్షన్ల ద్వారా రోజూ లక్షల లీటర్ల మురుగునీటిని యమునా నదిలో కలిసే ముందే శుద్ధి చేస్తారు. దీంతో యమునను కాలుష్య రహితంగా మార్చడంలో ఈ చర్య ఎంతగానో తోడ్పడుతుంది. ●



అంతర్జాతీయ సౌర కూటమికి పదకొండేళ్లు

# సౌరశక్తి
# ప్రపంచవ్యాప్త విస్తరణకు దిశానిర్దేశం

***ఇటీవలి కాలంలో సౌరశక్తి అత్యంత విలువైన ప్రజా వనరుల్లో ఒకటిగా మారింది. సౌరశక్తితో వచ్చిన మార్పు కేవలం ఇంధన రంగానికే పరిమితం కాలేదు. అందుకే సౌరశక్తి వినియోగ విస్తరణకు ఉన్న అడ్డంకులను తొలగించే లక్ష్యంతో 2015 నవంబర్ 30న భారత్, ఫ్రాన్స్ సంయుక్తంగా అంతర్జాతీయ సౌర కూటమి (ఐఎస్ఏ)ని ప్రారంభించాయి. రాబోయే తరాల కోసం పరిశుభ్రమైన, పచ్చని, మరింత సుస్థిర భవిష్యత్తును నిర్మించడంలో ఈ కూటమి తోడ్పడుతోంది.***



**“ అంతర్జాతీయ సౌర కూటమి భారత్‌లోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా స్వచ్ఛ ఇంధన విప్లవాన్ని ముందుకు నడిపిస్తోంది. భవిష్యత్తులో 21వ శతాబ్దంలో మానవాళి సంక్షేమం కోసం ఏర్పాటైన సంస్థల గురించి మాట్లాడినప్పుడు ఈ అంతర్జాతీయ సౌర కూటమి అగ్రస్థానంలో ఉంటుంది.**

*నరేంద్ర మోదీ, ప్రధాన మంత్రి*

ఐక్యరాజ్యసమితి వాతావరణ మార్పుల సదస్సు (కాప్-21) సందర్భంగా భారత్, ఫ్రాన్స్ సౌర శక్తిని ప్రపంచ అభివృద్ధికి కేంద్రంగా మార్చాలన్న దృక్పథంతో అంతర్జాతీయ సౌర కూటమిని ప్రారంభించాయి. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వం ఈ ఆలోచనను ప్రపంచ ఉద్యమంగా తీర్చిదిద్దేందుకు దోహదపడింది. గత 11 ఏళ్లలో సౌరశక్తి అవకాశాలను ప్రజల జీవితాల్లో నిజమైన మార్పులుగా మార్చడంలో ఈ కూటమి కీలక పాత్ర పోషించింది. ముఖ్యంగా అవసరమైన ప్రాంతాల్లో సౌరశక్తి వినియోగాన్ని ప్రోత్సహిస్తూ వర్ధమాన, అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల్లో ఇంధన మార్పునకు దిశానిర్దేశం చేసింది.

సౌరశక్తిని ప్రోత్సహించడం, సూర్యకాంతి సమృద్ధిగా లభించే దేశాల మధ్య మెరుగైన సమన్వయాన్ని నెలకొల్పడం, సౌర విద్యుత్ అవసరాలను తీర్చడం, సౌరశక్తిని తక్కువ ఖర్చుతో, విశ్వసనీయంగా, విస్తృతంగా అందుబాటులోకి తేవడం లక్ష్యాలుగా ఈ సంస్థ ఏర్పాటైంది. ప్రస్తుతం 130 సభ్య, సంతకాలు చేసిన దేశాలతో సౌరశక్తి విస్తరణకు పనిచేస్తున్న ప్రముఖ అంతర్జాతీయ భాగస్వామ్యాల్లో అంతర్జాతీయ సౌర కూటమి ఒకటిగా నిలిచింది.

అంతర్జాతీయ సౌర కూటమికి ఐక్యరాజ్యసమితి పరిశీలక (అబ్సర్వర్) హోదా కల్పించింది. దీంతో ‘వన్ సన్,

## ఐఎస్ఏ నాలుగు వ్యూహాత్మక స్తంభాలు


- **కెటలిటిక్ ఫైనాన్స్ హబ్:** పెద్ద ఎత్తున పెట్టుబడులను సమీకరించి, ప్రోత్సహించడం.
- **గ్లోబల్ కెపాసిటీ సెంటర్ అండ్ డిజిటలైజేషన్:** ఆవిష్కరణలు, డిజిటల్ వేదికలు, సామర్థ్యాల పెంపును ప్రోత్సహించడం.
- **ప్రాంతీయ, జాతీయ స్థాయి భాగస్వామ్యం**: స్థానిక అవసరాలకు అనుగుణంగా ప్రత్యేక పరిష్కారాలను అమలు చేయడం.
- **టెక్నాలజీ రోడ్‌మ్యాప్ అండ్ పాలసీ:** కొత్త సౌర సాంకేతికతల అభివృద్ధిని వేగవంతం చేయడం.

ఒప్పందం ఆధారంగా ఏర్పాటైన అంతర్ ప్రభుత్వ వేదికగా ఐఎస్ఏ సభ్య దేశాలు పెద్ద ఎత్తున సౌరశక్తి వినియోగం చేపట్టేందుకు సాంకేతిక మార్గదర్శకత్వం, విధానపరమైన నాయకత్వం, ప్రపంచవ్యాప్త సమన్వయం అందిస్తోంది..

**స్వచ్ఛ ఇంధన ఉత్పత్తి వృద్ధికి సౌరశక్తి ప్రధాన చోదకశక్తిగా మారింది. 2014లో కేవలం 2.8 గిగావాట్లుగా ఉన్న సామర్థ్యం ప్రస్తుతం సుమారు 165 గిగావాట్లకు పెరిగింది. అదే విధంగా పవన విద్యుత్ సామర్థ్యం 2014లోని 21 గిగావాట్ల నుంచి 58 గిగావాట్లకు పైగా చేరుకుంది.**

## సూర్యుడు, నీరు, గాలి, అణుశక్తి నుంచి విద్యుత్ ఉత్పత్తి

సూర్యుడు, నీరు, గాలి, అణుశక్తి వంటి శిలాజేతర ఇంధన వనరుల నుంచి విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని భారత్ నిరంతరం పెంచుతోంది. 2026 జూలై 31 నాటికి ఈ సామర్థ్యం 300 గిగావాట్లను దాటింది. 2030 నాటికి 500 గిగావాట్లు సాధించాలని భారత్ లక్ష్యంగా పెట్టుకుంది. ప్రస్తుత సామర్థ్యం ఆ లక్ష్యంలో 60 శాతానికి చేరుకుంది. దేశ మొత్తం స్థాపిత విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 552 గిగావాట్లు కాగా, అందులో శిలాజేతర ఇంధన వనరుల వాటా 54 శాతం దాటింది.




వన్ వరల్డ్, వన్ గ్రిడ్' కార్యక్రమానికి మరింత బలం చేకూరుతోంది. వికేంద్రీకృత పునరుత్పాదక ఇంధన వ్యవస్థలు, సౌర సాగునీటి సదుపాయాలు, గ్లోబల్ సోలార్ ఫెసిలిటీ వంటి వినూత్న ఆర్థిక వేదికలతో ఐఎస్ఏ సభ్య దేశాల్లో సౌర పరిష్కారాల అమలుకు సహకరిస్తోంది. ఇంధన మార్పు అందరినీ కలుపుకొనేలా, ప్రజల కేంద్రంగా, జీవితాల్లో మార్పు తెచ్చేలా ఉండవచ్చని ఈ కూటమి పనితీరు తెలియజేస్తోంది. సభ్య దేశాలు, భాగస్వాముల పెరుగుతున్న అవసరాల కోసం ఐఎస్ఏ ఇటీవల కొత్త వెబ్‌సైట్‌ను కూడా ప్రారంభించింది.

భారత్‌లో సౌరశక్తి అభివృద్ధి కొత్త దశలోకి ప్రవేశిస్తోంది. సౌర రంగానికి స్థిరమైన విధానపరమైన మద్దతు, తయారీ రంగ విస్తరణ, బలమైన మౌలిక సదుపాయాలు, ప్రజల భాగస్వామ్యం పెరగడం ఈ విజయాలకు కారణం. 'పంచామృత్' కట్టుబాట్లు, 2070 నాటికి నెట్ జీరో లక్ష్యం సాధించే దిశగా భారత్ ముందుకు సాగుతున్న తరుణంలో ఐఎస్ఏ సహకారంతో సౌరశక్తి ప్రధాన ఆధారంగా నిలుస్తోంది. 2030 నాటికి శిలాజేతర ఇంధన వనరుల నుంచి 500 గిగావాట్ల విద్యుత్ సామర్థ్యాన్ని సాధించే లక్ష్యంలోనూ సౌరశక్తి కీలక పాత్ర పోషించనుంది.

# కాశీ నమో ఘాట్ తీరాన వాయుసేన సాహస విన్యాసాలు

***అక్టోబర్ 25న కాశీలోని నమో ఘాట్ తీరాన భారత వైమానిక దళం (ఐఏఎఫ్) నిర్వహించిన 'వింగ్స్ ఓవర్ గాంజెస్' వైమానిక ప్రదర్శనకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రధాని కొత్త వస్త్ర తయారీ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కేంద్రం ఎంతో మందికి ఉపాధి కల్పించనుంది. వారణాసిలో నిర్వహించిన రోడ్‌షో కు, వేలాది మంది ప్రజలు హాజరై ఘన స్వాగతం పలికారు.***

### మహిళలకు ఉపాధి అవకాశాలు

ఉత్తరప్రదేశ్‌లోని వారణాసిలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కొత్త వస్త్ర తయారీ యూనిట్‌ను ప్రారంభించారు. దేశ వస్త్ర, దుస్తుల తయారీ వ్యవస్థను పటిష్టం చేయడం, ప్రాంతీయ పారిశ్రామిక వృద్ధిని ప్రోత్సహించడంలో ఈ కేంద్రం కీలక ముందడుగు. ఆధునిక తయారీ విధానాలపై దృష్టి పెట్టే ఈ యూనిట్ ముఖ్యంగా మహిళలకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించి, ప్రాంత ఆర్థిక పురోగతికి తోడ్పడుతుంది. పారిశ్రామిక పెట్టుబడులు, తయారీ ఆధారిత అభివృద్ధికి ఉత్తరప్రదేశ్ ప్రధాన గమ్యస్థానంగా ఎదుగుతోందని ఈ ప్రారంభోత్సవం తెలియజేసింది. ఇక్కడ తయారయ్యే వస్త్రాలు ప్రపంచ మార్కెట్లకు చేరనున్నాయి. మహిళల ప్రధాన భాగస్వామ్యంతో నడిచే ఈ కార్యక్రమం 'మహిళల నాయకత్వంలో అభివృద్ధి'కి బలమైన నిదర్శనం. వారణాసి పారిశ్రామిక వృద్ధిని పెంచడమే కాకుండా మహిళలు స్వయం సమృద్ధి సాధించి ముందుకు సాగేందుకు నూతన అవకాశాలు అందిస్తుంది.

### రఫేల్, మిరాజ్ శక్తి, ఖచ్చితత్వ ప్రదర్శన

వైమానిక దళ దినోత్సవం సందర్భంగా వారణాసిలోని నమో ఘాట్ వద్ద నిర్వహించిన వైమానిక విన్యాసాలను ప్రధాన మంత్రి వీక్షించారు. భారత వైమానిక దళ 94వ వార్షికోత్సవం సందర్భంగా 'వింగ్స్ ఓవర్ ది గాంజెస్' ఇతివృత్తంతో ఈ కార్యక్రమం జరిగింది. ఇందులో తేజస్, లైట్ కాంబాట్ హెలికాప్టర్ (ఎల్‌సీహెచ్) 'ప్రచండ్', సుఖోయ్-30ఎంకేఐ, రఫేల్ యుద్ధ విమానాలతోపాటు వివిధ రవాణా విమానాలు పాల్గొన్నాయి. భారత వైమానిక దళ ప్రముఖ ప్రదర్శన బృందాలు సూర్యకిరణ్ ఏరోబాటిక్ టీమ్, సారంగ్ హెలికాప్టర్ డిస్‌ప్లే టీమ్ కూడా పాల్గొన్నాయి. ఈ విన్యాసాలు ఖచ్చితమైన విమాన నిర్వహణ, సమన్వయం, కార్యాచరణ నైపుణ్యాన్ని చాటాయి.

ప్రదర్శనలో సుఖోయ్-30 యుద్ధ విమానం రెండు జాగ్వార్ విమానాలను




**"కాశీలో రోడ్‌షో సందర్భంగా నా కుటుంబ సభ్యుల నుంచి లభించిన అపార ప్రేమాభిమానాలు, ఆశీర్వాదాలు నన్ను ఎంతగానో కదిలించాయి.**

*నరేంద్ర మోదీ, ప్రధాన మంత్రి*

*ప్రధానమంత్రి పూర్తి కార్యక్రమాన్ని వీక్షించేందుకు ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.*

అడ్డుకునే విన్యాసం చేసి, భారత వైమానిక దళ యుద్ధ వ్యూహాలు, గగనతల రక్షణ సామర్థ్యాన్ని చూపించింది. మరోవైపు మూడు రఫేల్ యుద్ధ విమానాలు 'నీలకంఠ్ ఫార్మేషన్'లో ఎగురుతూ మూడు దిశల్లో విడిపోయే అద్భుత విన్యాసం చేశాయి. ఈ కచ్చితమైన వైమానిక విన్యాసాలు భారత వైమానిక దళ సిబ్బంది నైపుణ్యం, సమన్వయాన్ని చాటాయి. ●



**PMO India** ✓
@PMOIndia


हमारे किसान, हमारे अन्नदाता, विकसित भारत के सबसे मजबूत स्तंभों में से एक है।

और हमारी सरकार ने हमेशा किसानों के कल्याण को, किसानों को सशक्त करने को प्राथमिकता दी है: PM @narendramodi



**Rajnath Singh** ✓ @rajnathsingh ·

सरदार पटेल ने भारत की एकता और अखंडता को आकार दिया, लेकिन लंबे समय तक उनकी गौरवशाली विरासत को वह सम्मान नहीं मिला जिसके वे हकदार थे। प्रधानमंत्री @narendramodi ने स्टैच्यू ऑफ यूनिटी, राष्ट्रीय एकता दिवस और देशव्यापी आयोजनों के माध्यम से उनकी गौरवशाली विरासत को उचित सम्मान और नई पहचान दिलाई, क्योंकि हमारा मानना है कि सरदार पटेल का सम्मान, भारत का सम्मान है।



**Amit Shah** ✓
@AmitShah

इसी वर्ष 31 मार्च को देश नक्सलमुक्त हो चुका है और अब 31 दिसंबर 2029 तक नशे से पूरी तरह मुक्त होगा। 'विकसित भारत' का पहला चरण नशामुक्त भारत ही है।



**Nitin Gadkari** ✓
@nitin_gadkari

A PROUD MOMENT FOR INDIA!🇮🇳

Our para-athletes have scripted history at the Asian Para Games, bringing home a record 114 🥇🥈🥉 and showcasing the extraordinary power of courage, perseverance and sporting talent.

Heartiest congratulations to every athlete who made the Tricolour soar high. Under the leadership of Hon'ble PM Shri @narendramodi Ji, India's commitment to nurturing sporting talent is opening new horizons for our athletes to excel on the global stage.💪🔥



**Kiren Rijiju** ✓ @KirenRijiju ·

आज हमने Defence, Space और Nuclear Energy के संबंधों को प्रगाढ़ करने पर सहमति बनाई है। इन सभी Strategic क्षेत्रों में हम पोलैंड की Companies को भारत के साथ Co-Development और Co-Production करने के लिए आमंत्रित करते हैं: माननीय प्रधानमंत्री श्री @narendramodi जी

#IndiaPolandFriendship



**Arjun Ram Meghwal** ✓ @arjunrammeghwal

देश की 560 से अधिक रियासतों का एकीकरण कर अखंड भारत की नींव मजबूत करने वाले सरदार पटेल जी का अदम्य साहस, दूरदर्शिता एवं राष्ट्रसेवा सदैव प्रेरणास्रोत रहेंगे।

भारत की एकता एवं अखंडता के प्रतीक लौह पुरुष सरदार वल्लभभाई पटेल जी की जयंती 'राष्ट्रीय एकता दिवस' की आ
सभी को हार्दिक शुभकामनाएँ।

#SardarPatelJayanti #NationalUnityDay

# Opposition has forgotten its duty, believes in obstruction now: Modi

PM warns of 'intellectual Naxalism' at 151st birth anniversary of Sardar Patel in Ekta Nagar

DILIP SINGH KSHATRIYA
@ Ahmedabad

PRIME Minister Narendra Modi on Saturday sharpened his attack on the Opposition, accusing it of abandoning its constitutional role and turning into an "obstructionist force" against development. He also warned against "intellectual Naxalism" and urged people to protect national unity.

Modi was addressing a gathering at the Parade Ground in Gujarat's Ekta Nagar on the occasion of National Unity Day, marking the 151st birth anniversary of Sardar Vallabhbhai Patel. He administered the unity pledge ahead of the Rashtriya Ekta Parade.

The PM said the Opposition has transformed from "Virodh Paksh" (opposition) into "Avrodh Paksh" (obstruction). While questioning government policies was its responsibility, deliberately stalling development and fuelling divisions could not be defended as democratic dissent, he added.

"It is our misfortune that the Opposition in this country has forgotten its duty," Modi said, alleging that political frustration has made obstructionism the core of its politics. He accused unnamed forces of undermining the Constitution and conspiring to trigger conflict among communities. Referring to alleged meetings abroad and support from "anti-India forces", he asked who was echoing the language of the country's enemies. He did not identify individuals or provide details of the alleged links.

The PM called for vigilance against attempts to damage India's image through social media. Although Naxalism has been eradicated from across the country, he said, "ideological Naxalism" remains a threat. His warning against "dimagi Naxals" extended the government's security narrative beyond armed insurgency to an ideological challenge.

"No matter how dire the circumstances may become, we must not allow the great endeavour of national unity to be halted," the PM said, invoking Patel's role in integrating more than 550 princely states after Independence. Modi described the Statue of Unity as a symbol of the collective contribution that built the nation. He said freedom gave India the power to shape its future, while the Constitution provided direction and ensured accountability to citizens.

Modi said the parade was a celebration of participation and national pride, showcasing the valour of police and security personnel alongside India's heritage and aspirations. He urged every effort to be guided by the goal of building a strong, developed India by 2047. Earlier, Modi paid tribute to Patel at the Statue of Unity, as two Indian Air Force helicopters showered petals on the monument. He inaugurated and laid foundation stones for projects worth more than ₹400 crore.

During his visit, Modi toured Ekta Nagar's Rain Forest and Vaman Vruksh Vatika. Spread across 47,000 square metres near Vaghadiya Checkpost and Nava Gora Bridge, the Rain Forest was developed at a cost of ₹9.49 crore. Its 220-metre glass-deck skywalk is among its attractions. The Prime Minister walked across the bridge and inspected the facility, adding a tourism-development dimension to the day's political messaging.



PM Modi during the 'Rashtriya Ekta Diwas' celebrations in Gujarat's Ekta Nagar | PTI

**Artistes from Maoist-hit dists present transformation**

Two thousand artistes from 126 districts, which were once under the shadow of Maoist insurgency, presented a story of their transformation from a landscape of fear and violence to Naxal-free India in a performance at the Ekta Diwas Parade in the presence of the PM.

# Monitor welfare schemes closely: PM to chief secys

**New Delhi:** PM Narendra Modi Wednesday called for tighter monitoring of welfare schemes and infrastructure projects, asking chief secretaries to review their implementation with DMs every month.

Chairing the monthly IT-based Pragati meeting, PM is learnt to have raised concerns over delay in land acquisition for projects and slow progress in redevelopment of Ahmedabad railway station. He directed agencies to complete the redevelopment project by Aug 2027 at any cost, an official said.

Modi reviewed infrastructure projects worth over Rs 16,000 crore covering railways, PM Ekta Malls and bulk drug parks across 31 states and Union territories.

He underlined that PM Ekta Malls should provide markets for local products, strengthen livelihoods of artisans and help them expand their enterprises. TNN

# Will serve people of India till my last breath: Modi

Seen as riposte to Cong chief Mallikarjun Kharge's 'baap' remark

DILIP SINGH KSHATRIYA
@ Ahmedabad

PRIME Minister Narendra Modi on Friday said that he would serve the people of India till his last breath, in an indirect response to Congress president Mallikarjun Kharge's recent controversial remark that "even Modi's father will have to go".

"*Jeevan ke antim kshan tak janta ki seva main hi juta rahunga* (I will continue to serve the people until my last breath)," Modi said while addressing farmers after inaugurating the Bharat Bovine Breeding and Research Centre at Bhildi town in Gujarat's Banaskantha district.

During the roadshow, Modi's supporters were seen carrying placards that read *Modi kahin nahi jayega* (Modi is not going anywhere) as a direct counter-response to Kharge's comment made at a public rally in Bihar last week, which kicked up a political storm.

In his address, Modi accused the Opposition parties of rejoicing whenever the country faces a crisis. He alleged they tried to spread panic over the availability of fertilisers and cooking gas amid the ongoing conflict in West Asia.

Without taking names, he said: "They sowed fear among farmers, claiming fertilisers would become unavailable. They created artificial queues and created a sense of panic."

After laying the foundation stones for development projects worth ₹14,000 crore, he claimed farmers across the country have received or saved more than ₹50 lakh crore through major government schemes, adding that his government transformed agricultural support through direct transfers, fertiliser subsidies, MSP payments and crop insurance.

Modi said his government has placed farmers, particularly small cultivators, at the centre of its policies. He also took a swipe at previous governments, accusing them of neglecting small farmers.

"Since independence, the needs of these small-scale farmers were never understood, and they were never even consulted," Modi said, adding that farmers cultivating small landholdings account for more than 85% of the country's farming population.

Highlighting the financial assistance extended to farmers, the PM said the agricultural budget has increased fivefold and around ₹4.5 lak hcrore has been transferred directly to farmers' accounts under PM Kisan Sanman Nidhi.

On Friday, ₹18,000 crore was released to nearly 10 crore farmers, including over 50 lakh beneficiaries in Gujarat.



Prime Minister Narendra Modi speaks at an event in Banaskantha, Gujarat | PTI

> **There are those who wish to see the country in distress—they actually derive pleasure when the nation faces hardship. Whenever a crisis befalls the country, they find joy in it**
>
> — Narendra Modi, PM

# Cabinet clears ₹29,267 cr for container, sports goods mfg

Manas Pimpalkhare
manas.pimpalkhare@timesint.com
NEW DELHI

The Union cabinet has approved ₹20,267 crore in new schemes to expand domestic manufacturing of shipping containers and sports goods, and strengthen rural local governments, as the government seeks to build industrial capacity and improve resource allocation at the grassroots.

The Cabinet also approved a 3% increase in dearness allowance (DA) for central government employees and dearness relief (DR) for pensioners ahead of the festive season, entailing an expenditure of ₹10,080 crore from the public exchequer, information and broadcasting minister Ashwini Vaishnaw said at a briefing on Wednesday. He called the increase "a Diwali gift from the government".



Information and broadcasting minister Ashwini Vaishnaw speaks at a briefing on Union cabinet decisions on Wednesday

The support will amount to 1,468.500 per 20-foot equivalent units (TEUs), and the goal of this scheme is to get a 15-20% global manufacturing share for India," he said.

Manufacturers will have to source at least 70% of their product locally until FY32. The localisation requirement will rise to 90% from FY33, according to the Cabinet note.

# Poverty removal not just slogan: PM on WB data

Says Gareebi Hatao Is Govt's Commitment

TIMES NEWS NETWORK

**New Delhi:** India has recorded one of the fastest poverty declines in the world, with the extreme poverty rate in the country "collapsing" by 90% between 2011 and 2023 to a low of 2.6%, Prime Minister **Narendra Modi** said on Saturday, while asserting that elimination of poverty is a commitment for his govt.

"A historic fall in poverty. A generational rise in opportunity... Gareebi hatao was never a slogan for us. It is a commitment for his govt.

**Employment, Modi said, grew by 13.4cr between 2017 & 2023, nearly twice the rise in the working-age population, while India's Gini index fell by over 20% from 29 in 2011 to 23 in 2023, indicating lower income inequality**



table is the distribution of income or wealth across a population, with a lower number indicating greater equality.

World Bank's latest Poverty and Equity brief, released last week, said that poverty rate in India, defined at $4.2 a day, will decline to 12.1% in 2026 from 37.7% in 2011, having fallen to 18.4% in 2023. Meanwhile, extreme poverty, defined as spending less than $3 a day, is projected to fall to 5.4% in 2026 from 16.2% in 2011 and 6.3% in 2023.

# PM to Meet Niti Aayog Leadership on Nov 5

Modi is likely to hear sectoral priorities and review think tank's work as govt begins shaping the FY28 Budget

Yogima Seth

**New Delhi:** Prime Minister Narendra Modi is set to meet Niti Aayog's new leadership on November 5, as the government begins shaping priorities for the 2027-28 Budget amid global uncertainty and the need to sustain growth, boost manufacturing and create jobs.

The meeting comes as India seeks to strengthen domestic manufacturing, improve infrastructure and expand employment opportunities amid rising geopolitical uncertainty. The prime minister is the chairman of the Aayog.

Niti Aayog vice chairman Ashok Lahiri, CEO Anurag Jain and members Rajiv Gauba, R Balasubramaniam, Joram Aniya, KV Raju, M Srinivas, Gobardhan Das and Abhay Karandikar are expected to attend, along with other senior officials of the Aayog.

People aware of the development said the prime minister is expected to hear from sectoral experts appointed as members of the Aayog to understand key developments and requirements in their respective sectors, in line with India's vision of Viksit Bharat by 2047.

He is also expected to review the Aayog's work in relation to the country's long-term development objectives. The visit is unusual to meet officials, though the prime minister has regularly visited the Aayog in the past to chair the annual meeting of its governing council or meet economists ahead of the Budget for macroeconomic deliberations.

The interaction is expected to underline the importance of Niti Aayog's role in bringing together policy research, institutional coordination and strategic planning to address India's evolving economic and developmental challenges.

Niti Aayog, which replaced the Planning Commission in January 2015, is the government's principal policy think tank. It works with central ministries, state governments and other stakeholders to develop strategies for inclusive and sustainable development, while promoting cooperative federalism.




> **The meeting comes as India seeks to boost domestic manufacturing, improve infrastructure and expand employment opportunities**

నేషనల్ క్యాడెట్ కార్ప్స్ (ఎన్‌సీసీ) దినోత్సవం: 22 నవంబర్

# ఎన్‌సీసీ: యువశక్తికి సాధికారత

*ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, సున్నితమైన మనస్తత్వం, దేశం పట్ల అంకితభావం కలిగిన పౌరులుగా యువతను తీర్చిదిద్దే వేదిక ఎన్‌సీసీ. దేశవ్యాప్తంగా ఎన్‌సీసీ వ్యవస్థను బలోపేతం చేసే ప్రయత్నాల్లో భాగంగా సరిహద్దు ప్రాంతాల యువతను మరింత ఎక్కువగా ఎన్‌సీసీలో చేర్చేందుకు కార్యక్రమం కొనసాగుతోంది. భారత యువతలో ఆత్మవిశ్వాసం, సామర్థ్యం, సామాజిక బాధ్యతను పెంపొందించే సంస్థగా ఎన్‌సీసీ తన సేవలు అందిస్తోంది.*

“

ఎన్‌సీసీ పేరు వినగానే నాకు పాఠశాల, కళాశాల రోజులు గుర్తుకు వస్తాయి. నేను కూడా ఎన్‌సీసీ క్యాడెట్‌నే. అప్పుడు పొందిన అనుభవం అమూల్యమైనది. ఎన్‌సీసీ యువతలో క్రమశిక్షణ, నాయకత్వం, సేవాభావాన్ని పెంపొందిస్తుంది.

– నరేంద్ర మోదీ, ప్రధాన మంత్రి

## ఎన్‌సీసీలో 20 లక్షలకు పైగా క్యాడెట్లు

- 1948లో 20,000 మంది క్యాడెట్లతో ప్రారంభమైన ఎన్‌సీసీ, ప్రస్తుతం 20 లక్షలకు పైగా క్యాడెట్లతో ప్రపంచంలోనే అతిపెద్ద యూనిఫాం ధరించే యువజన సంస్థగా ఎదిగింది.
- 2014 నుంచి 2025 మధ్య కాలంలో క్యాడెట్ల సంఖ్య 6 లక్షలు పెరిగింది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 750కు పైగా జిల్లాల్లో ఎన్‌సీసీ కార్యకలాపాలు కొనసాగుతున్నాయి.




న్యూ ఇండియా
సమాచార్
పక్ష పత్రిక

RNI NO.: DELENG/2020/78811 NOVEMBER 16-30, 2026

RNI Registered No DELENG/2020/78811 (Publishing Date: November 4, 2026 Pages: 46)

**EDITOR IN CHIEF**
**Dhirendra Ojha**
Principal Director General
Press Information Bureau, New Delhi

**PUBLISHER:**
**Kanchan Prasad**
Director General, on behalf of
Central Bureau Of Communication

**PUBLISHED FROM:**
Room No-278, Central Bureau Of Communication, 2nd Floor, Soochna Bhawan, New Delhi -110003